ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
30-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 120 పేజీలు: 12 వెల: 6.50

నేడు కేరళకు రుతుపవనాలు 2లో

నీటిని వృధా చేస్తే రూ. 2వేల జరిమానా 5లో

# కౌంటింగ్‌కు భారీగా కేంద్ర బలగాలు

## పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
## 3, 4, 5 తేదీల్లో మద్యం దుకాణాలు బంద్
## డిపిఒకు పాల్వాయి గేట్ ఘటనపై నోటీసులు
## మీడియాతో సిఇఒ ఎంకె మీనా



**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో జూన్ 4న జరుగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని పలు కీలక నిర్ణయాలు,ఆంక్షలు తీసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసరు ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.కౌంటింగ్ దృష్ట్యా జూన్ నెల 3,4,5 తేదిల్లో మద్యం విక్రయాలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి డిజిపి హరీష్‌కుమార్‌తో చర్చించి పోలీసులుతో పాటు అగ్నిమాపక శాఖ అధికారులను అప్రమత్తం చేసామన్నారు.ఆయన మంగళవారం పలు అంశాలపై మీడియాతో మాట్లాడారు.వివిధ విషయాలను ఆయన పునఃప్రస్తావించారు.

ఈ సందర్భంగా మీనా ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలను పరిశీలిస్తున్నామన్నారు.అవి నిరాధరమైతే సంబంధిత కథనాలు ప్రచారంలోకి తీసుకుని వచ్చిన వారికినోటీసులు ఇస్తున్నామన్నారు. కౌంటింగ్ రోజుల్లో అల్లర్లు జరుగుకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలన్నారు. రాష్ట్రంలో హింసాత్మక సంఘటనలు జరుగకుండా దాదాపు 20 కంపెనీల కేంద్రబలగాలను ఎపికి కేటాయించినట్లు తెలిపారు. పోస్టలు బ్యాలట్ కౌంటింగ్‌కు సంబంధించి ఎక్కడైనా నిబంధనలు కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా ఉంటాయన్నారు. ఇసి నిర్దేశిత నిబంధనలను అనుసరించే అవి జరుగుతాయన్నారు.ఎన్నికల కమిషన్ నిబంధనలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.ఈ విషయంలో ఎటువంటి అపోహలకు ఆస్కారం లేదన్నారు. జూన్4న కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఆ రోజున విజయోత్సవ ప్రదర్శనలు,ర్యాలీలకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే చేస్తున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా పోలీసులకు, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.


ఓట్లు లెక్కింపు కేంద్రాలు చాలా దూరంగా ఆయా పార్టీల అభిమానులు కార్యకర్తలను ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఓట్లు లెక్కింపు అప్డేట్ సమాచారంకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు.ఓట్లు లెక్కింపులో ముందుగా పోస్టల్ బ్యాలట్ లెక్కింపు చేపట్టాలని అధికారులకు ఆదేశించామన్నారు.ఆ తదుపరే ఇవిఎంల వారీగా పోల్ అయిన ఓట్లను లెక్కింపు జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కిం >>2



# ఇటు వడగాడ్పులు అటు వానమబ్బులు

## ఢిల్లీలో అత్యధిక ఉష్ణోగ్రత 52.3⁰
## ఈశాన్యంలో రెమాల్ తుఫాను బీభత్సం

**న్యూఢిల్లీ, మే 29:** దేశరాజధానిలో ఎండలు మండిపోతున్నాయి. మండుతున్న ఎండల్లోకూడా చివరి విడత పార్లమెంటు ఎన్నికలకోసం నేతలు ప్రచారంలో పోటీపడుతున్నారు. ఢిల్లీలో బుధవారం 52.3డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో గతంలో ఎన్నడూలేని విధంగా 52.3 డిగ్రీలు నమోదయింది. మధ్యాహ్నాం 2.30 గంటలకు ఈ ఉష్ణోగ్రతలను నమోదు >>2



## పార్టీ ముఖ్యనేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు
## 31న పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం
## 1న జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ
## పూర్తిస్థాయి బందోబస్తుకు ఇసికి, డిజిపికి లేఖ రాయాలని నిర్ణయం

# పోస్టల్ బ్యాలట్లపై అప్రమత్తం

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవర్గాల చీఫ్ ఎలక్షన్ ఏజంట్లతో ఈనెల 31న సమావేశం నిర్వహించనున్నట్టు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తెలిపారు. బుధవారం అమెరికా నుంచి వచ్చిన చంద్రబాబు హైదరాబాద్‌నుంచి పార్టీ ముఖ్య నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు సూచనలు చేశారు. జూన్ 1వ తేదీన జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఉంటుందన్నారు. ఆయా కార్యక్రమాలకు వెంటనే తగిన ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు సూచించారు. ఇదిలా ఉండగా, పోస్టల్ బ్యాలట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

పోస్టల్ బ్యాలట్లపై వైఎస్సార్సీ చేస్తున్న రాద్ధాంతం పట్ల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటమికి వైఎస్సార్సీ నేతలు కారణాలు వెతుకుతున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్, పోలీసుల తీరుపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఓట్ల లెక్కింపు రోజున పూర్తి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఇసికి, డిజిపికి లేఖ రాయాలని నిర్ణయించినట్టు బాబు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి పరిశీలకుడిని నియమించాలని టిడిపి డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. 175 నియోజకవర్గాలకు 120 మందిని మాత్రమే పరిశీలకులను నియమించటం పట్ల తమ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందన్నారు. వెంటనే అన్ని నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించాలని లేఖ రాయాలని ఈసందర్భంగా నిర్ణయించినట్టు చంద్రబాబు తెలిపారు..

ఓటమికి వైఎస్సార్సీ నేతలు కారణాలు వెతుకుతున్నారని, ఇసి, పోలీసుల తీరుపై వైఎస్సార్సీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. శుక్రవారం పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం ఉంటుందన్నారు. జూన్ 1న జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వాలని నేతలకు చంద్రబాబు ఆదేశించారు.. కౌంటింగ్ రోజు బందోబస్తుపై ఇసి, డిజిపికి లేఖ రాయాలని నిర్ణయించినట్టు తెలిపారు. పోస్టల్ బ్యాలట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. వైఎస్సార్సీ చేస్తున్న రాద్ధాంతం పట్ల అప్రమత్తంగా ఉండాలని బాబు తన పార్టీ శ్రేణులకు దిశా,నిర్దేశం చేశారు. ఇదిలా ఉండగా, శుక్రవారం నాడు టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భేటీ కానున్నారని తెలిసింది.

# చత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

## మహిళసహా ఇద్దరు మావోయిస్టులు మృతి
## దంతెవాడలో 10 మంది నక్సల్స్ లొంగుబాటు
## మహిళా నక్సల్ అరెస్టు

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో బండెపోర కొరంజెడ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా బలగాలకుమధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఓ మహిళా మావోయిస్టుఉంది. ఆమె మనీలాగా పోలీసులు గుర్తించారు. ఆమెపై ఎనిమిది లక్షల రివార్డు ఉంది. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు పేలుడు పదార్థాలు సామాగ్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట 10మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయినవారు గతంలో పలు విధ్వంసకర సంఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.

మావోయిస్టు ఉద్యమంలో ఉండలేక ఛత్తీస్‌ఘఢ్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆకర్షితులై లొంగిపోయినట్లు వారు తెలిపారని ఎస్పీ వెల్లడించారు. సుకుమా జిల్లా కేర్లపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిమెల్ అటవీ ప్రాంతంలో ఒక మహిళ మావోయిస్ట్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.



బుధవారం తాడేపల్లి, కొల్లిపర మండలాల్లోని ఇసుకరీచ్‌లను తనిఖీ చేసిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ తుషార్ డూడీ, జెసి రాజకుమారి తదితరులు

# అక్రమ ఇసుకపై ఉక్కుపాదం

## ఎన్‌జిటి నిబంధనలు పూర్తిగా అమలు చేయాలి
## ఇసుక రీచ్‌ల తనిఖీల్లో కలెక్టర్ ఆదేశం

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో ఇసుక తవ్వకాలు జరగకుండా మైనింగ్, రెవెన్యూ, పోలీసు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు.. బుధవారం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ తుషార్ డూదీ, జెసి రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో కలిసి సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు తాడేపల్లి, కొల్లిపర మండలాల్లోని ఇసుక రీచ్‌లను తనిఖీ చేశారు. తొలుత కొల్లిపర మండలంలోని బొమ్ము వానిపాలెం 14,15 ఇసుక రీచ్‌లను పరిశీలించారు. అనంతరం మున్నంగిలోని ఇసుక రీచ్‌ను, తాడేపల్లి మండలంలోని గుండెమెడ ఇసుక రీచ్‌లను పరిశీలించారు. రీచ్‌ల వద్ద 24 గంటలు పర్యవేక్షించేందుకు రెండు షిఫ్టు >>2

## మళ్లీ కచ్చితంగా
# అధికారంలోకి
## - సజ్జల రామకృష్ణా రెడ్డి



**విజయవాడ, మే29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ కచ్చితంగా అధికారంలోకి వస్తున్నాం, జూన్ 9న సిఎంగా జగన్ రెండవ సారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఈ విషయంలో పార్టీ కార్యకర్తలంతా సిద్దంగా ఉండి, మన విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. మళ్లీ ప్రజా ప్రభుత్వానికే జన నీరాజనాలు లభిస్తున్నాయన్నారు.రాష్ట్రంలో మరో అయిదేళ్ల సంక్షేమం కొనసాగుతుందన్నారు. ఎన్నికల కమిషన్‌ను గుప్పెట్లో పెట్టుకుని డ్రామాలు ఆడాలని బాబు ప్రయత్నిస్తున్నాడన్నారు.ఓట్లు లెక్కింపుకు వెళ్లే ప్రతి కౌంటింగ్ ఎజెంట్ అత్యంత అప్రమత్తంగా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.ఇదే సమయంలో ఎన్నికల కమీషన్ నిబంధనలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

వైఎస్సార్సీ రాష్ట్ర కౌంటింగ్ ఏజెంట్ల సమావేశంలో సజ్జల స్ఫూర్తిదాయక ప్రసంగం చేసారు. కూటమికి ఈ ఎన్నికలు తీవ్ర భంగపాటును కలిగిస్తాయన్నారు. ఈ ఎన్నికలో వైనాట్ 175అనే నినాదంతో ప్రజల మధ్యకు వెళ్లామన్నారు.సజ్జల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోను,కేంద్రంలోను ఇసి పనితీరు అనుమానం కలిగించేదిగా ఉందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలు మళ్లీ అమలు చేయాలంటే జగనే ఉండాలని ఆశించార >>2

## కలుషిత నీటి ఘటన
## ఆరుగురు విఎంసి
# అధికారులపై వేటు

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మొగల్రాజపురంలో కలుషిత నీటి ఘటనలో ఆరుగురు విఎంసి అధికారులకు కమిషనర్ సస్పెండ్ చేసారు.ఈ ప్రాంతంలో పైపు లైన్లు ద్వారా వచ్చే నీటిని తాగవద్దని ఆదేశించారు. ప్రాంతానికి మంచినీటిని కుళాయిల ద్వారా అందించేందుకు నగరపాలక సంస్థ ఏర్పాట్లు చేసింది. మొగల్రాజపురంలోని సిఆర్ నగర్, పటమట వారి వీధి, శివగిరి,సున్నపు బట్టీలు, సమాధుల దగ్గర నివాశితుల్లో నివాశితులు కుళాయిలో వచ్చే నీరుతాగి అస్వస్థతకు గురయ్యారు. ముగ్గురు ఈ ప్రాంతవాసులు >>2

# పోలింగ్ విధులకు గైర్హాజర్

## 65 మంది ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు
## చిత్తూరు జిల్లా కలెక్టర్ పంజా

**చిత్తూరు, మే 29 ప్రభాతవార్త:** ఎన్నికల విధులకు గైర్హాజరైన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిపై చిత్తూరు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పంజా విసిరారు. చిత్తూరు జిల్లాలో ఈ నెల 13వ తేదీ సార్వత్రిక ఎన్నిల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల పోలింగ్ విధులకు గైర్హాజరైన 65 మంది ఉద్యోగులు, సిబ్బందిపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ సస్పెన్షన్ వేటు వేశారు. ఎన్నికల షెడ్యూల్ జారీ అయిన వెంటనే జిల్లా అధికార యంత్రాంగం మొత్తం ఎలక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో విధులు నిర్వర్తించాల్సి వుంటుంది. ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తారు.

ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల సమయంలో అప్పట్లో జిల్లాకు కలెక్టర్‌గా ఎవరు వుంటారో వారు జిల్లా ఎన్నికల అధికారిగా విధులు నిర్వర్తిస్తారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశం కీలకంగా వున్నప్పటికీ ఇందులో పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ మరింత కీలకంగా వుంటుంది. జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు ప్రక్రియను పక్కాగా చేపట్టి పూర్తి చేయడానికి ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అవసరమైన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని గుర్తించి వారికి ఎన్నికల పోలింగ్ విధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు. ఎన్నికల విధులకు నియమితులైన ఉద్యోగులు, సిబ్బంది తప్పనిసరిగా ఎన్నికల విధులకు హాజరు కావాల్సి వుంటుంది. ఈ మేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ జిల్లాలో పోలింగ్ పక్కాగా నిర్వహించడానికి అవసరమైన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని గుర్తించి వారికి ఎన్నికల విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల యంత్రాంగం ఎన్నికల పోలింగ్ విధుల హాజరుకు జారీ చేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో కలిసి 228 మంది ఎన్నికల పోలింగ్ విధులకు గైర్హాజరు అయ్యారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ తన వద్ద వున్న మిగులు సిబ్బందిని ఎన్నికల పోలింగ్ విధులకు వినియోగించి పోలింగ్ ప్రక్రియను పక్కాగా పూర్తి చేశారు.

ఈ క్రమంలో ఎన్నికల విధులకు హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేసిన వారిలో 228 మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విధులకు హాజరు కాకుండా గైర్హాజరు అయ్యారని జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం తేల్చింది. వీరందరు ఎన్నికల పోలింగ్ విధులకు ఎందుకు గైర్హాజరు అయ్యారో సమాధానం ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ షోకాజ్ నోటీసులకు స్పందించిన ఉద్యోగుల్లో కొంతమంది తాము ఎన్నికల విధులకు ఇతర చోట్ల హాజరయ్యామని ఈ మేరకు తాము ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉత్తర్వులను జత చేసి సమాధానం పంపారు. మరికొంత మంది ఉద్యోగులు, సిబ్బంది ఎన్నికల విధులకు తాము గైర్హాజరు కావడానికి గల కారణాలను వివరిస్తూ సమాధానం ఇచ్చారు. షోకాజ్ నోటీసులు జారీ చేసిన వారి నుండి వచ్చిన సంజాయిషీలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ సంతృప్తికరంగా సమాధానం ఇవ్వని 65 మంది ఉద్యోగులు, సిబ్బందిని గుర్తించి వారిపై సస్పెన్షన్ వేటు వేశారు.

## సామాజిక పెన్షన్లు రూ. 1939 కోట్లు
# విడుదల

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నెలవారి వృద్దులకు, వితంతువులకు, దివ్యాంగులకు చెల్లించే పెన్షన్ మొత్తాలు రూ.1,939 కోట్లును ఎపి ప్రభుత్వం విడుదల చేసింది.ఈ మొత్తాలను 65,30,808 మంది పెన్షనర్లుకు చెల్లిస్తారు.ఈ విషయాన్ని ఏపీ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ మీడియాకు ఒక సమాచార పత్రం ద్వారా వెల్లడించారు.జూన్ 1న నగదు బదిలీ ద్వారా 47,74,733 మంది బ్యాంకు ఖాతాలకు డిబిటీ విధానంలో ఫించను సొమ్ము జమచేయనున్నటు తెలిపారు. జూన్ 1వ తేది నుంచి 5వ తారీఖు వరకు ఇంటింటికి వెళ్ళి 17,56,105 మంది లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు.

ఎన్నికల నియమావళి పాటిస్తూ ఫించన్లు పంపిణీ చేయాలని ఈ మేరకు జిల్లా కలెక్టర్లుకు ఆదేశాలు జారీ చేసారు.సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఫించను నగదు ఇచ్చే సచివాలయాల్లో పంపిణీ చేసింది.

మే లో బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి వారిని మరింత ఇబ్బందులు పెట్టింది. ఇప్పుడూ అదే విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఏ కారణం చేతనైనా డిబిటీ విధానం చెల్లింపు పరిధిలో ఉన్నవారికి ఇబ్బంది కలిగితే,వారికి ఇంటికి వచ్చి పెన్షన్ చెల్లిస్తారని సమాచారం. అందరికి పెన్షన్ అందుతుంది కాబట్టి సంబంధిత సమాచారాన్ని అనుసరించి బ్యాంకులకు వెళ్లడం మంచిది.ఎండలో పెన్షన్ దారులు వారి మాటలు విని ఎండల్లో అక్కడిక్కడికి ఎండలో వెళ్లనవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

## పాక్‌లో లోయలో పడిన బస్సు 28 మంది మృతి 5లో



దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన ఆర్టీసీ డ్రైవర్

## విజయవాడలో రెచ్చిపోయిన
# గంజాయి బ్యాచ్

### ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి, డ్రైవరు పరిస్థితి ఆందోళనకరం

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలోను,పరిసరాల్లోను గంజాయి బ్యాచ్ రెచ్చిపోతుంది.ఎవ్వరిపై పడితే వారిపై దాడులకు పాల్పడుతుంది.బుధవారం వేకువ జాములో నగరానికి చెందిన ఆర్టీసీ డ్రైవరుపై 65వ జాతీయ రహదారిపై గంజాయి మూక అకారణంగా దాడి చేసింది.తలపై తీవ్రంగా గాయపరించింది.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది.మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత(తెల్లవారితే బుధవారం) వరంగల్ నుంచి కార్గో వాహనం నడుపుతూ విజయవాడకు వస్తున్న స్థానిక గవర్నర్‌పేట డిపో-1కి చెందిన ఆర్టీసీ డ్రైవరు సీహెచ్‌ఎస్ రావుపై అల్లరి మూకలు దాడి చేసాయి.ఇబ్రహింపట్టణం కూడలి దాటిన తరువాత దాడి జరిగింది.

నిందితులంతా గంజాయి మత్తులో జోగుతూ రన్నింగ్‌లో ఉన్న బస్సుకు కారును అడ్డంగా పెట్టారు.డ్రైవరు బస్సు దిగి వారిని కారు పక్కకు పెట్టమని అడుతుండగా అతని తలపై పదునైన ఆయుధంతో దాడి చేసారు.చేతులపైనా మరణాయుధాలతో దాడి చేసారు.కిందపడేసి విక్షణ లేకుండా తొక్కారు.దగ్గరకు రాబోయిన అటుగా వచ్చిన వారిని బెదిరించారు. అయిన ప్పటికి వారు తెగించి ముందుకు రావడంతో కారులో ఎక్కి పరారయినట్లు సమాచారం. నందిగామ శివారు అనాసాగరం నుంచి బైపాస్ రోడ్డు నుంచి ఇబ్రహింపట్టణం కూడలి,ఆపై వరకు గంజాయి బ్యాచ్ తరచు అర్ధరాత్రి పలు వాహనాలపై దాడి చేయడం,పలువురిని గాయ పరుస్తున్నట్లు ఆ ప్రాంతాల వారు చెబుతున్నారు.

నైట్ పెట్రోలింగ్ సిబ్బంది ఈ సమాచారాన్ని పట్టించుకోవడం లేదని, కనీసం సిసి పుటేజీలు చూస్తున్నట్లు లేదనిఆరోపిస్తున్నారు.ఈ క్రమంలో డ్రైవరుపై దాడి జరిగింది.తీవ్రంగా గాయపడిన అతనికి విద్యాపురం ఆర్టీసీ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స జరిపి,మెరుగైన వైద్యం కోసం విజయవాడ జిజిహెచ్‌కు తరలించారు.అతని పరిస్దితి ఆందోళనకరంగా ఉంది.

# భారీగా కేంద్ర బలగాలు

>> పునకు సుశిక్షితులైన సిబ్బందిని నియమించుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.ఓట్ల లెక్కింపు ఎంపిక అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ముందుగానే నిర్వహించాలన్నారు. అదే విధంగా హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యంతో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్స్‌ను కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది మొబైల్ ఫోన్స్ డిపాజిట్‌కు ప్రత్యేకంగా కౌంటర్లనుకూడా ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, అనధికార వ్యక్తులను, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగాణాల్లోకి అనుమతికుంచకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇవిఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూముల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో పటిష్టమైన మూడు అంచెల భద్రత కొనసాగుతున్నదని, ఓట్ల లెక్కింపులో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సంబంధిత వివరాలను అంటే ఏ రోజున, ఎన్ని గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతున్నది అనే వివరాలను రాతపూర్వకంగా సంబంధిత అభ్యర్థులకు, ఎన్నికల ఏజెంట్లకు ముందుగానే తెలియజేయాలన్నారు. పాత్రికేయులకు ప్రత్యేకంగా మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు పోలింగ్ యంత్రాలను తరలించే మార్గాలు, అభ్యర్థులు, ఏజెంట్లు వెళ్లడానికి వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామన్నారు.సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సంబంధించి సాధారణ ఓట్లు లెక్కింపు విషయంలో ఆయా రాజకీయ పార్టీల లెక్కింపు ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని పునరుద్ఘాటించారు. పోస్టల్ బ్యాలెట్లుపై రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిశీలిస్తామన్నారు.వారికి వివరణాత్మకంగా సమాచారం ఇస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు చోటు చేసుకున్న అల్లర్లలో ఎవ్వరిని అన్యాయంగా కేసుల్లో ఇరికించలేదని స్పష్టం చేసారు.ప్రతి కేసుకు సంబంధించి ఫిర్యాదులతో పాటు,నేరారోపణలకు సంబంధించి కచ్చితమైన సాక్ష్యాధారాలున్నాయన్నారు. నిందితులు నేరానికి పాల్పడుతున్న అంశాలకు సంబంధించి సిసి పూటేజీలు, వెబ్ కాస్టింగ్,వీడియోలు అన్ని పరిశీలించిన తరువాతనే కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ విషయంలో అనుచిత విమర్శలు సరికాదన్నారు. పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో చోటు చేసుకున్న ఘటనలపై పల్నాడు డిపిఒ గోప్యతను పాటించినట్లు ఫిర్యాదులు వచ్చాయి.దానిపై ఆయనకు నోటీసును ఇచ్చామన్నారు.ఆయనపై ఫిర్యాదులు నిజమైతే చర్యలు తీసుకుంటామన్నారు.రాష్ట్రంలో ఎన్నికల కౌంటింగ్‌కు ముందస్తు ఏర్పాట్లుపై వర్చువల్‌గా నేడు కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్ విలువైన మార్గదర్శకాలు జారీ చేసారన్నారు.రాష్ట్ర పోలీసు నోడల్ అధికారి అడిషనల్ డిజిపీ బాగ్చీ, అదనప సిఇఒ ఎమ్ఎస్ ఎన్.హరీంద్రకుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఉక్కుపాదం

>> లుగా నియమించిన బృందాల్లోని సిబ్బందితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ఎన్జీటీ నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో రీచ్‌ల్లో తవ్వకాలు జరగకుండా అనుమతులు పొందిన పరిధిలోనే మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలుజరిగేలా మైనింగ్ శాఖ అధికారులతోపాటు పోలీసు, రెవెన్యూ , శాండ్ కమిటీలోని ఇతర శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నట్టు గుర్తించితే, వెంటనే పోలీసు శాఖ అధికారులు కేసులు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ అయినందున కమిటీలోని సభ్యులందరూ అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, జిల్లాలో ఎన్‌జిటి తీర్పునకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. అక్రమంగా ఇసుక తవ్వకాలపై వచ్చే ఫిర్యాదులపై కమిటీ సభ్యులందరూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన నిర్దేశించిన ఫార్మాట్‌లో నివేదిక ఇవ్వాలని అన్నారు. అనుమతి పొందిన ఇసుక రీచ్‌లతోపాటు ఇతర ప్రాంతాల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక త్వకాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ, మైనింగ్, రవాణా, ఇతరశాఖల అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఇసుకరీచ్‌ల తనిఖీ కార్యక్రమంలో గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీకర్, జిల్లా ఇసుక కమిటీ కన్వీనర్, మైనింగ్ శాఖ డిడి చంద్రశేఖర్, జిల్లా ఎస్ఇబి అదనపు సూపరింటెంటెండ్ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీదేవి, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వందనం తదితరులు పాల్గొన్నారు.



రాజ్‌కోట్‌లో బుధవారం గేమ్‌జోన్ మృతుల అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో హాజరైన జనం

## నేడు కేరళకు
# రుతుపవనాలు

### జూన్ 1,2 తేదీల్లో పలు రాష్ట్రాల్లోకి...

### 2 రోజుల్లో ఎపి, తెలంగాణలో భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే29:** దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రజలు ఎండ తీవ్రతతో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ (ఐఎండీ) శుభవార్త తెలిపింది. మే 30వ తేదీన ఎప్పుడైనా రుతుపవనాలు భారత సరిహద్దులోకి ప్రవేశించవచ్చని పేర్కొంది. గురువారం సాయంత్రం కల్లా రుతుపవనాలు కేరళకు చేరుకోవచ్చు. ఈసారి రుతుపవనాలు కేరళలో సమయం కంటే ముందే వస్తున్నాయి. అయితే ఇప్పటికే భారీ వర్షాలు,నీటి ఎద్దడితో కేరళ అల్లాడిపోతోంది. కేరళలో రుతుపవనాలకు ముందు కురిసిన వర్షాలు త్వరలో రుతుపవనంగా మారనున్నాయని ఐఎండీ పేర్కొంది.

బుధవారంనాడు కొట్టాయం, ఎర్నాకులం జిల్లాల్లో రెడ్ అలర్ట్,మరో మూడు జిల్లాల్లో అరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అంతేకాకుండా కేరళతో పాటు పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్,అస్సాంలోని కొన్ని ప్రాంతాలకు జూన్ 1,2 తేదీల నాటికి చేరుతాయి. మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎగువభాగం,పశ్చిమ బెంగాల్‌కు మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయి. మొత్తంగా జూన్ 10లోపు రుతుపవనాలు పూర్తిగా చేరుకుంటాయని ఐఎండీ తెలిపింది. నైరుతి రుతుపవనాలు సాధారంగా జూన్ 1 నాటికి కేరళలోకి ప్రవేశిస్తాయి. కానీ ఈసారి రెండు రోజుల ముందు ప్రవేశిస్తున్నాయి.

సాధారణంగా ఇది ఉప్పెనతో ఉత్తరంవైపు కదులుతుంది. జూలై 15 నాటికి దేశం మొత్తాన్ని కవర్ చేస్తుంది. దీనికి ముందు మే22న రుతుపవనాలు అండమాన్, నికోబార్‌ను దీవులను తాకాయి. దేశంలో ఎల్‌నినో వ్యవస్థ బలహీనపడే లా నినా పరిస్థితులు చురుగ్గా మారుతున్నాయని, ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సమయానికి ముందే రుతుపవనాలు దేశంలోకి రావడమే దీనికి కారణమని తెలిపింది. అదే సమయంలో లా నినాతో పాటు హిందూ మహాసముద్ర ద్విధ్రువ(ఐఒడి) పరిస్థితులు కూడా అనుకూలంగా ఉంటాయి.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:29/05/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 151362
2nd Prize Rs.7000/- 88793
3rd Prize Rs.3500/-
00368 00688 02386 24043 55168
55984 62393 76415 84076 88287
4th Prize Rs.200/-
0681 1064 1646 2329 4930 5086 5252
5923 7926 9889
5th Prize Rs.100/-
0907 2144 2657 4294 5671 6059 6275
8665 9511 9751
6th Prize Rs.50/-
0029 1264 2875 4710 6047 7394 9425
0035 1348 2987 4919 6237 7438 9450
0167 1455 3046 5166 6618 7497 9513
0171 1584 3154 5192 6660 7532 9538
0233 2117 3420 5278 6823 7609 9645
0275 2236 3425 5282 6836 7657 9652
0276 2237 3683 5351 6867 7737 9767
0279 2340 3698 5368 6887 7870 9796
0482 2436 3784 5502 6996 7936 9831
0528 2475 3882 5579 6998 7997 9894
0554 2506 3986 5606 7028 8601
0644 2560 4053 5610 7033 8687
0686 2733 4215 5839 7140 8688
0714 2789 4351 5891 7167 8880
0897 2849 4652 5901 7258 9304

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 433441
2nd Prize Rs.7000/- 28408
3rd Prize Rs.3500/-
08258 11259 29368 32470 41407
44967 53186 57192 76854 81339
4th Prize Rs.200/-
2904 3374 3392 4186 5377 7057 7068
7331 9076 9891
5th Prize Rs.100/-
2476 2656 2812 2970 5858 6171 7166
7446 7735 9765
6th Prize Rs.50/-
0297 2162 3658 4862 6276 7441 9434
0483 2224 3782 4950 6289 7492 9484
0738 2462 3887 5029 6472 7531 9587
0784 2735 4269 5095 6626 7628 9661
0836 2928 4280 5163 6627 7648 9662
0863 3049 4287 5389 6631 7957 9823
1047 3076 4345 5705 6733 8072 9851
1194 3123 4570 5958 6795 8155 9893
1311 3135 4589 5973 6843 8225 9909
1617 3390 4681 6075 6896 8299 9981
1631 3455 4682 6143 6912 8501
1782 3587 4686 6172 6932 8814
1860 3595 4711 6217 7094 8924
1963 3607 4741 6218 7095 8987
1971 3654 4759 6258 7343 9286

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:29/05/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 577709
2nd Prize Rs.7000/- 06532
3rd Prize Rs.3500/-
02010 10638 21088 44346 45580
47902 53863 62576 72860 74013
4th Prize Rs.200/-
0957 1061 2573 3466 4042 4493 5666
6819 8420 9370
5th Prize Rs.100/-
0251 0606 1479 1944 2473 3194 5492
8439 8461 8996
6th Prize Rs.50/-
0035 0874 2253 4191 5375 6663 8216
0083 1081 2411 4200 5394 6766 8351
0159 1198 2474 4312 5414 6775 8389
0169 1242 2508 4463 5510 6865 8521
0193 1277 2775 4603 5613 6921 8609
0319 1405 2794 4630 5647 6943 9063
0383 1468 2896 4748 5743 7234 9218
0467 1527 2920 4838 5797 7491 9550
0527 1687 2961 4879 5830 7640 9600
0571 1819 2985 4898 5943 7705 9623
0615 1821 3121 4977 6013 7915
0719 1877 3213 5068 6135 8014
0727 2001 3359 5170 6161 8066
0791 2082 3505 5313 6407 8074
0860 2101 3695 5327 6565 8093

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 229461
2nd Prize Rs.7000/- 72870
3rd Prize Rs.3500/-
06459 12204 14144 14272 16512
21328 45382 52952 82478 97432
4th Prize Rs.200/-
0087 1185 1263 3038 3327 3903 5475
7034 8156 9049
5th Prize Rs.100/-
0894 0943 2155 2436 3606 4736 4781
5533 9004 9722
6th Prize Rs.50/-
0099 1889 2920 4462 6179 7814 9195
0243 2126 2993 4688 6218 8031 9285
0331 2158 3073 4695 6254 8075 9309
0532 2222 3271 4762 6689 8133 9418
0533 2274 3461 4767 6773 8355 9475
0694 2402 3562 5004 6961 8471 9479
0822 2492 3627 5100 6986 8475 9520
0892 2512 3949 5160 7036 8491 9523
1109 2533 4016 5410 7065 8589 9668
1111 2596 4019 5499 7216 8592 9714
1399 2609 4087 5514 7394 8666
1434 2747 4226 5621 7630 8914
1503 2792 4292 5773 7663 8929
1533 2884 4402 5915 7673 8981
1788 2898 4452 5938 7700 9063

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:29/05/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 678358
2nd Prize Rs.7000/- 61115
3rd Prize Rs.3500/-
00164 01934 02673 10900 30025
45010 55373 66790 69517 80705
4th Prize Rs.200/-
1534 1874 2614 2646 5226 5420 7032
8066 8860 9427
5th Prize Rs.100/-
0860 1256 1688 3727 4107 5958 6033
7511 9465 9945
6th Prize Rs.50/-
0047 1327 3054 4156 5272 6947 8801
0111 1396 3290 4172 5535 7047 8825
0154 1414 3347 4414 5640 7121 8903
0306 1459 3380 4561 5684 7200 9058
0440 1841 3413 4593 5759 7273 9323
0602 2099 3428 4604 5760 7468 9383
0634 2557 3562 4637 6105 7508 9579
0728 2560 3596 4766 6402 7714 9643
0733 2711 3650 4835 6453 7956 9670
0753 2767 3715 4886 6592 7996 9868
0797 2769 3815 4915 6725 8056
0909 2929 3935 4969 6756 8299
0942 2936 3995 5006 6785 8351
1056 2962 4031 5092 6871 8731
1219 3037 4153 5228 6919 8735

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 527182
2nd Prize Rs.7000/- 22605
3rd Prize Rs.3500/-
02855 15650 26621 28181 48263
59410 60618 74806 78307 92877
4th Prize Rs.200/-
0067 0361 0772 1667 2829 2986 3476
3971 5672 9802
5th Prize Rs.100/-
2087 3023 3966 4641 5784 7969 8011
9327 9395 9795
6th Prize Rs.50/-
0044 1791 2867 4099 6316 7713 9293
0205 1868 3020 4231 6349 7840 9317
0273 1883 3104 4518 6397 7855 9326
0450 2142 3140 4626 6419 7965 9443
0493 2194 3252 4701 6438 7988 9445
0779 2202 3276 4832 6505 8154 9589
0835 2246 3308 5042 6568 8302 9599
0841 2282 3313 5062 6761 8497 9606
0918 2329 3375 5236 6841 8514 9808
0960 2472 3579 5255 6962 8620 9937
0990 2603 3738 5362 7002 8695
1083 2648 3951 5906 7116 8702
1495 2816 3955 5933 7214 8835
1511 2835 4006 6056 7577 8880
1777 2847 4057 6309 7631 8952

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:29/05/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 318267
2nd Prize Rs.7000/- 91928
3rd Prize Rs.3500/-
00163 01451 05408 08673 30876
32030 50973 66478 69715 77554
4th Prize Rs.200/-
1554 2118 3150 3542 5319 6306 7981
9193 9617 9658
5th Prize Rs.100/-
0129 0420 3706 3927 4167 5683 5742
5939 6745 6976
6th Prize Rs.50/-
0052 1061 2888 4030 5932 7052 8797
0260 1066 2920 4143 5948 7069 8815
0274 1074 3087 4170 5975 7288 8855
0379 1098 3224 4200 6155 7404 8980
0461 1566 3238 4231 6220 7479 9014
0519 1588 3303 4788 6403 7526 9040
0579 1742 3305 4797 6570 7623 9257
0727 1753 3369 4878 6653 7754 9289
0756 1819 3476 4953 6673 7908 9909
0801 2139 3554 5004 6749 7926 9913
0865 2350 3650 5259 6767 8249
0907 2535 3716 5421 6774 8501
0945 2599 3874 5510 6790 8616
1008 2694 4005 5592 6800 8628
1040 2808 4019 5884 6989 8744

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 816591
2nd Prize Rs.7000/- 12994
3rd Prize Rs.3500/-
02117 10278 14415 47922 55078
62884 72022 84886 88343 99689
4th Prize Rs.200/-
0099 2111 3126 6080 7076 7939 8413
9013 9472 9633
5th Prize Rs.100/-
0924 2127 2308 2967 3918 4343 6684
7597 8462 9440
6th Prize Rs.50/-
0201 1877 2862 4674 6442 7928 8914
0223 1897 2923 4891 6834 7978 9201
0419 1898 3014 4900 6842 8004 9213
0534 1968 3137 5012 7163 8037 9295
0904 2049 3240 5014 7192 8090 9510
0934 2167 3267 5083 7243 8113 9525
1107 2226 3358 5126 7345 8333 9573
1156 2391 3823 5148 7430 8351 9662
1266 2426 4025 5526 7450 8482 9722
1335 2454 4224 5653 7487 8483 9842
1349 2471 4232 5971 7654 8511
1371 2701 4269 6061 7777 8554
1624 2704 4285 6112 7863 8609
1741 2736 4618 6344 7871 8713
1768 2860 4668 6424 7878 8843

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:29/05/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 825704
2nd Prize Rs.7000/- 54234
3rd Prize Rs.3500/-
05533 07881 10597 16960 22980
36109 58865 80194 86494 97359
4th Prize Rs.200/-
0450 2404 3885 4462 4700 4921 5122
5952 7899 9734
5th Prize Rs.100/-
1029 2313 3580 3820 4475 4956 6056
6584 8103 9359
6th Prize Rs.50/-
0077 1510 2608 4490 6200 7583 9048
0191 1610 2676 4527 6228 7592 9167
0231 1705 2879 4531 6291 7642 9205
0337 1722 2904 5083 6359 7718 9292
0338 1749 3177 5109 6423 7754 9485
0366 1820 3299 5133 6641 7763 9548
0441 1850 3534 5407 6703 8049 9669
0533 2148 3644 5612 6732 8062 9693
0580 2230 3783 5765 7003 8168 9842
0767 2320 3867 5840 7241 8177 9946
1193 2363 4180 5849 7366 8216
1209 2403 4267 5928 7393 8478
1261 2435 4279 6015 7516 8687
1320 2458 4373 6154 7518 8744
1421 2524 4442 6199 7564 8861

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 964471
2nd Prize Rs.7000/- 42800
3rd Prize Rs.3500/-
03128 09676 15129 27891 35517
46715 50828 59123 63871 84195
4th Prize Rs.200/-
3708 5132 5598 6091 6175 6882 7535
8623 9399 9945
5th Prize Rs.100/-
0525 0943 2471 3108 3748 5064 5221
5281 5523 7716
6th Prize Rs.50/-
0047 1211 2894 4432 5484 6843 8995
0127 1238 2919 4474 5515 6969 9071
0277 1443 2981 4490 5599 7017 9156
0349 1477 3060 4503 5605 7175 9365
0370 1539 3063 4513 5657 7350 9387
0432 1546 3077 4525 5716 7509 9405
0594 1771 3345 4535 5829 7593 9609
0606 1815 3358 4657 5944 7657 9672
0663 1839 3473 4713 6003 7659 9721
0698 2110 3657 4866 6198 8254 9849
0779 2642 3951 5121 6333 8412
0781 2653 3979 5186 6363 8463
0879 2660 4113 5266 6436 8585
0930 2707 4149 5323 6743 8805
1051 2766 4403 5332 6780 8869

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:29/05/24

SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 952521
2nd Prize Rs.7000/- 74928
3rd Prize Rs.3500/-
17361 28240 39366 39809 41308
52959 63641 74323 85429 96613
4th Prize Rs.200/-
2110 2485 4644 4850 6972 6996 7737
8507 8740 8901
5th Prize Rs.100/-
1640 1722 1866 2127 2440 5478 6465
6853 6974 9884
6th Prize Rs.50/-
0072 1368 2837 4183 5604 6740 8147
0237 1556 2863 4350 5619 6779 8176
0570 1712 3018 4373 5621 6911 8342
0603 1732 3035 4512 5867 6933 8552
0724 1757 3092 4654 6025 6960 8609
0794 1791 3097 4811 6058 7056 8817
0831 1831 3137 4813 6133 7303 8913
1023 2069 3326 4822 6140 7457 9367
1056 2075 3363 4878 6268 7533 9541
1076 2311 3546 5261 6320 7545 9808
1149 2343 3776 5265 6487 7753
1162 2490 3953 5308 6522 7892
1223 2512 3983 5438 6527 7957
1227 2513 3985 5480 6555 7999
1275 2594 4181 5489 6689 8079

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 638273
2nd Prize Rs.7000/- 62429
3rd Prize Rs.3500/-
16425 16930 27161 38633 49171
51745 62520 73946 84445 95410
4th Prize Rs.200/-
0593 0863 1643 5503 6297 6684 7022
9473 9619 9923
5th Prize Rs.100/-
0073 3294 5622 6485 7322 7781 7996
8337 9355 9456
6th Prize Rs.50/-
0174 1868 2961 4961 6502 8111 9253
0222 2015 3265 5142 6509 8202 9310
0236 2069 3489 5169 6568 8261 9384
0242 2081 3582 5178 6595 8298 9398
0709 2153 3605 5376 6649 8301 9496
0838 2279 3825 5712 6760 8473 9668
0873 2290 4005 5835 7145 8524 9691
1122 2327 4013 5988 7150 8573 9738
1251 2421 4132 6010 7339 8697 9848
1301 2480 4207 6012 7536 8770 9942
1315 2567 4381 6073 7569 8849
1348 2575 4466 6081 7668 8969
1454 2804 4602 6083 7982 9210
1577 2820 4660 6145 7987 9240
1618 2925 4934 6156 7999 9241

# అధికారంలోకి

>> న్నారు. అందుకే వృద్దులు,మహిళలతో సహా పెద్ద ఎత్తున తరలివచ్చి తమ పార్టీకి ఓటు వేసారన్నారు.పెరిగిన పోలింగ్ శాతం తమ పార్టీకి అనుకూలమన్నారు. ఎన్నికల్లో గెలవడానికి చంద్రబాబు అమలు సాధ్యంగాని పథకాలతో మేనిఫెస్టో జనం ముందుకు తీసుకుని వచ్చారన్నారు. ప్రజలు ఈ విషయాన్ని నమ్మలేదన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏ వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు.ఈ విషయం ప్రజలకు తెలుసునన్నారు.తామేప్పుడు వర్గ రాజకీయాలు చేయలేదన్నారు.అందుకే ప్రజలందరు తమతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో మూడు జిల్లాల్లో చోటు చేసుకున్న అల్లర్లుకు టిడిపి బాధ్యత వహించాలన్నారు. మళ్ళీ జగన్ సిఎం కావడాన్ని చంద్రబాబు ఆపలేడన్నారు. ప్రజా నిర్ణయాన్ని తలకిందులు చేసే శక్తి అతని లేదన్నారు. సిఎం జగన్‌పై పనికిమాలిన చోటా నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు.వారికి ఎన్నికల ఫలితాలే గట్టి బుద్ధి చెబుతాయన్నారు.

మాచర్ల పాల్వయిగేట్ పోలింగ్ కేంద్రంలో వాస్తవాలను బయటకు రాకుండా ఏకపక్షంగా ఇసి నిర్ణయాలు తీసుకుందన్నారు. మనం మంచి మేజార్టీతో రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకుంటామన్నారు. రాష్ట్ర ప్రజలు మనతోనే ఉంటారన్న సిఎం జగన్ విశ్వసనీయత తగినట్లుగానే మన 161 సీట్లు లభిస్తాయన్నారు. 23 ఎంపీ సీట్లు గెలుచుకుంటామన్నారు. విశాఖలోనే మన ప్రమాణ స్వీకారం జరుగుతుందన్నారు. వాలంటీర్లుకు, ఇతర ఒప్పంద, తాత్కాలిక ఉద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు.

# అటు వానమబ్బులు



రెమాల్ తుఫాన్‌తో అల్లకల్లోలలంగా మారిన సముద్రం

>> చేసారు. అలాగే దేశరాజధానిలో విద్యుత్ డిమాండ్ కూడా గణనీయంగాపెరిగింది. 8302 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉన్నట్లు తేలింది.వేసవి వడగాడ్పులతో విద్యుత్‌వినియోగం భారీగాపెరిగింది. కూలర్లు, ఎయిర్‌కండిషనర్ల వినియోగం భారీగాపెరిగింది. ఇక థార్ ఎడారి ప్రాంతం రాజస్థాన్‌లో కూడా 51 డిగ్రీలు నమోదు కాగా ఫలోడిలో 50.8 డిగ్రీలున మోదయింది. హర్యానాలోని సిర్సాలో 50.3డిగ్రీలు సెల్సియస్ ఉన్నట్లు వాతావరణశాఖ ప్రకటించింది. దక్షిణ రాజస్థాన్ జిల్లాలో బార్మేర్, జోధ్‌పూర్, ఉదయ్‌పూర్; సిరోహి, జాలోర్ జిల్లాల్లో నాలుగు డిగ్రీలు తగ్గి నమోదయింది. అరేబియన్ సీనుంచి పవనాలు ఎక్కువ వీస్తుండటంతో కొంతమేర వడగాడ్పులు తగ్గాయి. వాయవ్య భారత్‌లో కొంత మేర వేసవి వడగాడ్పులు తగ్గుముఖం పట్టాయని వాతావరణశాఖ అంచనావేసింది. బంగాళా ఖాతంలో రుతుపవనాల రాక పెరుగుతుందని, గురువారం నుంచి ఉత్తరప్రదేశ్‌లో గరిష్టఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని అంచనావేసారు.ఓవైపు వేసవి ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు ఇంటినుంచే బయటకు రాలేనిపరిస్థితి ఉంటే మధ్యాహ్నం రెండున్నర గంటల తర్వాత ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో వర్షం కురవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఢిల్లీ,యుపి, రాజస్థాన్‌లలోవేసవి తాపం జనజీవనాన్ని అతలాకుతలంచేస్తుంటే ఈశాన్యరాష్ట్రాల్లో రెమాల్‌తుఫాను భీభత్సంతో అక్కడి జనజీవనం అస్తవ్యస్తం అయింది. మిజోరమ్‌లోనిఐజ్వాల్ జిల్లాలో రాళ్లక్వారీలో కొండచరియలు విరిగిపడి 29 మంది చనిపోయారు. అలాగే అసోం, మణిపూర్ వంటి ఈశాన్యరాష్ట్రాల్లో వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. మణిపూర్‌లోని కాంగ్పోక్పీ జిల్లా మొత్తందేశంలోని ఇతరప్రాంతంతో రాకపోకలు కట్ అయిపోయాయి.

రేమాల్ తుపానను భీభత్సంతో విద్యుత్, మంచి నీరు, ఇతర అత్యవసర సర్వీసులన్నీ నిలిచిపోయాయి. అసోంలో అయితే బోర్పాణి నదికి వరదలు ఉధృతంగా రావడంతో అనేక గ్రామాలు నీటమునిగాయి. రాష్ట్రంలోని నాగోవ్ జిల్లాలోని కామ్‌పూర్‌ప్రాంతంలో పరిస్థితి అధ్వాన్నంగా తయారయింది. హైడ్రో ఎలక్ట్రిక్ విద్యుత్‌ప్రాజెక్టులకు సంబంధించి రెండుప్రాజెక్టుల వరదగేట్లను తెరవడంతో లోతట్టు గ్రామాలన్నీ నీటమునిగాయి. రేమాల్ తుపానుతో రాష్ట్రంలో అతిభారీ వర్షాలు అపారనష్టం కలిగించాయి. కామ్‌పూర్‌ప్రాంతంలోని ఒక చెక్కవంతెన కొట్టుకునిపోయింది. దిమాహసావో జిల్లాలోకూడా ఇదేపరిస్థితి నెలకొంది. ఒకరు చనిపోగా 17 మందికి తీవ్రగాయాలయినట్లు రెవెన్యూ అధికారులు లెక్కలు తేల్చారు.

## అధికారులపై వేటు

>> ఆస్పత్రుల్లో చికిత్సపొందుతూ మరణించినట్లు వారి కుటుంబసభ్యుల అభియోగం.ప్రస్తుతం ఈ ప్రాంతంలోని 30మందికిపైగా వాంతులు, విరోచనాలు,జ్వరం వంటి లక్షణాలతో ఇబ్బందులు పడుతున్నారు.ఈ ఘటనపై ప్రజా సంఘాలు,ఆ ప్రాంత వాసుల ఆందోళన నేపథ్యంలో అక్కడ ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసారు.ఈ క్రమంలో మంచినీటి కుళాయిల నీటిని నమునాలు తీసి, పరిక్షించిన అధికారులు అవి కలుషితమైనట్లు నిర్ధారణకు వచ్చారు. ఇందుకు ఆరుగురు ప్రజారోగ్య శాఖలోని అన్నిస్థాయిల అధికారులనుబాధ్యులను చేస్తూ నగరపాలకసంస్థ కమీషనర్‌సస్పెండ్ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 30-05-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
సప్తమి ఉ.11.44,
ధనిష్ఠ ఉ.7.30,
వర్జ్యం మ.2.19-3.50,
దు.ఉ.10.02-10.54, 2) మ.3.16-4.08
శుభసమయం ఉ.7.30-8.18,
సా.6.00-6.45
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభించి విజయం సాధిస్తారు.

**వృషభం :** తగాదాలకు దూరంగా వుండండి. అన్ని విధాలా మౌనంగా వుండటం మంచిది.

**మిథునం:** ఆర్థిక పరిస్థితిలో ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగులకు అదనపు పనిభారం పెరుగుతుంది.

**కర్కాటకం :** శ్రమ ఫలిస్తుంది. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** పనులలో ఎదురైన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కన్య :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం:** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**మకరం:** ఆకస్మిక ప్రయణాలు లాభిస్తాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కుంభం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**మీనం :** ఉద్యోగ, వివాహ యత్నాలు, సాగిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.



ఆధునీకరించిన రైల్వే సీనియర్ డిపిఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిఆర్ఎం వినీత్‌సింగ్

## రైల్వే కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

### - డిఆర్ఎం వినీత్ సింగ్

**గుంతకల్లు రైల్వే, మే 29 ప్రభాతవార్త:** రైల్వే కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసి, సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిఆర్ఎం వినీత్ సింగ్ కోరారు. రాబోయే రోజుల్లో వస్తున్న ఆధునిక, సాంకేతిక అవసరాలను, ఆధునికతను దృష్టిలో ఉంచుకుని రూ.52లక్షల రూపాయలు వ్యయంతో ఆధునికరించిన సీనియర్ డిపిఓ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక ప్రపంచంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఉంచుకోవాలన్నారు. విశ్రాంతి, అల్పాహార కేంద్రాన్ని రైల్వే మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ అధ్యక్షురాలు అంజనీ సింగ్, ఉపాధ్యక్షురాలు సునితలు ప్రారంభించారు. అదనపు డిఆర్ఎం సుధాకర్, రైల్వే ఉన్నతాధి కారులు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జయశంకర్ చౌహాన్, రామకృష్ణ, కుందా ప్రదీప్‌బాబు, అక్కిరెడ్డి, మనోజ్, శ్రావణ్‌కుమార్ కార్పిల్ అరోరా, జి.వలీ, రాజశేఖర్‌నాయక్, రంజిత్ కుమార్, రామస్వామి, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని

# 'పిన్నెల్లి' పైశాచికత్వం



బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో పుస్తకావిష్కరణ చేసిన పార్టీ నేతలు దేవినేని, అశోక్‌బాబు,బుద్ధా వెంకన్న తదితరులు

**- జగన్‌రెడ్డి అండ చూసుకునే 'పిన్నెల్లి' దుర్మార్గాలు**

**- 'పిన్నెల్లి పైశాచికత్వం' పుస్కకావిష్కరణలో టిడిపి నేతలు**

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం అండ చూసుకుని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పైశాచికత్వం తారాస్థాయికి చేరిందని టిడిపి నేతలు ఆరోపించారు. 'పిన్నెల్లి' అరాచకాలు, దోపిడీ విధానాలు అంటూ 'పిన్నెల్లి పైశాచికత్వం' అనే పుస్తకాన్ని టిడిపి రూపొందించింది. ఈ పుస్తకాన్ని టిడిపి నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, పరుచూరిఅశోక్‌బాబు, బుద్దా వెంకన్న, పిల్లి మాణిక్యరావు, మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, దారూనాయక్, హైకోర్టు న్యాయవాది పారా కిశోర్ తదితరులు బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడారు. మాజీ మంత్రి దేవినేని మాట్లాడుతూ, టిడిపి పాలనలో ప్రశాంతంగా ఉన్న పల్నాడులో వైఎస్సార్సీ పాలనలో పల్నాడు వల్లకాడుగా మారిందన్నారు. పిన్నెల్లి పైశాచికత్వం, రూ.2లక్షల ఆదాయం, నుంచి రూ.2వేల కోట్ల స్థాయికి ఎలా ఎదిగారో జగన్ నేర సామ్రాజ్యానికి సంబంధించిన ఓ కేస్ కస్టడీ అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షం లేకుండా చేసేందుకు పిన్నెల్లి ఏ విధంగా నామినేషన్లు లేకుండఆ చేశారో , అదే విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంభించాలంటూ పిన్నెల్లిని ఆదర్శంగా జగన్ తన ఎమ్మెల్యేలకు చూపించారన్నారు. మాచర్లలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సమయంలో పిన్నెల్లిని ఉద్దేశించి జగన్ మోహన్ రెడ్డి మాట్లా డుతూ, నా స్నేహితుడు, మంచి వాడు, సౌమ్యుడు, .. మీరు గెలిపిస్తే మరింత పైకి తీసుకెళ్తానని ప్రజలతో చెప్పారని గుర్తుచేశారు. అందుకే పిన్నెల్లి ఈవిఎంలను ధ్వంసం చేసేం దుకు సాహించా రన్నారు. ఈవిం ఎలను బద్దలు కొట్టినవారిపై చర్యలు తీసు కోవాల్సింది పోయి.. పిన్నెల్లి వీడియో బయటకు వెలా వచ్చిందో విచారణ చేయాలని సిగ్గువిడిచి మాట్లాడారని అన్నారు. పిన్నెల్లి చేసిన అరాచకాల్లో 79 కేసులు, ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీలపై చేసిన దాడులకు సంబంధించినవే అని అన్నారు. చేరెడ్డి మంజుల అనే టిడిపి పోలింగ్ ఏజెంట్‌పై పిన్నెల్లి అనుచరులు గొడ్డలితో దాడి చేసినా మంజుల ఎక్కడా వెనక్కి తగ్గకుండా పోలింగ్ ప్రక్రియలో పాల్గొందని తెలిపారు. పల్నాటి పౌరుషాన్ని తెలియజేసిందని దేవినేని అన్నారు. సరస్వతి పవర్ భూముల కుంభకోణంలో పిన్నెల్లి సోదరులు రైతులపై దాడులు చేశారని, అప్పట్నుంచి పిన్నెల్లి అరాచకాలు మొదల య్యాయని అన్నారు. సిఐపై పిన్నెల్లి దాడులు చేసినా వైఎస్సార్సీ పాలనలో పట్టించుకోలేదని అన్నారు. ఇలాంటి పిన్నెల్లికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. రానున్న కాలంలో పిన్నెల్లి తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. పిన్నెల్లిపై ఉన్న కేసులన్నింటినీ కోర్టులో నిరూపించి తగిన శిక్షణ పడేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మాచర్లలో 'పిన్నెల్లి' అరాచకాలు: బుద్ధా వెంకన్న మాచర్ల నియోజకవర్గంలో వైఎస్ హయాంలో దేవాల యాల్లో విగ్రహాలను దొంగతనం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇచ్చారని అన్నారు. ఆ ఎన్నికల్లో ఆయన గెలిచాడని, అప్పటి నుంచి ఆయన, అతని సోదరుడు చేసే అరాచకాలుకు అడ్డు రాకుండా ఏకచత్రాధిపతిగా ఏలుతు న్నారన్నారు. పిన్నెల్లి పైశాచికత్వానికి అంతులేకుండా పోయిందన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని పినెనల్లి రూ.2వేల కోట్లు దోపిడీ చేశారన్నారు. పిన్నెల్లి పాలనలో 8 హత్యలు, 79 దాడులు జరిగాయన్నారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలపై దాదాపు 51 దాడులు జరిగాయని తెలిపారు. ఎన్నికల రోజుల మేం మాచర్లకు వెళితే మా తరపున వచ్చిన లాయర్ కిశోర్‌పై కూడా దాడి చేసి తల పగలగొట్టార న్నారు. అందుకే పిన్నెల్లిపై పైశాచికత్వంపై నేడు ఓ పుస్తకాన్ని విడుదల చేసినట్టు తెలిపారు.

# తిరుమల సమాచారం

## నేడు తిరుమలకు కేంద్ర మంత్రి అమిత్‌షా

### - వేకువజామున వెంకన్న దర్శనం



**తిరుమల, మే 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులకోసం కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షా నేటి సాయంత్రం(గురువారం)తిరుమలకు వస్తున్నారు. ఆయన రాకకోసం జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి అధికార యంత్రాంగం ,విజిలెన్స్ విభాగం భద్రత చర్యలు చేపట్టింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియడంతో దేవదేవుని ఆశీస్సులకోసం వస్తున్నారు. హోమ్‌మంత్రి అమిత్‌షా కుటుంబంతో సహా తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. నేటి సాయంత్రం 6గంటలకు తిరుమలలోని వకుళమాత అతిధిగృహంలో బసచేయనున్నారు. ఆ ప్రాంతం అంతా భద్రత వలయంలో ఉంది. బుధవారం సాయంత్రం బిడిటీమ్, భద్రత దళాలు వకుళమాత ప్రాంతంలో నిశితంగా తనిఖీలు చేశారు. గదులను పరిశీలించారు. పూర్తిభద్రత వలయంలో షా పర్యటన సాగనుంది. గురువారం సాయంత్రం తిరుమలకు వస్తున్న కేంద్రహోమ్‌మంత్రి రాత్రికి ఇక్కడే బసచేస్తారు. శుక్రవారం వేకువజామున స్వామివారి అభిషేకసేవలో పాల్గొనే అవకాశంఉంది.

## తిరుమలలో ఆక్రమణలపై కొరడా



**తిరుమల, మే 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని ఎస్వీషాపింగ్ కాంప్లెక్స్ ప్రాంగణంలో రెవెన్యూ విభాగం కేటాయించిన దుకాణాల స్థలం కంటే అదనంగా ఆక్రమించుకుని వ్యాపారాలు సాగిస్తున్నవారిపై టిటిడి విజిలెన్స్, రెవెన్యూ అధికారులు కొరఢా ఝుళిపించారు. బుధవారం సాయంత్రం షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంగణంలో పుట్‌పాత్‌లను ఆక్ర మించుకుని అడ్డదిడ్డంగా వ్యాపారాలు చేస్తు న్నారు. అనధికార వ్యాపారాలపై దాడులు చేశారు. ఆక్రమించుకున్న వ్యాపారాల వస్తు వులు, అనేక రకాల ఫర్నీచర్స్, ఇతరత్రా వస్తువులను విజిలెన్స్ అధికారులు రెవెన్యూ గోడౌన్‌కు తరలించారు. ఇదివరకే ఆక్రమణలపై హెచ్చరికలు చేసినా తాజాగా జరిగిన ఆక్రమణలపై కొరడాతో వ్యాపారుల్లో ఆందోళన ఎక్కువైంది.

## శ్రీవారి సేవలో అమెరికన్ కౌన్సిల్



**తిరుమల, మే 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం అమెరికన్ కౌన్సిల్ జనరల్ ఎరిన్ ఎలెజిబిత్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆమె ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు ఆమెకు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పోస్టల్ బ్యాలట్‌తో వైఎస్సార్సీ గల్లంతు

### - 90శాతం వ్యతిరేకంగా ఓట్లు పడ్డాయని ఓట్లు తగ్గించే కుట్ర

### - ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు



**అమరావతి, మే29, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఓట్ల లెక్కింపులో పోస్టల్ బ్యాలట్‌తోనే వైఎస్సార్సీ గల్లంతు అవ్వటం ఖాయమని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అన్నారు. రాష్ట్రానికి పట్టిన వైఎస్సార్సీ క్యాన్సర్‌కు మందు జూన్ 4న రాబోతోందని అన్నారు. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు.. ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలట్‌మీద ఇచ్చిన సర్క్యులర్‌పై వైఎస్సార్సీ నాయకులకు వచ్చిన భాషలో మాట్లాడుతున్నారని అన్నారు. ఏదైనా కాగితం ఇచ్చినపుడు దాన్ని ముందు వైఎస్సార్సీ నాయకులు చదవాలని, లేకపోతే ఎవరితోనైనా చదించుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ లాంటి వ్యవస్థతో పిచ్చి పిచ్చిగా మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. అసలు టిడిపి నేతలు ఏమడిగారు? ఎన్నికల కమిషన్ ఏం ఇచ్చింది? అని వైఎస్సార్సీ నాయకులు పూర్తిగా తెలుసుకుంటే మంచిదని అన్నారు. అవేవి తెలియకఉండా, ఏదో 10 మంది వైఎస్సార్సీ నాయకులు వెళ్లి ఎన్నికల కమిషన్‌కు ఒక కాగితం ఇచ్చి బయటకు వచ్చి టిడిపి, ఎన్నికల కమిషనర్ కలిసిపోయిందని మాట్లాడుతున్నారని అన్నారు. టిడిపి వైరస్ ఎన్నికల కమిషన్‌కు సోకిందని 'సజ్జల' మాట్లాడటం సమంజసం కాదన్నారు. టిడిపి వైరస్ కాదని అన్నారు. వైఎస్సార్సీనే క్యాన్సర్ అని అన్నారు. పలానా రూల్స్‌లో బ్యాలట్ పేపర్ మీద ఆర్వో పాస్‌మెయిల్, సిగ్నేచర్ లేకపోతే రిజక్ట్ చేసే ప్రొవిజనల్ లేదని మేం ఎన్నికల కమిషన్‌ను అడిగామని గుర్తుచేశారు.. ఎన్నికల కమిషనర్ ఇచ్చిన సర్క్యులర్ రూల్‌లో ఉందని, కౌంటింగ్ అపుడు ఆర్వోలకు తెలియకుండా ఇన్‌వాలిడ్ అని పక్కన పెడతారని ముందుగా చెప్పామన్నారు. పోస్టల్ బాలట్ ఇచ్చినపుడు 13(ఏ) ఉందని, గజిటెడ్ ఆఫీసర్ స్టాంప్ వేయకపోవటంతో ఓటరు తప్పుకాదని, అది ప్రభుత్వ బాధ్యత కాబట్టి ఇలాంటి వాటిపై ఎన్నికల కమిషన్ క్లారిఫై చేయాలని, అందుకోసం సర్క్యులర్ ఇవ్వాలని అడిగినట్టు తెలిపారు. తాము మరలా మే18న ఎన్నికల కమిషన్‌ను కలిసి దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. అందుకే ఎన్నికల కమిషన్ సానుకూలంగా స్పందించి ఢిల్లీ అధికారులతో మాట్లాడి మే25న క్లారిఫై ఇచ్చారన్నారు. ఈమేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన సర్క్యులర్‌లో పేరా 3లో పార్ట్10లో ఈ అంశానికి సంబంధించిన రూల్ ఉందన్నారు.

## హత్యాయత్నం కేసులో టిటిడి డిప్యూటీ ఇఇ శ్రీలక్ష్మి అరెస్టు

**తిరుపతి, మే 29ప్రభాతవార్తప్రతినిధి:** నివాసముంటున్న అపార్టుమెంట్ ప్రాంతంలో గొడవలు పడి, చివరకు ఎదురింట్లో నివాసముంటున్న వ్యక్తిపై కాపుకాచి హత్యాయత్నానికి పాల్పడిన కేసులో టిటిడిడిప్యూటీ ఇఇ శ్రీలక్ష్మిని తిరుపతి పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి ఎన్జీఓ కాలనీలో శ్రీనివాస నిలయంలో నివాస ముంటున్న ఎన్.వెంకటశివారెడ్డి ఎదురింట్లో టిటిడి డిప్యూటీ ఇఇ శ్రీలక్ష్మి, ఆమె భర్త తిప్పన గిరీశ్‌చంద్రారెడ్డి కాపురముంటున్నారు. వీరికి పలురకాలుగా ఆర్థిక విషయాలపై అప్పులు ఉన్నాయి. అప్పులు ఇచ్చినవారు అపార్టు మెంట్‌కు చేరుకుని గొడవపడుతుండటంతో వెంకటశివారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయమని ప్రోత్సహించేవాడని ఆరోపణలు. ఈ ఆరోపణలతో తరచూ వారి మధ్య వివాదాలు చెలరేగాయి. దీంతో ఆయనపై కక్షపెంచుకున్న శ్రీలక్ష్మి కుటుంబం వెంకటశివారెడ్డిని హతమార్చాలని పథకం పన్నాడు. ఇందుకు కాపుకాచి ఎన్జీవో కాలనీలో ద్విచక్రవాహనంపై వస్తున్న అతనిని శ్రీలక్ష్మి, గిరీష్‌చంద్రరెడ్డి, కొర్లగుంట రమేష్, ధర్మలింగం కేశవన్ మచ్చుకత్తితో దాడిచేశారు. ఆపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. దీనిపై అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో నలుగురు నిందితులుగా తేలడంతో బుధవారం అరెస్టు చేసినట్లు తిరుపతి డిఎస్పీ రవిమనోహరాచారి తెలిపారు.

## తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో

### 61 రోజులకు రూ.38,02 లక్షల హుండీ ఆదాయం

**జగ్గయ్యపేట, మే 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి స్వయంభూ శిలావల్మీక శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని హుండీలను 61 రోజుల అనంతరం బుధవారం దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారులు లెకి ్కంచారు. పర్యవేక్షణాధికారి వేదాద్రి దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎస్ హేమలత, భక్తుల సమక్షంలో హుండీలు తెరిచి కానుకలను లెక్కించారు. శ్రీస్వామివారి దేవస్థాన హుండీల ద్వారా రూ.37,40,590లు, శ్రీమల్లేశ్వంస్వామి వారి దేవస్థానం ద్వారా రూ.51, 791లు, అన్నదాన హుండీ ద్వారా రూ.9,740లు, వెరసి మొత్తం రూ.38,02, 121ల నగదు ఆదాయం లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సి జయప్రకాష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో పరిటాల సేవాసమితి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఆలయ సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన చెప్పారు.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి జాతీయ ర్యాంక్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అతిపెద్ద విశ్వవిద్యాలయం సరసన నిలుస్తున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ తన ప్రత్యేకతను చాటుకుంటుంది. ఈ క్రమంలో గడిచిన నెల రోజుల్లోపే మరోకసారి జాతీయ స్థాయిలో తన ఉనికిని చాటుకుని మెరిసింది. ది వీక్-హాన్సా రీసెర్చ్-బెస్ట్ యూనివర్సిటీ సర్వే - 2024 ర్యాంకింగ్స్ లో మల్టిడిసిప్లినరీ యూనివర్సిటీ కేటగిరిలో జాతీయ స్థాయిలో 16వ ర్యాంకును రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకును కైవశం చేసుకుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంటెలెక్చువల్ రిసోర్సెస్ - ఫ్యాకల్టీ రీసెర్చ్, అకాడమిక్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్స్ అడ్మిషన్స్, ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్, ఎక్స్ట్రా కరీక్యులర్ యాక్టివిటీస్, ప్లేస్‌మెంట్ ఆధారంగా ద వీక్ హాన్సా రీసెర్చ్ ర్యాంకులను కేటాయించినట్లు విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది కృషి వల్లే ఈ ర్యాంకు సాధ్యమైందన్నారు. ఇలాంటి ర్యాంకులు ద్వారా విశ్వవిద్యాలయ కీర్తి మరింత ఉన్నతస్థాయికి చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి.రవిని విసి అభినందించారు.

ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎల్.ఉదయ్‌కుమార్, సిడిసి డీన్ ప్రొఫెసర్ కె.మధుబాబు, ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్యకోల ్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక ్టర్ ఎం.గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయం వద్ద యువకుల హల్‌చల్

**- వాచ్‌మెన్‌పైదాడి, కార్యాలయాన్ని తగలబెడతా మంటూ హెచ్చరికలు**

**- పోలీసుల అదుపులో నిందితులు**

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ నేత, సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయం వద్ద బుధవారం పొద్దుపోయాక కొందరు యువకులు మద్యం మత్తులో హల్‌చల్ చేశారు..కార్యాలయం వాచ్‌మెన్‌పై దాడికి దిగబడ్డారు. కార్యాలయాన్ని తగులబెడతామంటూ హెచ్చరించారు.

దీంతో భయపడి పోయిన వాచ్‌మెన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం రంగంలోకి దిగిన పోలీ సులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## సమ్మోహనం వసుంధర భరతనాట్య అరంగేట్రం



**విజయవాడ, మే 29, ప్రభాత'వార్త' :** భరత ముని పేరిట ఆవిర్భవించి దక్షిణ భారతావనిలో ప్రసిద్ధిగాంచిన భరతనాట్య ప్రదర్శనతో ఆరంగేట్రం చేసిన వల్లభనేని శ్రీలక్ష్మి వసుంధర నృత్యశైలి ఆహుతులను సమ్మోహనపరచింది. తల్లిదండ్రులు వల్లభనేని వంశీ, డాక్టర్ పంకజశ్రీలు చిన్నవయసులోనే ఆమెకు నృత్యంలో వున్న మక్కువను గమనించి భరతనాట్యంలో శిక్షణప్పించగా 4సంవత్సరాల కఠోర సాధనతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బుధవారం సాయంత్రం అరంగేట్రం చేసి మనోహరంగా నృత్యరీతులను ప్రదర్శించింది. వారతసత్వంగా వస్తున్న నాట్య సంపదను పరిరక్షించుకుంటూ వస్తున్న కుటుంబాల్లో భాగవతుల యజ్ఞనారాయణశర్మ కుటుంబం ఒకటి, వారి కుమారులు భాగవతుల వేంకటరామశర్మ, వారి కుమార్తె సౌమ్యల సుశిక్షణలో వసుంధర నాట్యాభ్యాసం చేస్తూ పూర్తిస్థాయిలో ప్రదర్శననిచ్చి అందరి ప్రశంసలనందుకుంది. ఆంగికాభినయం ప్రధానంగా ఏకపాత్ర కేళికతో ఆవిర్భావం నుండి వచ్చిన సంప్రదాయాన్ని పోషిస్తూ వసుంధర భరతనాట్యం అంశాలను భావ తాళ లయాత్మకంగా ప్రదర్శించి తన కృషిని, ప్రతిభాపాటవాలను ప్రకటించింది. పుష్పాంజలితో ప్రారంభించి చతురస్ర నడకలో అలరింపు, తోడి రాగంలో జతిస్వరం, రాగమాలికలో సరసిజాక్షులు శబ్దం, ధన్యాసిలో ఏ మగువ పద వర్ణం, మాధ్యమావతి రాగంలో నగుమోము కీర్తన, కామవర్ధిని రాగంలో అష్టపది, అరాణ రాగంలో థిల్లాన ఇత్యాది కీర్తనలకనుగుణంగా సౌమ్య తన నృత్య విన్యాసంతో వీక్షకులనబ్బురపరచింది. భాగవతుల వేంకటరామశర్మ, భాగవతుల సౌమ్యలు నట్టువాంగం చేయగా, చిముడూరి సుధా శ్రీనివాస్ గాత్రసహకారం, పాలపర్తి ఆంజనేయులు వయోలిన్, కె శశిధర్ వీణతో, ఎస్‌కె బాబు వేణువుతో, బి సురేష్‌బాబు మృదంగంతో సహకారమందించారు. ఈ సందర్భంగా తనకు ఉత్తమ శిక్షణనందించిన గురుమూర్తులకు వేదఘోషలు, మంత్రపఠనాల నడుమ, సంప్రదాబద్దంగా గురుపూజలు నిర్వహించి సత్కరించింది. కార్యక్రమానికి వల్లభనేని వంశీ ఆత్మీయులు సన్నిహితులు, శ్రేయోభిలాషులు, చిన్ననాటి స్నేహితులు ఎమ్మెల్యే కొడాలి నాని, వంగవీటి రాధ సతీమణి తదితర ప్రముఖు పాల్గొని చిన్నారి సౌమ్యను ఆశీర్వదించారు.

# నేటి నుండి హనుమజ్జయంతి వేడుకలు



సుప్రీంకోర్టు న్యాయమూర్తి సందీప్ మెహతా దంపతులకు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, మే 29, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అనుబంధ ఆలయమైన సీతానగరంలోని శ్రీ మద్వీరాంజనేయ సమేత శ్రీ కోదండ రామస్వామివార్ల దేవాలయం నందు ఈనెల 30 నుండి హనుమజ్జయంతి వేడుకలను జూన్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈనెల 30, 31వ తేదీల్లో ఉదయం 9.30 గంటలకు పంచామృతాభిషేకం, అలంకారం అనంతరం మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 6.30 గంటలకు మన్యుసూక్తహోమం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, అలాగే జూన్ 1వ తేదీ హనుమజ్జయంతి సందర్భంగా ఉదయం 1100 మామిడి పండ్లతో చూత ఫలసహస్ర నామార్చన, మన్యుసూక్తహోమం అనంతరం పూర్ణాహుతి, సాయంత్రం 7 గంటలకు శ్రీ సువర్చలా సమేత శ్రీ వీరాంజనేయ స్వామివార్లకు శాంతికళ్యాణం నిర్వహిస్తా మన్నారు. జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు గ్రామోత్సవం నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఇఓ తెలిపారు. దుర్గమ్మను బుధవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. అనంతరం న్యాయమూర్తి దంపతులు ఖడ్గమాలార్చన సేవలోపాల్గొన్నారు. అనంతరం వారికి ఇఓ దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరంకిలోని స్మార్త వేదపాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం చేయడానికి ఇఓ కెస్ రామారావు ఆ షెడ్డును బుధవారం శంకుస్థాపనలో పాల్గొన్నారు. సుమారు రు.8లక్షల వ్యయంతో నిర్మించడానికి చంద్రశేఖర్ అను దాత ముందుకు వచ్చి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ఇఇ లింగం రమాదేవి, వేదపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణా అండర్ 19 క్రికెట్ జట్టుకు జగ్గయ్యపేట యువకుల ఎంపిక




క్రికెట్ జట్టుకు బ్యాట్ బహూకరిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ రాజా కేశవప్రసాద్

**జగ్గయ్యపేట, మే 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో క్రికెట్ శిక్షణ పొందిన యువకులు కృష్ణా అండర్ 19 క్రికెట్ జట్టుకు కెప్టెన్, వైస్ కెప్టెన్, స్పిన్నర్లుగా ఎంపికయ్యారు. కృష్ణా అండర్ 19 క్రికెట్ జట్టుకు జగ్గయ్యపేట ఏసిఏ కెడిసిఏ, బివి సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ అకాడమి నిర్వాహకులు, బిసిసిఐ లెవల్ 1 కోచ్ ఎన్ రాజేంద్రప్రసాద్ శిక్షణలో యువకులు తమ క్రీడా కైశలాన్ని ప్రదర్శిస్తూ జిల్లా రాష్ట్రస్థాయి జట్టుల్లోకి ఎంపికవుతున్నారు. ఈక్రమంలో ఈనెల 31వ తేదీ నుండి జూన్ 4వ తేదీ వరకు జరిగే 50 ఓవర్ల వన్‌డే టోర్నమెంట్స్‌లో గుంటూరు జిల్లాలో సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్మమెంట్స్‌లో ప్రకాశం, పశ్చిమ గోదావరి, గుంటూరు జట్లతో తలబడనున్నారు. జట్టుకు కెప్టెన్‌గా టి వరుణ్‌సాత్విక్, వైస్‌కెప్టెన్‌గా ఎన్ భానువరప్రసాద్, యన్ రాజేష్ హాఫ్‌స్పిన్ ఆర్ ఆదర్శలెఫ్ట్ ఆర్మ‌హాఫ్‌స్పిన్‌గా ఎంపికయ్యారు. వీరిని అభినందిస్తూ జగ్గయ్య పేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ రాజా కేశవప్రసాద్ క్రికెట్ బ్యాట్‌ను బహూకరించారు. యువకులు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి జట్టును గెలిపించి జగ్గయ్యపేటకు ఖ్యాతి తీసుకురావాలన్నారు.

## పల్నాడు జిల్లాలో నాటుబాంబుల కలకలం

### -వలంటీర్ ఇంట్లో గుర్తింపు

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లాలో తాజాగా మరోసారి నాటుబాంబులు కలకలం రేపాయి. వివరాలిలా ఉన్నాయి. బెల్లంకొండ మండలం నాగిరరెడ్డిపాలెంలో ఏకంగా ఓ ప్రభుత్వ వాలంటీర్ ఇంటిలోనే ఈ బాంబులు కన్పించటం శోచనీయం,. ఎన్నికల తరుణంలో పోలీసులు వివిధ ప్రాంతాల్లో పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పలుచోట్ల పోలీసులు సోదాలు చేపట్టారు. ఈమేరకు బుధవారం నాగిరెడ్డిపాలెంలో పోలీసులు పలు సోదాలుచేపట్టారు. ఓ వలంటీర్ ఇంటిలో నాటు బాంబులు గుర్తించారు..దీంతో వాటిని సీజ్ చేసి సంబంధిత వాలంటీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా వలంటీర్ తండ్రి అధికారి వైఎస్సార్సీకి చెందిన నాయకుడని తెలిసింది. వలంటీర్‌ను, ఆతని తండ్రిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

వార్త

బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటే బలవంతులు కృషిని నమ్ముకుంటారు.

-ఎమర్సన్

# విత్తన కష్టాలు

ఊదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది నకిలీ, నాసిరకం విత్తనాల పరిస్థితి.


కృత్రిమంగా విత్తనాల కొరత సృష్టించి నకిలీ, నాసిరకం విత్తనాలను మార్కెట్లోకిదించి రైతులను నిలువునా మోసం చేసేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని, పిడి చట్టాన్ని ఉపయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నా కొందరు విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. గత మూడునాలుగు యేళ్లుగా నకిలీ, నాసిరకం విత్తనాల వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లో తారాస్థాయికి చేరుకున్నదని చెప్పవచ్చు. ప్రతి యేడాది వేలాది నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతూనే ఉన్నాయి. కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా ఈ దగా ఆగడంలేదు. శిక్షలు అనుభవించిన వారు సైతం తిరిగివచ్చి అదే వ్యాపారంలో ఏదో రకంగా కొనసాగుతున్నారు. ఈ నకిలీ, నాసిరకం విత్తనాలను కొని మోసపోయిన రైతులు పడిన బాధలు అన్నీఇన్నీకావు. వ్యవసాయానికి మూలం విత్తనాలే. ఆ విత్తనాలే నకిలీ,నాసిరకమైనప్పుడు పంటకు పెట్టుబడి అంతా పెట్టి అవి మొలవకపోవడంతో అన్నదాతలు గుండెపగిలి తనువులు చాలిస్తున్నారు. ప్రతి యేడాది ఇదే జరుగుతున్నది. ఈసారి ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా ఉన్నట్లు వాతావరణం అనుకూలంగా కన్పిస్తున్నదని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేయడంతో రైతులు ఉత్సాహంతో సాగుకు సమాయత్తం అవుతున్నారు. ఈ సమయంలో వారికి ముందుగా కావలిసింది విత్తనాలు. ఖరీఫ్ మొన్న ఇరవైఐదున రోహిణికార్తెతో ఆరంభమైంది. వర్షాలు కూడా అక్కడక్కడ పడుతున్నాయి. ఈ వర్షాలకు రైతులు దుక్కులు చేసుకుంటున్నారు. ఇప్పుడు వారికి కావలసింది విత్తనం. అది దొరకడం గగనమైపోతున్నది. ఈసారి అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని పత్తికి మంచి ధర వస్తుందని అంచనాలు వెలువడడంతో ఆ వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు. కానీ పత్తి విత్తనాల కోసం వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఆదిలాబాద్ జిల్లాలో రాశి-659 పత్తివిత్తనాలకు భారీగా డిమాండ్ ఉంది. డిమాండ్‌కు అనుగుణంగా విత్తనాలు సరఫరా లేకపోవడంతో రైతులు గంటల తరబడి తీవ్రమైన ఎండలో సైతం లైన్‌లో నిలబడాల్సి వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా కూడా పత్తి విత్తనాలకు ఈసారి డిమాండ్ పెరిగిందని చెప్పొచ్చు.కానీ అధికార యంత్రాంగం అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించి విత్తనాల సరఫరాకు ఏర్పాట్లు చేయలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డిమాండ్లో నాలుగోవంతు కూడా ఇప్పటివరకు సరఫరా చేయలేకపోతున్నారు. మరొపక్క నకిలీ విత్తనాలు భారీఎత్తునే పట్టుబడుతున్నాయి. మంగళవారం ఐదున్నర క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. రాష్ట్రంలో పత్తివిత్తనాల కొరత లేదని, విత్తనాల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రకటించింది. దాదాపు కోటిఇరవైఆరు లక్షలపత్తివిత్తనం ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటికే దాదాపు యాభై లక్షల విత్తన ప్యాకెట్లను ఆయా కేంద్రాలకు సరఫరా చేసినట్లు అందులో తొమ్మిది లక్షల ఇరవై వేల ప్యాకెట్లు రైతులకు విక్రయించినట్లు వ్యవసాయ శాఖ ప్రకటిస్తున్నది. అయితే ఈ కృత్రిమ కొరత ఎందుకు, ఎవరు సృష్టిస్తున్నారు? రైతుకు పదిప్యాకెట్లు అవసరమైతే కేవలం రెండే ప్యాకెట్లు ఎందుకు ఇస్తున్నారు? ఇవన్నీ జవాబులేని ప్రశ్నలే. ఒక్క పత్తి విత్తనాలే కాదు పచ్చిరొట్టెగా ఉపయోగపడే జీలుగ, జనుము లాంటి విత్తనాల కొరకు కూడా రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీ విత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు బిల్లులు, ఎలాంటి ఆధారాలు లేకుండా వందలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగు రాష్ట్రాలకు తెప్పించి ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగిన రసీదులు కానీ, మరే ఇతర ఆధారాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా అధికారులకు అందరికి తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్న దాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయడం లేదు. ఎక్కడో మారుమూలలో ఈ నల్లవ్యాపారం జరగడం లేదు. హైదరాబాద్‌తోసహా తెలంగాణలోని కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ తదితర జిల్లాలతో పాటు అటు ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, ప్రకాశం, కృష్ణా, ఒక్కటేమిటి అన్ని ప్రాంతాల్లోనూ జీరోవ్యాపారం ఒకపక్క, ఇంకొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాల అమ్మకాలు జోరందుకున్నాయి. ఈసారి ప్రకృతి సహకరించే ధోరణి కన్పిస్తున్నది. అందుకు తగినట్టుగా ప్రణాళిక సిద్ధం చేసి రైతుల అవసరం మేరకు విత్తనాలు, ఎరువుల సరఫరాకు ఏర్పాట్లు చేసినట్లు వ్యవసాయ శాఖ ఏనాటి నుంచో చెప్తున్నది. ఎలాంటి కొరతలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు కూడా వివరిస్తున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా కన్పిస్తున్నాయి. అప్పటికే విత్తనాల కొరత అనేక జిల్లాల్లో స్పష్టంగా కన్పిస్తున్నది. దీనిని ఆసరాగా తీసుకొని నకిలీ, నాసిరకం వ్యాపారులు విజృంభిస్తున్నారు. అన్నదాతల పట్ల పాలకులు మాటల్లో చూపే వాత్సల్యం చేతల్లో కన్పించడం లేదు. రైతులను దగా చేస్తున్న నకిలీ వ్యాపారులపై ఉక్కుపాదం మాటల్లో కాదు చేతల్లో చూపాలి.

క్రమశిక్షణ నుండే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరుక్కురళ్

పనిని మరచిపోవడం నేరం, సోమరిగా ఉండటం మరింత నేరం, పనిని విస్మరించి కుంటిసాకులు చెప్పటం మహానేరం.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## పెరుగుతున్న కుక్కకాటు మరణాలు

పార్వతీపురం మన్యం జిల్లా, జియ్యమ్మ వలస మండలంలో నెలరోజుల వ్యవధిలో వీధికుక్కల దాడిలో ఇరువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఒక వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయి రెండు వారాలు గడవకముందే ఇంకో యువకుడికి అదేదుర్గతి పట్టడంవిషాదం. ఈరెండు దుర్ఘటనలు కుక్కలు గుంపుగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన కారణంగా సంభవించినవి. యేటేటా కుక్కకాటు వల్ల రేబిస్‌సోకి జరుగుతున్న మరణాలకు, ఇలా దాడి ద్వారా కూడా మరణాలసంఖ్య కలవడం సామాజికసమస్య. వెంటనే ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన తీవ్రత కలిగిన సమస్య. వీధి కుక్కల కాట్లు విషయంలో దేశానిది ప్రపంచంలో మొదటిస్థానం. ఒక అంచనాప్రకారం దేశంలో వీధికుక్కల సంఖ్య ఆరుకోట్లు.యేటేటా నమోదవుతున్న కాట్లు పాతిక లక్షల పైమాటే. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, అందరూ చేయి కలపాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## భారతరత్న ప్రకటించాలి

ఓ సాధారణ కుటుంబపు నేపథ్యం నుంచి బయలుదేరి తన అకుంఠిత దీక్షతో, శ్రమతో,నటనా కౌశల్యంతో విశ్వవిఖ్యాత నట సార్వభౌమగా ఎదిగి సినిమాల్లో ఎంతో మంది గొప్ప గొప్ప నటులకు స్ఫూర్తిని ఇస్తూ, తెలుగువారి ఆత్మగౌరవం కోసం,నిరుపేదల బతుకురాతలను మార్చటం కోసం సామాజిక బాధ్యతగా రాజకీయరంగంలోకి ప్రవేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలచేఎన్నుకోబడి రెండురూపాయలకే బియ్యంపథకంతో నిరుపేద కుటుంబాల ఆకలిని తీర్చి, ఎన్నో సంక్షేమ పథకాలతో నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు నందమూరి తారకరామారావు. ఎన్టీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలి.

-ఫిజిక్స్ అరుణ్‌కుమార్, నాగర్ కర్నూలు

## బిల్లుల అమలులో జాప్యమెందుకు?

భారత ప్రభుత్వం సామ్రాజ్యవాద బిల్లులను తొలగిస్తూ కొత్త న్యాయ బిల్లులను తేవడం మంచిదే. అయితే వాటి అమలు పోకడలు కూడా మారవలసిఉంది. పేర్లు మారితే ఏమిలాభం. కానీ వాటి అమలులో మానవీయతను అద్దాలి.టైంలోపల ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు తయారు చేయడం,చార్జిషీట్ దాఖలుచేయడం సాక్ష్యాలు సేకరించడంలో టెక్నాలజీని వాడడం లాంటివి చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి

తరతరాలుగా మహిళలు ఇంటికి, వంటింటికి పరిమితమయ్యారు. కాని గత 75 సంవత్సరాల నుండి సావిత్రిబాయిపూలే బాలికలకు పాఠశాలలు స్థాపించడం వలన మహిళలు విద్యావంతులై వివిధ శాఖలలో ఉద్యోగాలు చేయడం మనకందరికీ తెలిసినవిషయమే. ఈనాడు మహిళా సాధికారత సావిత్రిబాయి పూలే కారణంగా జరిగిందని చెప్పకతప్పదు. ఈ రోజు అన్ని శాఖలో మహిళలు రాణిస్తున్నారు.ఉపాధ్యాయులుగా, పరిశ్రమలలో, వ్యవసాయరంగంలో ఇతర రంగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారు.ప్రజాప్రతినిధులుగా మహిళలు ఎక్కువగా రావలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ పార్టీలు మహిళలను ప్రోత్సహించాల్సిన అవసరంఎంతైనా ఉంది.చట్టసభలలో ముఖ్యమైన విషయాలలోనిర్ణయాలు తీసుకునేటప్పుడు సుమారుగా 50 శాతం జనాభా మహిళలైనప్పుడు వారికే ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉంది. మహిళలు సమాజ అభ్యుదయానికి ఎంతో దోహదపడతారు అనడంలో సందేహం లేదు.

-కంఠంశెట్టి లక్ష్మణ్‌రావు, న్యూఢిల్లీ

## నాణ్యతా, నైపుణ్యం లేని విద్య

గత కొన్నేళ్ల నుండి ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు బాగా ఎక్కువైన తరుణంలో ఫీజు రాయితీతో చాలా మంది బిటెక్ డిగ్రీ పూర్తిచేశారు. కానీ ఎన్నో కారణాల ప్రభావంగా మార్కులు 60శాతం ఉన్నా జాతీయ పోటీ పరీక్షల్లోనూ, రాష్ట్రంలో తక్కువ పోస్టులవల్ల ఉద్యోగం పొందలేకపోతున్నారు. ఒక్క సాఫ్ట్‌వేర్‌లో ప్రతిభ చూపించినవారు మినహా. ఇటీవల రాష్ట్రంలో ఆ విధంగా హెచ్చు ఉద్యోగాలు పొందారు. సాంకేతిక శాఖ ఇంకా కృషి చేస్తే ప్రాంగణ ఎంపికలు కూడా తోడవుతాయి.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

## తెలంగాణ ఔన్నత్యాన్ని చాటిచెప్పాలి

తెలంగాణ సమాజంలో నారీశక్తి త్యాగంతో కూడుకున్న అత్యంత విశిష్టమైనది. తెలంగాణ సమాజం మొన్న జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధానంగా ప్రభుత్వ మార్పును కోరి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చింది. మహిళా శక్తియే కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి, మహిళలు అంటే అత్యంత గౌరవం. కోఠిమహిళా విశ్వవిద్యాలయానికి బతుకమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణంచేసి తెలంగాణ ఔన్నత్యాన్ని జాతీయ, అంతర్జాతీయ దృష్టికి తీసుకుపోవాలి.

- దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# గతం గుణపాఠాలు నేర్పేనా?

**ప్రస్తుత పరస్పర హనన పోటీలో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రకుఎంతవరకు న్యాయం చేయగలదనే భ యాందోళనలు ఇక్కడ నిజాయితీగల నాయకులలో, మేధావి వర్గాల్లో చోటుచేసుకుంటున్నాయి. ఒకవేళ అందుకు ప్రస్తుత అక్కడముఖ్యమంత్రి పరస్పర సత్సంబంధాల కొరకు సుము ఖంగా ఉన్నా అక్కడికి విపక్షంలో ఉన్న బిఆర్ఎస్ అడుగడు గునా తప్పక అడ్డుతగులుతుంది. ఇదివారి రాజకీయ ప్రయో జనాలరీత్యా వాస్తవం. దీనిపై ఇంతవరకు ఏవైపు నుండి ఎలాంటి స్పష్టత లేదు. రేపువచ్చే ఎన్నికలఫలితాల్లో ఎవరు అధికారంలోకి వచ్చినా దీనిపై తప్పకదృష్టి పెట్టాలి.అందుకు అందరూ తరతమ విభేదాలు మరచి తప్పక సహకరించాలి.**

బి.లలితానంద ప్రసాద్

కారణాలు ఏమైనా, ఎన్నైనా, ఎవరైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాత్రం తనదైన ఒదశబ్దాన్ని తమది కాకుండా కోల్పోయారు. ఇది ఎన్నటికీ పూడ్చలేనిది. దీని పర్యవసానాలు రానున్నకాలంలోనూ ప్రభావశీల భరితం. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. అలాగే వ్యక్తులు వారి తాలూకా సంస్థలు. అనుసృతంగా ఉండేది, నిలిచేది సమాజం. అందులోని ప్రజలు. వారి బాగోగులు శాశ్వతమైనవి. వాటికి ఎవరు ఏ రూపంలో భంగం కలిగించినా క్షమార్హులు కారు. కపట,స్వార్థ వంచన రాజకీయాల నుండి ప్రజలను వారి శాశ్వత ప్రయోజనాల్ని నిజాయితీతో దీక్షతో కాపాడవలసిన మీడియాలో సైతం అధికశాతంగల ఓ వర్గం పాక్షిక ప్రయోజనాలకు పాల్పడడం ఆందోళనకరం. ఈ ప్రక్రియలో ఆయా ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలను పణంగా పెట్టి పాలకులుపాలితుల పాలిట శాపంగా వివిధ రూపాల్లో నిర్విఘ్నంగా కొనసాగటం, కోరివారి కొమ్ముకాయడం సమస్త విలువలకు తిలోదకాలు ఇవ్వడమే. స్వీయ అంతరంగానికి తెలిసిన నైతికత నైరూప్యతను నిలువ లోతున పాతిపెట్టడమే. ఇది పరవంచన మాత్రమే కాదు. ఆత్మవంచన, ఆత్మద్రోహానికి పాల్పడటమే. ఎవరు ఎంతగా కప్పి పెట్టినప్పటికీ అందుకు ఎంతగా ప్రయత్నించినా వాస్తవాలు వాస్తవాలే. అసత్యాలు అసత్యాలే. అవి సత్యాలు ఎన్నటికీ కాలేవు. కావు. ఇందుకు గల అనేక దృష్టాంతాలలో రాజధానిఅంశం ఒకటి.నూతనంగా పది సంవత్సరాలక్రితం జూన్2, 2014 ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌పై రెండు రాష్ట్రాలకు పది సంవత్సరాల వరకు హక్కు ఉన్నది. అది ఈ జూన్ రెండుతో ముగుస్తోంది. పరస్పర ఆరోపణలతో అనుదిన కాలక్షేప అధికార విపక్షాలు ఏనాడు దీని ప్రస్తావన తెచ్చిన పాపాన పోలేదు. పైకి నిత్యం ఎంతగా ఒకరిపై ఒకరు కత్తులునూరుకున్నా ఈ విషయంలో మాత్రం అనన్య సామాన్య ఏకత్వాన్ని సాధించి తమ తెరవెనుక అపూర్వ ఐక్యతను అసమానంగా చాటుకున్నారు.దానికి సాంకేతికంగా అధికారం ఉన్నప్పుడే ఉపయోగించుకోనప్పుడు అసలీ ప్రస్తావనే ఎన్నడూ తీసుకురానప్పుడు ఇక దాన్ని ఏవిధంగా కొనసాగించమని కోరగలరు? వ్యక్తుల రాజకీయపక్షాల, వాటి మద్దతుదారుల, ఏకపక్ష మీడియా ధోరణికి, వేగిరపాటుకు, దార్శనిక రాహిత్యానికి, ప్రజల శాశ్వత విశాల ప్రయోజనాల విస్మరణకు ఇవి, ఇలాంటివి నిలువెత్తు నిదర్శనాలు. కనీసం దీని తాలూకు గుణపాఠాలు అయినా రాబోవు కాలంలో రాబోవు పాలకుల కళ్లు తెరిపించాలి.అందుకు ఇది గుణపాఠం కావాలి. మనకళ్ల ముందు పంజాబ్, హర్యానాలకు రాజధాని చండీగఢ్ ఉంది. అది కేంద్రపాలిత ప్రాంతం అయినప్పటికీ ఈ గడచిన పది సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ని అదే రీతిన ఉమ్మడి రాజధానిగా కొనసాగించి ఉండి కొన్ని కార్యకలాపాలైన అక్కడి నుండి నిరంతరం అమలు జరిపి ఉంటే ఈ వేళ ఈ పరిస్థితి లేక దుస్థితి దాపురించి ఉండేది కాదనేది తిరుగులేని యదార్థం. ఈ అభిప్రాయం నిష్పాక్షిక రాజకీయ, సామాజిక పరిశీలకుల, ఆలోచనాపరుల అనేక మందిలో గుప్తంగా నిశ్చయంగా నిక్షిప్తమై ఉంది. దీన్ని సక్రమ పంథా విశ్లేషకులు ఎవరు కాదనలేరు. ఇలా జరగకుండా ఉండటానికి ఉండవలసిన వారెవరూ ఉండాల్సిన రీతిలో లేకుండడం అసలు కారణం. అందుకు అనుగుణంగానే వారి స్థాయికి, సమర్థతకు తగినట్లే చేయాల్సినవి చేయకపోవడమే కాక చేయకూడనివి చేయడం ముఖ్య కారణాలు. ఇవి చర్విత చరణం, గత జల సేతు బంధనం అనిపించవచ్చు. కానీ నిజానికి ఏమాత్రం కాదు. అందుకు ఈ అంశాలు పునర్‌వివేచన తప్పనిసరి. దీనిపై సర్వత్రానెలకొన్న స్తబ్దత వెనుకగల పూర్వాపరాలలోకి వెళ్తే విభజన చట్టం2014 సెక్షన్ 5 ప్రకారం హైదరాబాద్ ఉభయ రాష్ట్రాలకు 10సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధాని 2 జూన్ 2014 నుండి. అది అధికారికంగా రాష్ట్ర




విభజన జరిగిన తేదీ. ఈ పది సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ తనరాజధాని నిర్మించుకుంటుంది అనే ఉద్దేశ్యంతో బహుశా ఈ అంశం అందులో పొందుపరిచారు. కానీ మనం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లున్న చోటనే ఉన్నాం. బయలుదేరిన చోటనే ఆగిపోయాం. మన ప్రత్యేకతను ప్రపంచానికి తిరుగులేని విధంగా ప్రదర్శించాం. గత దశాబ్ద కాలంగా రెండు పాలకపక్షాలు చెరోవైపు లాగడం జగద్విదితం. మొదటి అర్ధ దశాబ్దంలో ప్రపంచస్థాయి రాజధాని, ప్రజారాజధాని పేరుతో రూ.51వేల కోట్లఅంచనా వ్యయంతో 33వేల ఎకరాల భూమి రైతులు నుండి సేకరణ జరిగిన తంతు అంతా అందరూ వీక్షించారు. ఈ రాజధాని అభివృద్ధిలో వారు భాగస్వాములుగా ప్రణాళికల్లో చూపించారు. ఈ ప్రాజెక్టు నిమిత్తం వేలాది కోట్లు సింగపూర్ వారికి సమర్పించారు. హడ్కో (హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్) నుండి 7,500 కోట్లు పొందారు. అలాగే కొన్ని వందల కోట్లు ప్రపంచబ్యాంకు నుండి 1500 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి రాబట్టారు. కానీ 2019లో రాష్ట్రంలో అధికార పక్షం మారడంతో పరిస్థితి అంతా తారుమారు అయింది.అన్ని స్తంభించిపోయాయి.ఎక్కడివి అక్కడ నిలిచిపోయాయి. దీనికి బడ్జెట్ కేటాయింపులు కేవలం 500 కోట్లకు పరిమితం చేశారు. దీనితో ప్రపంచ బ్యాంకు, సింగపూర్‌లు ఈ ప్రాజెక్టు నుండి తప్పుకున్నాయి. ఇక కొంత కాలంగా నడుస్తున్న మూడు రాజధానుల భాగవతం నిత్యం పలు రూపాల్లో సాక్షాత్కరిస్తూనే ఉంది. అక్కడవారి పోరాటాల నేపథ్యంలో న్యాయస్థానాలు చలువతో ఇంకా ఎంత కాలం ఈ సందిగ్ధత కొనసాగుతుందో! ఏ న్యాయ దేవతకు ఎప్పటికైనా ఎంతవరకు తెలుసునో? లేదో తెలియదు. అంతుబట్టదు. నిత్యం నిద్రహారాలు మానిఎవరో ఒకరిని నెత్తినపెట్టుకొని మోసేవారిని మినహాయిస్తే ప్రజానీకంలో అత్యధికులు ఈ పరిణామాల పట్ల ఎంతగానో కలత చెందుతున్నారు.తమ సమస్యలు, ఆవేదనలు, ఉద్వేగాలు పట్టని, పట్టించుకోని వారి స్పందనరాహిత్యాన్ని అసహ్యించుకుంటున్నారు. వారి పాపాలు తమ పాలిట శాపాలుగా మారుతున్నాయని ఆవేదనతో పాలకులను బోనులో నిలబెడుతున్నారు. ఇదే సమయంలో దీనికంతటికీ కారణమైన అప్పటి అధికారపక్షం కాంగ్రెస్‌ని కసితీరా ఆడిపోసుకుంటున్నారు. ఇదిలావుంటే ఈ పది సంవత్సరాల లో మొదటి అర్థభాగం ఇక్కడ ముఖ్యమంత్రి ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లో ఉన్నది. పాలించినది కేవలం ఒకే ఒక సంవత్సరం లోపే. అదీ విజయవాడ తరలివచ్చేవరకు మాత్రమే. అందుకు ఆవేగిరపాటుకు ప్రేరణ, 'ఓటుకు నోటుకేసు'కారణమనేది జగద్విదితం. ఉమ్మడి హైదరాబాద్ రాజధాని అనే మాటనే కావాలని పూర్తిగా విస్మరించడం దాన్ని ధృవీకరిస్తున్నది. అని విజ్ఞులు భావిస్తున్నారు. అలాకాక అక్కడే కొనసాగి ఉంటే ఇప్పుడు ఈ రాజధాని వెతుకులాటసమస్య ఉత్పన్నం అయ్యేదికాదని నిష్పాక్షిక, నిష్కపట మేధావుల ఉవాచ. ఈవిధంగా ఓ సువర్ణ అవకాశం మట్టికొట్టుకుపో యింది.ఇక గడువు దగ్గర పడుతుండటంతో తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు సహజంగానే రెండురాష్ట్రాల ఆస్తుల,సంస్థల పంపకానికిసిద్ధమైంది.ఏకీభావం లేని అంశాలకు సంబంధించి ద్వైపాక్షిక సంప్రదింపులు ఒక కొలిక్కిరాక కొన్నింటి విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఆస్తుల అప్పుల సక్రమ పంపిణీ నిమిత్తం. ఈ ప్రక్రియలో మొత్తం 245 సంస్థలకు చెందిన రూ.1.4లక్షల కోట్ల విలువైన స్థిరాస్తులు సందిగ్ధంలో పడ్డాయి.వీటిలో 91విభజన చట్టంలో షెడ్యూల్ 10లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన కిందకి వస్తాయి.మరో 12 సంస్థలు సంబంధించి పంపక చట్టంలో పేర్కొనలేదు. అవి వివాద గ్రస్తం. ప్రస్తుత పరస్పర హనన పోటీలో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రకుఎంతవరకు న్యాయం చేయగలదనే భ యాందోళనలు ఇక్కడ నిజాయితీగల నాయకులలో, మేధావి వర్గాల్లో చోటుచేసుకుంటున్నాయి. ఒకవేళ అందుకు ప్రస్తుత అక్కడముఖ్యమంత్రి పరస్పర సత్సంబంధాల కొరకు సుముఖంగా ఉన్నా అక్కడికి విపక్షంలో ఉన్న బిఆర్ఎస్ అడుగడుగునా తప్పక అడ్డుతగులుతుంది. ఇదివారి రాజకీయ ప్రయోజనాలరీత్యా వాస్తవం. దీనిపై ఇంతవరకు ఏవైపు నుండి ఎలాంటి స్పష్టత లేదు. రేపువచ్చే ఎన్నికలఫలితాల్లో ఎవరు అధికారంలోకి వచ్చినా దీనిపై తప్పకదృష్టి పెట్టాలి.అందుకు అందరూ తరతమ విభేదాలు మరచి తప్పక సహకరించాలి. సంపూర్ణంగా,మానవీయ, నైతిక విలువలతో, అంకితభావంతో, త్రికరణశుద్ధిగా, నిరంతరం కృషి సల్పినప్పుడే అధికారానికి సార్థకత, విలువ. శాశ్వత గుర్తింపు లభిస్తాయి. వారే ప్రజాహృదయాలలో చిరకాలం జీవిస్తారు. ఆదిశగా త్వరలో నూతనంగా రాష్ట్రంలో ఏర్పడేప్రభుత్వం గతం నుండి నేర్చుకున్న పాఠాలతో,అనుభవాలతో తమ పాలన ద్వారా ఎంపిక చేసుకున్న ప్రజలకి ఈ ఉమ్మడి రాజధాని లాంటి ఉదంతాల గతంలో లాగా శాపం కారాదని ఆశిద్దాం.

# జువైనల్ నేరాలను అరికట్టడమెలా?

ఐ.ప్రసాదరావు

ఇటీవల ఏలూరు జిల్లాలో అలజడి సృష్టించిన పదవ తరగతి అమ్మాయిపై జరిగిన అఘాయిత్యం బాలల నేర ప్రవృత్తికి అద్దంపడుతుంది. ముఖ్యంగా కోవిడ్ సమయంలో సెల్‌కు బానిసలైన యువత పలు చెడు వ్యసనాలకు లోనైంది. ముఖ్యంగా మద్యపానం, ధూమపానం వివిధ రకాల మత్తులకు లోనవుతున్నారు. సెల్‌లో ఇరవై నాలుగు గంటలూ లభ్యం అవుతున్న హింస, దోపిడీ, లైంగిక నేరాలు, అదుపులేని అసభ్యకరమైన చిత్రాలు, నేరాలు బాల్యదశలో తీవ్రమైన ప్రభావం చూపుతున్నది.అదే సమయంలో తల్లిదండ్రులు అజమాయిషీ కరవైంది.దీంతోపిల్లలు దాదాపు చెడు వ్యసనాలకు చేరవవుతూ సమాజంలో అనేక సమస్యలకు కారణం అవుతున్నారు. పద్దెనిమిది సంవత్సరాల లోపు వారిని సహజంగా బాలలుగా పరిగణిస్తారు. ముఖ్యంగా పదమూడు సంవత్సరాల వయసు నుంచే వివిధ చెడు వ్యసనాలకు బానిస అవుతూ, వివిధ నేరాలు చేస్తూ పట్టుబడుతూ జైళ్లలో మగ్గుతున్నారు. జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయి. సామాజిక మాధ్యమాలు ఒకపక్క, మద్యపానం మరోపక్క అందరికీ అందుబాటులోకి రావడంతో సకల నేరాలకు బాల్యంలోనే బాటలు పడుతున్నాయి. అదే విధంగా తినే తిండి కూడా కొంతమేరకు కారణం అవుతుంది. తినడానికి తిండి లేకపోయినా, మీసాలకు సంపెంగ నూనే అన్నట్లు యువత వేలంవెర్రి పనులు, తాహతుకు మించిన పనులు చేయడం జరుగుతుంది. తల్లిదండ్రులను బెదిరించి మరీ ఖరీదైన సెల్‌ఫోన్లు, వేగంగా ప్రయాణించేకార్లు, మోటార్ సైకిళ్లు కొనడం,వేగంగా నడుపుతూ పలురోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారు. అమాయకులైన ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమవుతున్నారు. మరికొందరు పిల్లలు తమ తెలివితేటలు, సైబర్‌క్రైమ్స్ చేయడానికి వినియోగిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న మనదేశంలో రాబోయే 2047సంవత్సరం నాటికి సెచ్చునరీ



సెలబ్రేషన్స్‌కు 'వికసిత భారత్' సాధించడానికి దోహదపడుతుంది అని అనుకుంటుంటే ధనిక కుటుంబాల నుంచి పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది యువత పలు నేరాల్లో నిందితులుగా మారడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో అమ్మాయిలపై అఘాయిత్యాలు చేయడంలో, సైబర్ క్రైమ్స్ చేయడంలో రోజురోజుకు బాలల సంఖ్య పెరగడం భవిష్యత్తు భారత్‌కు పెను ప్రమాదం పొంచి ఉంది. ఇకనైనా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో తగు శ్రద్ధ తీసుకోవాలి. పిల్లల అలవాట్లు, వారి స్నేహాలపై దృష్టి సారించాలి. మితిమీరిన గారాబం మంచిది కాదు. స్థాయికి మించి ఏ పని చేయరాదు. మొక్కై వంగనిది మ్రానై వంగదు కదా? కష్టార్జితం విలువ నేర్పాలి. శారీరక శ్రమ వ్యాయమం చేయాలి. యోగా ధ్యానం చేయాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమపిల్లలతో ప్రతీరోజూ కొంత సమయం గడపాలి. నైతిక, మానవ విలువలు నూరిపోయాలి. పొరుగు వారికి సహాయం చేసే గుణం అలవర్చాలి. ముఖ్యంగా మానసిక ఆరోగ్యం కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలి. చదువుతోపాటు ఆటపాటలకు అవకాశం ఇవ్వాలి. పుస్తక పఠనం చేయాలి. చదువుతోపాటు కొత్తకొత్త విషయాలు కనుగొనే ప్రయత్నం చేయాలి. పిహెచ్‌డి రీసెర్చ్ పేపర్స్ తయారు చేయడం కొత్త కొత్త స్టార్టప్‌లు ప్రవేశపెట్టడంపై దృష్టి సారించాలి. మంచి ఆహారంతో మంచి ఆరోగ్యం, మంచి భవిష్యత్తు అనే భావనతో ముందుకు సాగాలి. ఊబకాయం బారిన పడకుండా చూసుకోవాలి. ఈ విధంగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు స్నేహితులు ఉపాధ్యాయులు బాలల సంరక్షణ కోసం తమవంతు కృషి చేయాలి. అవసరం మేరకు నెట్, సెల్‌ఫోన్ వాడే విధంగా చూడాలి. ఒలింపిక్ క్రీడలలో మంచి ప్రావీణ్యత చూపే విధంగా, మంచి భవిష్యత్తు నిర్మించుకునే విధంగా నేటి యువతను తయారు చేయడం అందరి కర్తవ్యం అని గ్రహించాలి. 2047 నాటికి మన భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలబడటానికి నేటి బాలలను తయారు చేయాలి. నేటి బాలలే రేపటి పౌరులు కదా మరి.

# ప్రాణాలు తీస్తున్న కల్తీ ఆహారం

మహమ్మద్ ఆరిఫ్

ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు హైదరాబాద్‌లోని రెస్టారెంట్లు, ఫైవ్ స్టార్ హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించి అక్కడ ఫుడ్‌సేఫ్టీ రూల్స్ పాటించడం లేదని గుర్తించారు. స్ట్రీట్ ఫుడ్ అమ్మే ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి వారికి కనిపించింది.పురుగులు పట్టిన కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కల్తీ మసాలాలు, మళ్లీమళ్లీ కాచి వాడుతున్న నూనెలు, అపరిశుభ్రమైన వంటశాలలు ఉన్నట్లు నిర్ధారించారు. 40కిపైగా హోటళ్లపై కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లోనే కాదు తెలంగాణలోని అన్ని పట్టణాల్లో ఇలాంటి పరిస్థితే ఉన్నది. ఇది ప్రజలకు ప్రాణాంతకంగా మారుతున్నది. ఫుడ్ సేఫ్టీ స్టాండర్స్ అథారిటీఆఫ్ ఇండియా ప్రకారం హోటళ్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. వంటశాల పరిశుభ్రంగా ఉంచడమేకాకుండా పక్కాగా డ్రైనేజీ వ్యవస్థ ఉండాలి. వంటపాత్రల నుంచి వంట చేసే వ్యక్తి, వడ్డించే వారు పరిశుభ్రత పాటించాలి. అంటువ్యాధులు లేవని వారు వైద్యుల నుంచి ధ్రువీకరణ పొందాలి. ప్రతి హోటల్‌కు లైసెన్సు తప్పనిసరి. కానీ చాలాహోటళ్లు నిబంధనలు పాటించడం లేదు. ఒక రిజిస్ట్రేషన్‌తోనే ఆ చుట్టుపక్కల రెండు,మూడు హోటళ్లు నడుపుతున్నారు. దీంతో హోటళ్లలో కలుషిత ఆహారం వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. దీర్ఘకాలంపాటు కలుషిత ఆహారం తింటే జీర్ణకోశ పాడైపోవడం, చూపు మందగించడం, కీళ్లనొప్పులు, కేన్సర్, గుండెపోటు, పక్షపాతం వంటి రోగాలు వచ్చే ప్రమాదమున్నదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కలుషిత ఆహారం తినడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి యేటా 60 కోట్ల మంది అనారోగ్యం పాలవుతున్నారు. 4.2లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందులో 40 శాతం ఐదేళ్లలోపు చిన్నారులే ఉంటున్నారు. ఇంటి భోజనాన్ని కాదని బయట ఫుడ్‌తినే ప్రతి పది మందిలో కచ్చితంగా ఒక్కరైనా తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారని డబ్ల్యూహెచ్‌ఓ పలు దేశాల్లో నిర్వహించిన సర్వే ద్వారా



స్పష్టం చేసింది. భారత దేశ సగటు ఆయుర్దాయం 69 సంవత్సరాలు కాగా చైనాలో అది 76గా, అమెరికాలో 79గా ఉంది. కల్తీ ఆహారం వల్లే దేశప్రజల ఆయు ప్రమాణం పెరగడం లేదనే చర్చ జరుగుతున్నది. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఫుడ్‌సేఫ్టీ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా ప్రతి యేడాది వివిధ రాష్ట్రాల్లో పాటిస్తున్న ఆహార ప్రమాణాలను పరిశీలిస్తుంది. పెద్ద, చిన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేటగిరిలుగా విభజించి, 2018 నుంచి ఫుడ్‌సేఫ్టీలో రాష్ట్రాల వారీగా ర్యాంకింగ్‌ను కేటాయిస్తున్నది. 2020-21లో విడుదల చేసిన జాబితాలో తెలంగాణ రాష్ట్రం 36 పాయింట్లతో పదో స్థానంలో నిలిచింది. 2021-22లో 20 పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 15వ స్థానంలో నిలిచింది. మొత్తం ఐదు కొలమానాల్లో వంద పాయింట్స్‌కుగాను రాష్ట్రానికి కేవలం 34.5 పాయింట్సే వచ్చాయి. 2022-23లో తెలంగాణ 12వ స్థానంలో నిలిచింది. 2006లో కేంద్ర ప్రభుత్వం ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్‌ను తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదని పిస్తే వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చు.స్థానిక మున్సిపల్ కార్పొరేషన్, జిహెచ్‌ఎంసిలోని ఫుడ్‌సేఫ్టీ అధికారులను నేరుగా కలిసి కంప్లయింట్ ఇవ్వవచ్చు. ఫిర్యాదు వచ్చిన వెంటనే ఆ ప్రాంత పరిధిలో ఉన్న ఫుడ్ ఇన్స్పెక్టర్ సదరు హోటల్‌కు వెళ్లి తనిఖీ నిర్వహిస్తారు. సేకరించిన వంటకాలను ల్యాబ్‌లకు పంపించి నివేదికను సదరు హోటల్ యజమానులకు పంపిస్తారు. ఆ నివేదికను సవాలు చేసుకునేందుకు హోటల్ యాజమాన్యానికి 30 రోజులు సమయం ఉంటుంది.నెలరోజుల్లో యజమానులు స్పందించని పక్షంలో సంబంధిత అడ్జ్యుడికేషన్ ఆఫీసర్ దగ్గర కేసు నమోదు చేస్తారు. అన్‌సేఫ్ (సురక్షితం కానివి) అని వస్తే క్రిమినల్ కోర్టులోనూ, సబ్‌స్టాండర్డ్ అనివస్తే కేసు ఫైల్ చేస్తారు. సబ్‌స్టాండర్డ్ (నిర్దేశిత ప్రమాణాల కంటే తక్కువ స్థాయి) వస్తే హోటల్ స్థాయి, ఆదాయం, సిబ్బందిని బట్టి రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తారు. అన్‌సేఫ్ అని నివేదిక వస్తే ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు జరిమానా లేదా కోర్టు ద్వారా శిక్ష ఉంటుంది.ఒకే హోటల్ మీద పదేపదే ఫిర్యాదులు వస్తేవాటిని పరిశీలించి సదరురెస్టారెంట్లు తగిననివారణ చర్యలు తీసుకోకపోతే వాటి లైసెన్స్‌కూడా రద్దుచేస్తారు.

నాపై నమ్మకం ఉంచు
నీకు నేనున్నాను
వందే రామదూతం



సాక్షాత్ భగవంతుడైన
భగవాన్ శ్రీశ్రీశ్రీ రామదూత స్వామి
మరింత సమాచారం కొరకు :
వట్టికూటి గోవిందరావు - 99495 57988

## నేడు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామదూత స్వామి

# దర్శనం..

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, మే 29,ప్రభాతవార్త..** భగవత్ స్వరూపులు దేవదూత,అవధూత చక్రవర్తి, భగవాన్ శ్రీ రామదూత స్వామి వారు దర్శనభాగ్యం కలగ చేస్తున్నారని రామదూత స్వామి కమిటి సభ్యులు తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం వాడ్రేవుపల్లి జంక్షన్ వద్ద గటిగంటి వాసు కళ్యాణ మండపంలో గురువారం (నేడు) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రామదూత స్వామి వారిని భక్తులందరూ దర్శించుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా బీజాక్షరశక్తిని దారపోస్తారని, ఈ అవకాశంను యావన్మంది భక్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్వామివారి దర్శన భాగ్యం,ఆశీస్సులు పొందిన భక్తులు విందు ఆరగించాలని రామదూత స్వామి కమిటి సభ్యులు కోరారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# ప్రజలకు సేవ చేసే రాజకీయాలు చేస్తాం

## విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు

**గోకవరం మేబీ 29 :ప్రభాత వార్త** గోకవరం ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ప్రజలకు సేవ చేసే రాజకీయాలు చేస్తానని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అన్నారు. బుధవారం స్థానిక సీఎండీ కె ఎస్ పి వి పిన్స్ లే అవుట్ ప్రాంగణం లో అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు కంబాల శ్రీనివాస్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు ఎన్డీఏ కూటమి విజయానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ ప్రచారంలో వారి సేవలు అభినందనీయమని అన్నారు.రాబోయే రోజులలో కూటమి తో కలిసి పనిచేయడానికి ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు సంసిద్ధంగా ఉన్నారనన్నారు.ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే వారితో కలిసి ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తారని అన్నారు.నిన్నటి వరకు ఉన్న రాజకీయాలకు భిన్నంగా కొత్త రాజకీయాలను త్వరలో ప్రజలకు చూపిస్తామనన్నారు. రాజకీయం అంటే ప్రజల డబ్బు దోచుకొనే సంప్రదాయానికి చరమ గీతం పడుతూ ప్రజలకు సేవ చేసే రాజకీయం తమ నుండే ప్రారంభమైతుందని విషయం ప్రజలు గ్రహిస్తారని అన్నారు.ఇప్పటికే ప్రజలకు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించామని,ప్రజలకు సేవ చేసే రాజకీయం తమ నుండి వస్తుందని ప్రజలు అభిప్రాయం పడుతున్నారనన్నారు.గిరిజన ప్రాంతంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు అధికారంలోకి రాగానే ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులకు మంచి జరుగుతుందని వారు



అభిప్రాయపడుతున్నారన్నారు.ఎమ్ ఆర్ పి ఎస్ సభ్యులకు అన్ని విధాలుగా వారికి కావలసిన సహాయ సహకారాలు అందజేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు,ఇనకోటి బాపన్న దొర,వరసాల ప్రసాద్,వల్లూరి జగన్నాథ రావు శర్మ,ఎమ్ ఆర్ పి ఎస్ అల్లూరి జిల్లా అధ్యక్షులు డా నిడమర్తి చిన్ని బాబు,ఎమ్ ఆర్ పి ఎస్ ఉపాధ్యక్షులు వేమగిరి అమ్మన,ఎమ్ ఆర్ పి ఎస్ డివిజన్ అధ్యక్షులు పల్లపాటి నాగేశ్వర రావు,ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ సిఐ నాగ మురళి అధ్వర్యంలో

# మాక్ డ్రీల్ కార్యక్రమం

**కోరుకొండ మే 29 (ప్రభాతవార్త)** రాజానగరం నియోజకవర్గంలో కోరుకొండ మండలం కోరుకొండ బస్టాండ్ సమీపంలో కోరుకొండ సిఐ నాగ మురళి ఆధ్వర్యంలో . సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరిస్తూ... పోలిసులు మాక్ డ్రీల్ కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో కొందరు పోలీసులు కార్యకర్తల రూపంలో రాళ్లు రువ్వుతున్నట్లు, దానిని పోలీసులు నివారణ కోసం ముందుగా లాఠీఛార్జి చేసి అపటం, పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో తర్వాత ఫైరింగ్ చేస్తున్నట్టు కార్యక్రమం నిర్వహించారు.... ఈ సందర్భంగా కోరుకొండ సిఐ నాగ మురళి మాట్లాడుతూ ఏవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ ఎస్సై జి ఆనంద్, సీతానగరం ఎస్సై టి రామకృష్ణ గోకవరం ఎస్సై కె. నాగరాజు, రాజమండ్రి నుంచి ఏఆర్ సిబ్బంది ఆర్.ఎస్.ఐ జి శ్రీనివాస్ ఎం హరిప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు



## ఉపాధి కూలీలపై

# కందిరీగలు దాడి





**పి గన్నవరం మే 29 (ప్రభాతవార్త)** మండలం నరేంద్రపురం గురుకుల పాఠశాల సమీపంలో ఉదయం నుండి 192 మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తుండగా తుప్పలు కొడుతుండగా ఒక్కసారిగా కందిరీగలు దాడి చేయడంతో ఉపాధి హామీ కూలీలు తలో వైపునకు పరుగులు తీశారు ఈ నేపథ్యంలో సుమారుగా 16 మంది ఉపాధి హామీ కూలీలు పై కందిరీగలు తీవ్రంగా దాడి చేయడంతో వారిని హుటా హుటిన అంబులెన్స్ సాయంతో పి గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వారిలో 19 మంది ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది ఒకరి పరిస్థితి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మరియు బీపీ నిలకడగా లేకపోవడంతో వారిని అమలాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించామని పి గన్నవరం వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర తెలిపారు స్థానిక ఎండిఓ వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని కూలీల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి తెలియ చేశారు అదేవిధంగా స్థానిక పి గన్నవరం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ వెంటనే ఆసుపత్రికి చేరుకుని ఉపాధి హామీ కూలీలను పరామర్శించారు.

# రత్నగిరిపై పథకం స్కీంతో చేపట్టే నిర్మాణ పనులు పరిశీలన

**అన్నవరం (శంఖవరం) మే 29 ప్రభాతవార్త** అన్నవరం సత్యదేవుని సన్నిధిలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రసాద్ పథకం కింద 20 కోట్లు వ్యయంతో చేపట్టబోయే నిర్మాణ పనులకు సంబంధించిన స్థలాలను పరిశీలనకు కేంద్ర పర్యాటక శాఖ సాంకేతిక అధికారులు పరిశీలించారు. రత్నగిరిపై మంగళవారం చీఫ్ ఇంజనీర్ మూర్తి ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక శాఖ సాంకేతిక అధికారులు కొండపైకి విచ్చేసి సత్యదేవుని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానం ఇఓ కె రామచంద్ర మోహన్ సమక్షంలో సాంకేతిక అధికారులు ప్రసాద్ పథకం కింద నిర్మించే పెద్ద అన్నదానం భవనం, దర్శనం క్యూ కాంప్లెక్స్ , అధునాతన టాయిలెట్లు, రెండు బ్యాటరీ బస్సులు దానికి సంబంధించిన ఛార్జింగ్ పాయింట్లు ఎక్కడ నిర్మించాలో క్షేత్ర స్థాయిలో స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఓ రామచంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ పథకం కింద పెట్టే వివిధ అభివృద్ధి నిర్మాణాలకు అనువైన వివిధ స్థలాలను సాంకేతిక అధికారులు పరిశీలించడం జరిగిందని, త్వరలో కేంద్ర పర్యాటకశాఖ నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లు ప్రక్రియ చేపట్టి సాధ్యమైనంత రీతిలో అభివృద్ధి కట్టడాలు నిర్మించడం జరుగుతుందని ఇఓ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదు

### - జనసేన బీసి నేతలు



**కాకినాడ రూరల్,మే 29(ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని జనసేన పార్టీ బీసీ నేతలు ఖబర్దార్ అని హెచ్చరించారు. మంగళవారం కాకినాడ రూరల్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో జనసేన పార్టీ బీసీ నేతలు పాలిక రమణ,పితాని తేజ మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గం వైసిపి నాయకుడు పితాని బాలకృష్ణ ఒక డిబేట్ లో పవన్ కళ్యాణ్ డబ్బులు తీసుకొని సీట్లు ఇచ్చారని చేసిన ఆరోపణ తక్షణం వెనక్కి తీసుకోవాలని, మా నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తీవ్ర పదజాలంతో హెచ్చరించారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి నిన్ను నెట్టేస్తే మా నాయకుడు పవన్ కళ్యాణ్ చేరదీసిన సంగతి మర్చిపోయావా అంటూ గుర్తు చేశారు. నిలకడ లేని రాజకీయం చేసి జాతి మొత్తాన్ని అవమానపరచడం సరికాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బిసి నేతలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములను సందర్శించిన

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె .నివాస్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 29 ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ జే.నివాస్ . బుధవారం రాత్రి కాకినాడ జేఎన్టీయూలోనీ డా.బీఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలోని ఈవీఎంలు ఇతర ఎన్నికల సామాగ్రి భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును సందర్శించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు స్ట్రాంగ్ రూముకు వెళ్లి అక్కడి భద్రతను పర్యవేక్షిస్తునట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు

# సెబ్ విస్తృత దాడులు కొనసాగింపు

**కోరుకొండ మే 29( ప్రభాతవార్త )** స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కోరుకొండ సర్కిల్ పరిధిలో దాడుల కొనసాగింపు జరుగుతుంది. గత వారం రోజులలో పదిమంది వ్యక్తులను నాటుసారాయి మరియు అక్రమ మద్యం అమ్మకాలు నిర్వహిస్తుండగా అరెస్ట్ చేయటం జరిగిందని కోరుకొండ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కె.బంగార్రాజు చెప్పారు. జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీయుతులు పిట్టా సోమశేఖర్ ఆదేశాలు మేరకు దాడులు నిర్వహించి గోకవరం మండలం కామరాజుపేట, తిరుమలాయపాలెం, గోకవరం గ్రామాలకు చెందిన సంగుల శివప్రసాద్, వనుం నాగమణి, బొందెల అప్పారావు, నీలం వీరబాబు అను వ్యక్తులు అదేవిధంగా సీతానగరం మండలం రఘుదేవపురం, కాటవరానికి చెందిన దియ్యా నాగమణి, కాసాని పాపారావు అను వ్యక్తులు నాటుసారాయి అలాగే మద్యం సీసాలు విక్రయిస్తుండగా పట్టుకుని కేసులు నమోదు చేసి రిమాండుకు తరలించటం జరిగిందని ఇన్స్పెక్టర్ బంగార్రాజు చెప్పారు. నిందితులు వద్దనుంచి 200 లీటర్ల నాటుసారాయి మరియు 80 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవటం జరిగిందని చెప్పారు. ఈ దాడులు నిరంతరం జరుగుతాయని సెబ్ ఇన్స్పెక్టర్ తెలియజేసారు. దాడులలో సబ్-ఇన్స్పెక్టర్ వంశీరామ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# బాటసారులకు ఉచిత కూలింగ్ వాటర్ ఏర్పాటు



**జగ్గంపేట/గండేపల్లి మే 29 (ప్రభాతవార్త):** జగ్గంపేట మండలంలోని కాట్రావులపల్లి గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం సమీపంలో బుధవారం ఉచిత కూలింగ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఇంద్రకంటి సత్యం గురువు ఆశీస్సులతో గ్రామానికి చెందిన యడ్లపల్లి రమేష్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. వేసవి ప్రారంభం నుంచి 52 రోజులుగా మంచినీరు, మజ్జిగ అందజేస్తున్నారు. వేసవి అనంతరం సేవా కార్యక్రమాన్ని కొనసాగించేందుకు శాశ్వత కూలింగ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు రమేష్ తెలిపారు.ప్రధాన రహదారిని అనుకుని ఏర్పాటుచేసిన ఈ ప్లాంట్ తో సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు, బాటసారులకు, వాహనదారులకు మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. ప్లాంటు, షెడ్డు నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ పిట్టా సుగుణరావు, మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య , సుంకర శ్రీను, మద్దూరి శ్రీను, రాయి శ్రీనివాస్, పెంటపాటి వీరాచారి, గ్రామ ప్రముఖులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శాంతి భద్రతలపై

# అవగాహన సదస్సు

**కె.గంగవరం మే29(ప్రభాతవార్త):** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్ పి ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు రామచంద్రాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి .రామకృష్ణ ఆధ్వర్యంలో కె.గంగవరం మండలం పామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని రాజకీయ పార్టీలకు సంబందించి నాయకులు,కార్యకర్తలు,గ్రామా పెద్దలతో జూన్-4 తేదిన జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. దొరరాజు పామర్రు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కే జానిబాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామచంద్రపురం డి.ఎస్.పి బి రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ అయినటువంటి శ్రీనివాసా ఇంజనీరింగ్ కాలేజ్, చేయ్యురు వద్దకు ఆర్ ఓ నిర్దేశించిన పాస్ కలిగిన వారు మాత్రమే వెళ్ళావలెను అనీ, పాస్ లేనివారు, ఇతరులు ఎవ్వరు ఎన్నికల కౌంటింగ్ సెంటరుకు వెళ్ళరాదు అనీ తెలియజేశారు.జూన్ 6 తేదీ వరకు ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సభలు, సమావేశాలు నిర్వహిస్తే తగినటువంటి అనుమతులు తీసుకోవాలి.అలానే రామచంద్రాపురం నియోజకవర్గంలో సుమారు 1925 మంది పాత నేరస్తులను బైండ్ ఓవర్ చేయ్యడమైనది రౌడీ షీటర్స్ యొక్క కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన నిఘా ఉంచాము.సామాజిక మాధ్యమాలను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా కానీ, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ.సి.ఐ అదేసాలమేరకు పెట్రోల్ బంకుల నందు లూజు పెట్రోల్ అమ్మకాలు, గ్రామాలలో ఎవరినా షాపుల యందు పెట్రోల్ అమ్మకాలు అమ్మటం నిషేధించడమైనది.గ్రామాలలో ప్రజలంతా ప్రజా శాంతికి భంగం కలిగించే పనులు చెయ్యవద్దనీ, ఫలితాలు అనంతరం విజయోత్సవ ర్యాలీలుకు అనుమతి లేదని, బాణా సంచా కాల్చుటకు అనుమతులు లేవని, బైక్ సైలెన్సర్లు తీసి అల్లరి చేయడం చేయకూడదని.అలానే గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు అల్లర్లకు ఎవరూ పాల్పడవద్దని.ప్రతి ఒక్కరూ పోలీసులకు, అధికారులకు సహకరించాలన్నారు.రానున్న ఫలితాలలో గెలుపు ఓటములు సహజము ప్రతీ ఒక్కరు ప్రజా తీర్పును గౌరవిస్తు ,శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వామ్యులై ఉండాలని హితవు పలికారు.





# హసన్ ఎంపి ప్రజ్వల్‌కు ముందస్తు బెయిల్ తిరస్కరణ

## బెంగళూరుకు రాగానే అరెస్టుకు కసరత్తులు



**బెంగళూరు, మే 29:** మహిళలపై లైంగి దౌర్జన్య ఆరోపణలు ఎదుర్కొంటున్న హసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ప్రజాప్రతి నిదులప్రత్యేక కోర్టు తిరస్కరించింది. ప్రజ్వల్ తరపు న్యాయవాది అరుణ్‌కోర్టులోముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా న్యాయస్థానం దాన్ని కొట్టివేసింది. మరోవైపు మ్యూనిచ్‌నుంచి ప్రజ్వల్‌మే 30న బెంగళూరు వచ్చేందుకు విమానం టికెట్లు బుక్‌చేసుకున్నట్లు తెలుస్తోంది. మే 31న ఆయన బెంగళూరులో అడుగుపెట్టే అవకాశం ఉంది. దీనితో అందరి దృష్టి ఇపుడు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంపైనే పడింది. విమానాశ్రయంలో దిగిన వెంటనే సిట్ అధికారులు ఆయన్ను అరెస్టుచేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది అశ్లీల విడియోల కేసులో ప్రధాన నింది తుడుగా ఉన్న ప్రజ్వల్‌ను స్వదేశానికి రప్పించేందుకు పోలీసులు ముమ్మరప్ర యత్నాలుచేస్తున్నారు. ఈక్రమంలోనే పోలీసులకు లొంగిపోవాలంటూ మాజీ ప్రధాని దేవెగౌడ హెచ్చరికల నేపథ్యంలో ముంద స్తుప్రణాళికప్రకారమే తాను విదేశీ పర్యటనకువెళ్లానని, మే 31న ఉదయం పది గంటలకు సిట్ ఎదుట హాజరవుతానని ప్రకటించారు. ఈకేసు లో దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తానని ఇప్పటికే ఒక సెల్ఫీ విడియో విడుదల చేసారు. తనపై నమోదయిన కిడ్నాప్ కేసులో అరెస్టుచేస్తారనే భయంతో ఇపుడుప్రజ్వల్ తల్లి భవానీ రేవణ్ణ ప్రత్యేక కోర్టులోముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలుచేసారు.

దీనిపై బుధవారం కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సిట్‌తరపు న్యాయ వాది ఆమెకు ముందస్తు బెయిల్‌పై అభ్యంతరం తెలిపారు. ఇదేక ఏసులో ఆమెభర్త హెచ్‌డి రేవణ్ణ మధ్యంతర బెయిల్‌ను సైతం రద్దుచేయాలనికోర్టునను కోరారు. ఇరువర్గాలువాదనలు విన్న న్యాయస్థానం భవానికి ముందస్తు బెయిల్‌పై తీర్పును మే 31వ తేదీకి రిజర్వుచేసింది.


# ఉద్యమం సమయంలో కెసిఆర్ ఫోన్ సైతం ట్యాప్

## కెసిఆర్‌ను బద్నాం చేయడం తప్ప మరేం లేదు: మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే29:** రాష్ట్రంలో సంచలనం రేపుతోన్న ఫోన్ ట్యాపింగ్ కేసుపై బిఆర్‌ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలం గాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే సమయం సిఎం రేవంత్‌రెడ్డికి లేదని... ఎంత సేపు పక్కవారిపై నిందలు వేయడమే ఆయన పని అని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో ప్రజాప్రతినిధిని కొనుగోలు చేయడానికి వెళ్లి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. లైవ్‌లో దొరికిన రేవంత్‌కు లై డికెటక్టర్ పెడితే ఎలా ఉంటుందని ప్రశ్నించారు. కెసిఆర్‌కు లై డిటిక్టర్ పెడితే కాళేశ్వరం విషయాలు బయటకు వస్తాయని రేవంత్ మాట్లాడటం అవివేక మన్నారు. సిఎం పదవిలో ఉండి మాజీ ముఖ్య మంత్రిగా ఉన్న వారిని మాట్లాడతారా? అని అసహనం వ్యక్తం చేశారు. చంద్ర బాబు,వైఎస్ హయాంలో జరిగిన ఎన్‌కౌంటర్ ఫలానా వాళ్లు చెబితే చేశామని ఎవరైనా పోలీసు అధికారుల చెప్తారా? అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ , లీగల్ సెన్స్‌లేని నానెన్స్ అని వ్యాఖ్యానించారు. ఉద్యమ సమయంలో కెసిఆర్ ఫోన్ ట్యాపింగ్ చేసిన విషయం తెలిసినా దాన్ని పట్టించుకోలేదు. ఫోన్ ట్యా పింగ్ వ్యవహారాన్ని సిల్లీ ఇష్యూగా పక్కన పెట్టామని తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలు తెరమీదకు రాగానే డైలీ సీరియల్లా ఏదో ఒక లీకు విడిచి ప్రజల అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ అనేది వ్యవస్థలో భాగంగా ఆయా సంస్థల పరిధిలో జరిగేదని స్పష్టం చేశారు. రోజు వారీ లీకులతో వార్తలు రాయిం చడం కూడా నేరమని, వార్తలు రాయించడంతో పాటు తీర్పులు కూడా ఇచ్చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్‌ను,బిఆర్‌ఎస్ నేతలను బద్నాం చేయడమే లక్ష్యంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడుస్తుందని మండి పడ్డారు. ట్యాపింగ్ కేసులో లీకు వార్తలు ఇలాగే కొనసాగితే లీగల్‌గా ముందుకెళ్తామని హెచ్చరిం చారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంపైన విమర్శలు చేయటం తప్ప చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ హామీలు అమలు కాలేదని విమర్శిం చారు. కాంగ్రెస్ ఇస్తామన్న బోనస్ బోగస్‌లా అయ్యిందని ఎద్దేవా చేశారు. రైతులపై లాఠీ చార్జ్ చేయటం సరికాదన్నారు. గతంలో రైతులు విత్తనాల కోసం లైన్‌లో ఎక్కడ నిలబడ లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పుడే ఎందుకు లైన్‌లో నిలబడే పరిస్థితి వచ్చిందని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలు మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# పిఎంఎల్ అధ్యక్షుడిగా మళ్లీ నవాజ్ షరీఫ్ ఎన్నిక



**ఇస్లామాబాద్, మే 29:** పాకిస్థాన్ ముస్లింలీగ్ నవాజ్ అధ్యక్షుడిగా పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ మళ్లీ ఎన్నికయ్యారు. లాహోర్ వేదికగా నిర్వహించిన పార్టీ జనరల్ కౌన్సిల్ సమా వేశంలో ఏకగ్రీవంగా ఆయన పేరును ఖరారు చేశారు. మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆయన పనామా పేపర్ల కేసులో పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.

దాంతో నాలుగేళ్ల క్రితం లండన్ వెళ్లిపోయి, గతేడాది అక్టోబర్‌లోనే స్వదేశానికి తిరిగొచ్చారు. దాదాపు ఆరేళ్ల తర్వాత పార్టీ బాధ్యతలు ఆయన చేతికి వెళ్లడం గమనార్హం. నవాజ్ పదవిలో ఉండగా 1998, మే 28న పాక్ తొలిసారి అణు పరీక్షలు చేపట్టగా ఆ చారిత్రక ఘట్టానికి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రోజే ఆయన పార్టీ బాధ్యతలు చేపట్టడం గమనార్హం.

# అమెరికాలోను చెత్తనగరాలు



**వాషింగ్టన్, మే 29:** అమెరికా అంటే ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలు, పరిశుభ్రమైన రోడ్లు, సుందరమైన బీచ్‌లే కాదు. అగ్రరాజ్యంలో కూడా చెత్తాచెదారం, కాలుష్యం, బొద్దింకలు, ఎలుకలు రాజ్యమేలే ప్రాంతాలు కూడా ఉన్నాయి. లాన్ స్టార్టర్ అనే సంస్థ చేసిన సర్వేప్రకారం టెక్సాస్ రాష్ట్రంలోని హ్యూస్టన్‌నగరం అమెరికాలో కెల్లా అత్యంత చెత్తనగరంగా నిలిచింది. ఈ నగరంలో గాలి నాణ్యత దారుణంగా ఉందని సంస్థ వివ రించింది. ఎప్పుడు కూలతాయో అన్నట్లుగా భవనాలు ఉంటాయని, ఎటుచూసినా బొద్దింకలు నగరమంతా కనిపిస్తుంటాయని వివరించింది. అలాగే శాన్ ఆంటోనియో, టాంపా నగరాల్లోనూ బొద్దింకల సమస్య తీవ్రంగా ఉందని నివేదిక తెలిపింది. ఈ మూడు నగరాలకు బొద్దింకల రాజధానులుగా చెప్పవచ్చని సర్వే ప్రస్తావించింది. ఇక బోస్టన్,ఫిల డెల్ఫియా, బాల్టిమోర్ నగరాల్లో ఎలుకలు దండయాత్ర చేస్తాయని తేల్చింది. ఎలుకలు అంటే భయపడేవారు ఈనగరాలకు వెళ్లకపోవడమే మంచిదని సర్వేసూచించింది. న్యూయార్క్‌నగరం కూడా అంత అందంగా ఏమీ ఉండదట. పరిశుభ్రత విషయంలో ఈనగరం 12వ స్థానానికే పరిమితమని సర్వేసంస్థ పేర్కొంది. ఈ రాష్ట్రంలోని శాన్ బెర్నార్డినో నగరాన్ని నాలుగో చెత్తనగరంగా ఎంపికచేసింది. దీన్ని కాలిఫోర్నియా రాష్ట్రానికి 'చంక'గా ఉం టుందని వర్ణించింది. ఆ నగరంలో గాలి నాణ్యత దారుణంగా ఉంటుందని లాన్‌స్టార్టర్ తెలిపింది. అలాగే రివర్‌సైడ్, ఒంటారియో నగరాల్లో భరించలేని దుర్గంధం వ్యాపిస్తుందని, స్వచ్ఛమైన మంచినీరు లభించే నగరాలను వేళ్లపై లెక్కపెట్ట వచ్చని సర్వేసంస్థ ప్రకటించింది. చెత్తనగరాల జాబితాలో మొత్తంగా 19వ స్థానంలో నిలిచిన లాస్‌వేగాస్‌లో రక్షిత తాగునీరు ఎండమావేనని తెలిపింది. ఇక్కడినీరు తాగేందుకు ఎంతమాత్రం సురక్షితం కాదనివివరించింది. మరోవైపు ఓహాయో రాష్ట్రంలోని ఐదు నగరాల్లో సిగరెట్‌ప్రియులు ఎక్కువని ఉటంకించింది. అందుకే అక్కడ రోడ్లన్నీ సిగరెట్ పీకలతో నిండి పోతుంటాయి. ఫ్రీమాంట్, క్యాలిఫోర్నియా, విన్‌స్టన్ సేలం, నార్త్ కరోలినా లోనూ పరి శుభ్రత గాలిలో దీపం చందమే నని లాన్‌స్టార్టర్

# నేడు కేరళకు రుతుపవనాలు

### జూన్ 1,2 తేదీల్లో పలు రాష్ట్రాల్లోకి..

### 2 రోజుల్లో ఏపీ,తెలంగాణలో భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే29:** దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రజలు ఎండ తీవ్రత తో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ(ఐఎండీ) శుభవార్త తెలిపింది. మే 30వ తేదీన ఎప్పుడైనా రుతు పవనాలు భారత సరిహద్దులోకి ప్రవేశించవచ్చని పేర్కొంది. గురువారం సాయంత్రం కల్లా రుతుపవనాలు కేరళకు చేరుకోవచ్చు. ఈసారి రుతుపవనాలు కేరళలో సమయం కంటే ముందే వస్తున్నాయి. అయితే ఇప్పటికే భారీ వర్షాలు,నీటి ఎద్దడితో కేరళ అల్లాడిపోతోంది. కేరళలో రుతుపవనాలకు ముందు కురిసిన వర్షాలు త్వరలో రుతుపవనంగా మారనున్నా యని ఐఎండీ పేర్కొంది. బుధవారంనాడు కొట్టా యం, ఎర్నాకులం జిల్లాల్లో రెడ్ అలర్ట్,మరో మూడు జిల్లాల్లో అరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అంతేకాకుండా కేరళతో పాటు పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, అస్సాంలోని కొన్ని ప్రాంతాలకు జూన్ 1,2 తేదీల నాటికి చేరుతాయి. మహా రాష్ట్ర, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఎగువభాగం,పశ్చిమ బెంగాల్‌కు మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయి. మొత్తంగా జూన్ 10లోపు రుతుపవనాలు పూర్తిగా చేరుకుంటాయని ఐఎండీ తెలిపింది. నైరుతి రుతుపవనాలు సాధారంగా జూన్ 1 నాటికి కేరళలోకి ప్రవేశిస్తాయి. కానీ ఈసారి రెండు రోజుల ముందు ప్రవేవశిస్తున్నాయి. సాధారణంగా ఇది ఉప్పెనతో ఉత్తరంవైపు కదులుతుంది. జూలై 15 నాటికి దేశం మొత్తాన్ని కవర్ చేస్తుంది. దీనికి ముందు మే22న రుతుపవనాలు అండమాన్, నికోబార్‌ను దీవులను తాకాయి. దేశంలో ఎల్‌నినో వ్యవస్థ బలహీనపడే లా నినా పరిస్థితులు చురుగ్గా మారుతున్నాయని, ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సమయానికి ముందే రుతుపవనాలు దేశంలోకి రావడమే దీనికి కారణమని తెలిపింది. అదే సమయంలో లా నినాతో పాటు హిందూ మహాసముద్ర ద్విధ్రువ (ఐఒడి) పరిస్థితులు కూడా అనుకూలంగా ఉంటాయి.

# శాసనకర్తలు లేకుండా టీచర్ల బదలీ చట్టం ఎలా చేస్తారు?

### - సిఇఒకు ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షుడు సూర్యనారాయణ ఫిర్యాదు

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నికలకోడ్ అమలులో ఉన్నప్పటికీ, పాఠశాల విద్యాశాఖలో టీచర్ల బదలీచట్టంచేస్తామని కొందరు అధికారులు ప్రతిపాదించటం సహేతుకం కాదని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సిఇఒకు ఫిర్యాదు చేసింది.. అసలు శాన సభ కాలపరిమితి ముగిసిందని, శాసనకర్తలు లేకుండా అధికారులు ఈ రకమైన చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించింది. ఈమేరకు ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షుడు కెఆర్ సూర్యనారాయణ బుధవారం సిఇఓకు ఫిర్యాదు చేశారు.. పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయుల బదలీలపై చట్టానికి ప్రతిపాదించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల విద్యాశాఖలో జెడిగా ఉన్న రామలింగం సర్వాంతర్యామిలా వ్యవహరిస్తూ, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ ఫిర్యాదు చేశారు. సిసిఏ నిబంధనల ప్రకారం పాఠశాల విద్యాశాఖ జెడీపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎసిబి కస్టడీకి ఎసిపి ఉమామహేశ్వరరావు

### మూడు రోజుల పాటు కొనసాగనున్న విచారణ

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో అరెస్టయిన సిసిఎస్ ఎసిపి ఉమామహేశ్వరరావును ఎసిబి అధికారులు బుధవారం నాడు కస్టడీలోకి తీసుకు న్నారు. చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న ఉమామహేశ్వరరావును ఎనిమిది రోజుల కస్టడీకి ఇవ్వాలని ఎసిబి అధికారులు నాంపల్లి కోర్టును కోరగా న్యాయమూర్తి కేవలం మూడు రోజుల కస్టడీకి ఇవ్వడం తెలిసిందే. కోర్టు ఆదేశాల ప్రకారం బుధవారం ఉదయం ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైలుకు వెళ్లి ఆయనను తమ కస్టడీ లోకి తీసుకుని నేరుగా ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి అనంత రం బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి తరలించారు. మొదటి రో జున ఉమామహేశ్వ రరావును ఎసిబి అధికారులు ఆరు గంటల పాటు విచారించారని సమాచారం. ఉమామహేశ్వరరావు వద్ద 50 కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తు లు బట్టబయలవగా ఇందులో మెజారిటీ ఆస్తులు బినామీల పేర్లమీదే వున్నట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. కాగా ఉమామహేశ్వరరావుకు సంబంధించిన బ్యాంకు లాకర్లను తెరిచేందుకు ఎసిబి అధికారులు యత్నిస్తున్నారు. ఇందులో అక్రమాస్తుల చిట్టా వుండివుంటుందని వారు భావిస్తున్నారు. గతంలో ఇబ్రహీంపట్నం ఎసిపిగా పని చేసిన సమయంలో ఉమామహేశ్వరరావు కోట్లాది రూపాయల అక్రమాస్తులను సంపాదించాడని ఆరోపణలు రావడంతో దీనిపై ఎసిబి అధికారులు ఆరా తీయసాగారు. కాగా ఉమామహేశ్వరరావు కస్టడీ విచారణ గురువారంతో ముగియనుంది.

### మేడిగడ్డ ఏడు, ఎనిమిది బ్లాకులలో వరద నియంత్రణకు కరకట్టలు

**హైదరాబాద్,మే29,ప్రభాతవార్త:** మేడిగడ్డ మరమ్మతులకు ఆటకం కలుగ కుండా ఏడు ఎనిమిది బ్లాకులవైపు వరద ప్రవాహం జరగకుండా కరకట్ట పనులు బుధవారం మొదలు పెట్టారు. భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండంలోని అంబట్‌పల్లి గ్రామంలోని మేడిగడ్డ బరాజ్ కు గ్రౌటింగ్ చేసేందుకు బోర్‌హోల్ వేయడం ప్రారంభించారు.

ఇసుకలో కాపర్ షీట్‌పైల్స్‌ను కూడా యంత్రాల సహాయంతో అమర్చుతున్నారు. ఏడోబ్లాక్‌లో కుంగిన పియర్స్‌లో సాండ్ బాయిలింగ్ జరిగిన చోట 20,21 గేట్లు కట్టింగ్ కూడా చేపట్టారు. నీటిపారు దలశాఖ ఇఇ తిరుపతిరావు పర్యవేక్షణలో మరమ్మతు పనులు కొనసాగు తున్నాయి.

# హిందీ అమలుకై ఆలోచనా ధోరణి మార్చుకోవాలి

## ఎస్‌బిఐ సిజిఎం రాజేష్




పోటీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్‌బిఐ అధికారులు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** హిందీ అమలు కోసం మన ఆలోచనలు, ధోరణిని మార్చుకోవాలిసన అవసరం ఎంతైనా ఉందని ఎస్‌బిఐ సిజిఎం రాజేశ్‌కుమార్ అన్నారు. హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో అధికార భాష అమలుపై ఆయన సమీక్షించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాజభాష అమలులో వేగాన్ని కొనసాగించి, నిరంతర పురోగతిని సాధించాలన్నారు. డిసి బిస్వాస్ మాట్లాడుతూ అధికార భాష అమలుకు సంబంధించి రికార్డుల నిర్వహణపై తెలుసుకోవాలన్నారు. అధికార భాష డేటా విషయంలో సీరియస్‌గా ఉండాలని సూచించారు. అంతకు ముందు గత అర్థ సంవ త్సరంలో అమలు చేసిన కార్యాచరణపై సమీక్షించారు. అనంతరం హిందీ అమలుపై నిర్వహించిన పోటీల్లో విజేతలు, కార్యాలయా ల్లో అమలులో అత్యుత్తమ పనితీరు కనపరచిన సిబ్బందికి సర్టిఫికెట్లు, రాజ్‌భాష షీల్డ్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కింగ్‌లో ఉన్న విమానాన్నే విసిరికొట్టేంత గాలి!

## అమెరికాలోని టెక్సాస్‌లో చోటుచేసుకున్న ఘటన




**వాషింగ్టన్, మే 29:** అమెరికాలోని టెక్సాస్, ఓక్లహామా, ఆర్కన్సాస్‌లను శక్తిమంతమైన టోర్నడోలు కుదిపే శాయి. వీటి భీభత్సానికి సంబంధించిన ఓ వీడియో వైరల్‌గా మారింది. డల్లాస్ ఫోర్ట్ వర్త్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఓ బోయింగ్ విమానం గాలి దెబ్బకు కదిలిపోయింది. ఆ సమయంలో ప్రయాణికులు ఎవరూ అందులో లేరు. విమానాశ్రయ నిఘా కెమెరాల్లో ఈ దృశ్యం నిక్షిప్తమైంది. ఎయిర్‌పోర్టులో గేట్ సి21 వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో దాదాపు గంటకు 80మైళ్ల వేగంతో గాలులు వీచాయి. ఆ దెబ్బకు దాదాపు 202 విమానాలను రద్దు చేయగా మరో 500 విమాన సర్వీసుల్లో తీవ్ర జాప్యం నెల కొంది. ఇక ఈ తుఫాను కారణంగా టెక్సాస్‌లో చాలా ఇళ్లు దెబ్బ తిన్నాయి. బేస్‌బాల్ సైజె వడగళ్లు పడినట్లు చెబుతు న్నారు. ఇటీవల కురిసన వర్షాలతో భారీగా ఆస్తినష్టం సంభవించింది. దాదాపు 10 లక్షల కుటుం బాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఇప్పటివరకు టెక్సాస్, ఓక్లహామా, ఆర్కన్సాస్, మిస్సోరీ, కెంటకీ, ఉత్తర కరోలినా, వర్జీనియా రాష్ట్రాల్లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. హూస్టన్ ప్రాంతంలో వచ్చిన వరదల్లో భారీ సంఖ్యలో కార్లు కొట్టుకుపోయాయి. మూడు లక్షల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపో యింది. నిర్మాణంలో ఉన్న ఇళ్లు కూలి 16 ఏళ్ల బాలుడు చనిపోయాడు. ఇక తమ రాష్ట్రంలో అయిదుగురు చని పోయినట్లు కెంటకీ గవర్నర్ ఆండీ బెషెర్ వెల్లడించారు.

ఇక్కడ ఏడు లక్షల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఇటీవల కాలంలో టెక్సాస్ వంటి చోట్ల ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనికితోడు గాల్లో తేమ కూడా ఎక్కువగా ఉండటం ఈ పరిస్థితికి కారణమని అంచనా వేస్తున్నారు.

# బెయిల్ పొడిగింపు అభ్యర్థన.. కేజ్రీవాల్‌కు ఎదురు దెబ్బ!

**న్యూఢిల్లీ, మే 29:** మధ్యంతర బెయిల్ పొడిగింపు అభ్యర్థన చేసుకున్న ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. తన మధ్యంతర బెయిల్ అంశంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించలేదు. బెయిల్‌ను మరో ఏడురో జుల పాటు పొడిగించాలంటూ ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆయితే పిటిషన్ కోర్టు విచారించే అవకాశం లేదు. ఆ పిటిషన్ లిస్టింగ్‌కు సుప్రీం రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ కోసం ట్రయల్‌కోర్టు వెళ్లేందుకు ఆయనకు స్వేచ్ఛ ఉందని, అందుకే ఈ పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని వెల్ల డించింది. మద్య కుంభకోణం కేసులో మనీ లాం డరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే పిటిషన్‌ను కోర్టు విచారించే అవకాశం లేదు.ఆ పిటిషన్ లిస్టింగ్‌కు సుప్రీం రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టు వెళ్లేందుకు ఆయన స్వేచ్ఛ ఉందని, అందుకే ఈ పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని వెల్ల డించింది. మద్యం కుంభకోణం కేసులో మనీలాం డరంగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# ఫోన్ ట్యాపింగ్ 'వల'లో 1200 మంది!

>> వాంగ్మూలం బయటకు రావడం సంచలనం రేపింది. వాస్తవానికి ఈ నలుగురు అధికారు ల రిమాండు రిపోర్టు, కస్టడీ రిపోర్టు ఇదివరకే బయటకు వచ్చినా ఇందులో అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని ఇరుకున పెట్టే విషయాలు పెద్దగా వెలుగు చూడలేదు. అయితే తాజాగా వెల్లడవు తున్న వాంగ్మూలంలో నాటి సిఎం కెసిఆర్, అప్పటి కీలక మంత్రి హరీష్ రావు, నిఘా విభాగం బాస్‌గా పనిచేసిన నవీన్ చంద్ తదితరుల పేర్లు వరుసగా వెలుగు చూ డడం విశేషం. ఒక కీలకమైన కేసుకు సంబంధించి నిందితులు అరెస్టయిన రెండున్నర నెలల తరువాత వారి వాంగ్మూలం బయటకు రావడం ఇదే తొలిసారిగా చెప్పాలి.

**ప్రభాకర్ రావు ఆదేశించారు...నేను అమలు చేశాను, అడ్డగోలు పద్ధతులు అనుసరించాను, ప్రణీత్‌రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు బహిర్గతం:** ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి మొదట అరెస్టయిన మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావు వాంగ్మూలంలో తాజాగా వెలుగు చూసిన సంచలన విషయాలు ప రిశీలిస్తే ఇవి ఖచ్చితంగా నాటి బిఆర్‌ఎస్ సర్కారును ఇరకాటంలో పెట్టేలా వుంది. అప్పట్లో ఎస్ఐబి బాస్‌గా వున్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు తాను ప్రత్యేక బృ ందంతో కలిసి రెండేళ్ల పాటు ప్రతిపక్ష నేతలు, విద్యార్థి నాయకులు, జర్నలిస్టులు, అధికార పార్టీ దిక్కార నేతలు, జడ్జిలు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, రియల్టర్లు, తీవ్రమైన కేసుల్లో నిందితులుగా వున్న రియల్టర్లు, ఆర్థిక నేరగాళ్లను వరుసగా టార్గెట్ చేసి వందల కోట్ల రూపాయలను బలవంతంగా వసూలు చేసి, ఈ నిధులను బిఆర్‌ఎస్‌కు పార్టీ ఫండ్‌గా పంపించామని ప్రణీత్ రావు అంగీకరించారు. ఇదే సమయంలో ప్రతిపక్ష నేతల ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు వారి ఫోన్లను, వారికి వె న్నుదన్నుగా వుండే వారి ఫోన్లను, కుటుంబ సభ్యుల ఫోన్లపై నిఘా వుంచి, వారిని దెబ్బకొట్టామని ఆయన తెలిపారు. ఇదంతా చట్ట వ్యతిరేకమని తెలిసినా కూడా ప్ర భాకర్ రావు ఆదేశాల మేరకు చేయాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు మీడియా అధిపతి శ్రవణ్ రావు ను తరచూ కలిసేవాడినని, అతనిచ్చిన ఫోన్ లను కూడా ట్యాపింగ్ చేశామని, ఇందుకోసం శ్రవణ్ రావు సూచనల మేరకు కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ ల్యాబ్స్ అనే సంస్థ స హాయం తీసుకున్నామని ఆయన అంగీకరించారు. ఇక అసెంబ్లీ ఎన్నికల సమయంలో అంతకు ముందు జరిగిన మూడు ఉప ఎన్నికల వేళ ప్రతిపక్ష నేతలు, వారి అను చరుల కోట్లాది రూపాయల డబ్బులను అనేకచోట్ల పట్టుకోగా వీటిని హవాలా నగదుగా చూపామని ఆయన తెలిపారు. కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ సంస్థకు చెందిన శ్రీనివాస్ తో పాటు మరికొందరు ఇతరచోట్ల తమతో కలిసి పనిచేశారని ప్రణీత్ రావు తెలిపారు. ఇక ఫోన్ ట్యాపింగ్ కోసం అసెంబ్లీ ఎన్నికల వేళ 24 గంటల పాటు పనిచేశా మని, ఇందుకోసం 56 మంది సిబ్బంది ప్రత్యేకంగా నియమించబడ్డారని, తమకు 17 ప్రత్యేక కంప్యూటర్లను, రెండు గదులను ఇందుకోసం సమకూర్చారని ఆయన తె లిపారు. మొత్తం మీద తాను 1200 ఫోన్లను ట్యాపింగ్ చేశానని, ఇదంతా చట్ట వ్యతిరేకమని తెలిసినా, ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్రంలో మూడవసారి కూ డా బిఆర్‌ఎస్ వస్తుందనే భావనతోనే చేశామని ప్రణీత్ రావు తన వాంగ్మూలంలో తెలిపారు.

**ఎన్నికలు ముగిశాక ఫోన్ ట్యాపింగ్ నిలిపి వేశాం సెల్‌ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడ వేశాం, హార్డ్ డిస్కులు నాగోల్ మూసిలో పడవేశాం**

ఫోన్ ట్యాపింగ్‌లో అక్రమాలకు పాల్పడ్డ ఎస్ఐబి సిబ్బంది గత అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే వీటిని నిలిపి వేసిందని, ఫలితాలు వెలువడిన తరువాత బిఆర్ ఎస్ సర్కారు ఓడిపోవడంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటకు రావద్దని ప్రభాకర్ రావు ఆదేశించారని ప్రణీత్ రావు తెలి పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ప్రభాకర్ రావు రాజీనామా చేశారని, దీని తరువాత ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని, ఇందుకు వాడిన అన్ని వస్తువులను ధ్వం సం చేయాలని ప్రభాకర్ రావు ఆదేశించారని ఆయన తెలిపారు. ఈ ఆదేశాల మేరకు ఎస్ఐబిలో సిసి కెమెరాలను నిలిపివేసి, నిమిషాల వ్యవధిలోనే ఫోన్ ట్యాపింగ్‌కు వాడిన హార్డ్ డిస్కులను ధ్వంసం చేసి వాటి స్థానంలో 50 కొత్త హార్డ్ డిస్కులను తెచ్చామని ఆయన తెలిపారు. కాగా తాము ధ్వంసం చేసిన హార్డ్ డిస్కులలో 17 అత్య ంత కీలకమైనవని, ఇందులో మావోయిస్టులకు సంబం ధించిన సమాచారం వుందని ఆయన తెలిపారు. కాగా ఫార్మాట్ చేసిన ఫోన్లు పెన్ డ్రైవ్‌లను బేగంపేట నాలాలో, హార్డ్ డిస్కులు నాగోల్ మూసి వద్ద కాల్చివేసి, కొంత బూడిదను మూసీలో పడవేశామని ఆయన తెలిపారు. కాగా ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిడిఆర్, ఐడిపిఆర్ డేటా మొత్తం కాల్చివేశామని ఆయన తెలిపారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాం డులో వున్న అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్నలు దాఖలు చేసిన బెయిల్ పిటిష న్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టులో వాదనలు జరిగాయి. దీనిపై స్పందించిన కోర్టు వీరిద్దరి బెయిల్ పిటిషన్లపై జూన్ మూడవ తేదీలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఈ కేసును విచారి స్తున్న పంజాగుట్ట పోలీసులను ఆదేశించింది. అనంతరం దీనిపై విచారణను వాయిదా వేసింది.

# ప్రజాభవన్‌కు బాంబు బెదరింపు కేసులో నిందితుడు అరెస్ట్

**హైదరాబాద్, మే29, ప్రభాతవార్త:** ప్రజాభవన్‌లో బాంబు పేరుతో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని 24 గంటల వ్యవధిలో పంజాగుట్ట టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని గుంటూరుకు చెందిన రామకృష్ణగా గుర్తించారు. ప్రజాభవన్, నాంపల్లి కోర్టులలో బాంబు పెట్టినట్లు మంగళవారం నిందితుడు కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి చెప్పడంతో నగరంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతా వరణం నెలకొంది.దాంతో ఇంటిలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీవింగ్ అధికారులు రంగంలోకి దిగారు. బాంబు విషయం తెలియగానే పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్ సిబ్బంది హుటాహుటీన ప్రజాభవన్‌కు, కోర్టుకు చేరుకుని రెండు గంటల పాటు అణువణువూ తనిఖీలు చేశారు.చివరికి బాంబు ఆనవాళ్ళు లభించకపోవడంతో ఫేక్‌కాల్‌గా గుర్తించిన పోలీసులు, బెదిరింపులకు పాల్పడిన ఫోన్‌నెంబరుని ట్రేస్ చేసి నిందితుడిని పట్టుకున్నారు. భార్యతో గొడవ పడి మద్యం మత్తులో నిందితుడు ఈ చర్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన పోలీసులు, అతడు నిజంగానే మత్తులో ఈ చర్యకు పాల్గొన్నాడా లేక ఉగ్రవాద ముఠాలతో సంబంధాలున్నాయా అనేకోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## గుండుచేసుకున్నంత మాత్రాన ఆర్ఎస్పి అంబేద్కర్ కాలేడు

### కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు సెటైర్

**హైదరాబాద్, మే29,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ గుండు చేసుకున్నంత మాత్రాన అంబేద్కర్ అయిపోడని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు చమత్కరించారు. బుధవారం గాంధీభవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాటల మాంత్రికుడుగు గారడితో మాట్లాడే ప్రవీణ్ను దళితులు దయచేసి ఎవరూ నమ్మొద్దని కోరారు. దళితులను అక్కున చేర్చు కునే పార్టీఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన అన్నారు. బిఎస్పి నుంచి బిఆర్ఎస్కు మారడంతో ఆయన ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని రాబోయే నాగర్కర్నూల్ ఎన్నికల ఫలితమే దీని ప్రబల నిదర్శనమని ఆయన అన్నారు. కెసిఆర్ ఫ్యామిలీపై విరుచుకుపడిన ఆర్ఎస్ ప్రవీణ్ ఆ పార్టీలో చేరడం పట్ల ఆయన ఎద్దేవా చేశారు.

## కాళేశ్వరం అవినీతిపై తాత్సారమెందుకు?

### ఫోన్ ట్యాపింగ్లో కెసిఆర్ పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారు: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, మే29 ప్రభాతవార్త:** కాళేశ్వరం అవినీతి వెలికితీస్తామన్న సిఎం రేవంత్రెడ్డి ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్లో కెసిఆర్ పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారంటూ మండిపడ్డారు. ఇది సామాన్య నేరం కాదు, దేశద్రోహం లాంటిదన్నారు. దేశద్రో హులను ఉపేక్షించవద్దు అన్నారు. ఈకేసులో సూత్రధారిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ చర్యలు తీసుకోవాలని వెనకడుగు వేస్తున్నారన్నారు. ఢిల్లీ పెద్దల ఒత్తి డితో రేవంత్ ఈ కేసులో రాజీ పడ్డారు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కాకుండా బ్లాకింగ్ హిస్టరీ, డేటా కాల్స్, స్నాప్చాట్ వాటిని కూడా ట్రాక్ చేశా రన్నారు. అధిష్టానం ఒత్తిడితో ట్యాపింగ్ కేసును నీరుగార్చాలని చూస్తే బిఆర్ఎస్కు పట్టిన గతే కాంగ్రెస్కు పడుతుందన్నారు. ఎమ్మెల్యేలను కొను గోలు చేశారని ఆరోపణలతో ఢిల్లీ బిజెపి నేతను అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. కవితను కాపాడేందుకు ఈ కేసును వాడుకున్నారన్నారు. అందెశ్రీ రాసిన పాటను అధికార గీతం చేయ డాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ప్రకటన వచ్చిన తరువాత స్పష్టత వస్తే స్పందిస్తా మన్నారు. కెసిఆర్ పది సంవత్సరాల పాటు అహంకారంతో పరిపాలన చేశారని, ఎన్నికలకి వెళ్లినా మోడీ హవా కనిపిస్తుందని, మాకు సొం తగా 375 సీట్లు వస్తున్నాయన్నారు. జూన్ 4న అద్భుతమైనఫలితాలు ఖాయమన్నారు. తెలం గాణలో బిజెపికి డబుల్ డిజిట్ ఖాయమన్నారు. ఆగస్టు సంక్షోభం వస్తే మేము రక్షించం అన్నారు.

## సింగూర్ నుంచి నీరు విడుదల

**హైదరాబాద్, మే29 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టు నుంచి మంజీరా డ్యాంకు బుధవారం నీటిపారుదలశాఖ అధి కారులు 0.3టిఎంసిల నీటిని విడుదల చేశారు. హైదరాబాద్లోని కొన్ని ప్రాంతాలకు తాగునీటి అవసరాల నిమిత్తం నీటిని విడుదల చేసిన నేపథ్యంలో నదీపరీవాహక ప్రాంతంలోకి ప్రజలు వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ముఖ్యంగా మత్స్యకారులు, రైతులు, పశువు లకాపర్లు నదీపరీవాహక ప్రాంతంలోకి వెళ్లకుండా ఉండాలని కోరారు.

## తెలంగాణ ఆంధ్ర సరిహద్దుల్లో మొసలి సంచారం

**హైదరాబాద్,మే 29ప్రభాతవార్త:** తెలంగాణ– ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో తుంగభద్ర నదిలో మొసలి సంచారం జరుగుతుండటంతో జోగు లాంబ జిల్లాలోని తుంగభద్ర నదీతీరంలోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా కర్నూల్ జిల్లాలోని తుంగభద్ర పరివాహక ప్రాంతంలోని రైతులు కూడా మొసలి సం చారంపై ప్రజలను అప్రమత్తంచేయాలని అధికారు లను వేడుకుంటున్నారు. జోగులాంబ జిల్లాలో కృష్ణానది తుంగభద్ర నది కలిసే గుండిమల్ల గ్రామం నుంచి నాగలదిన్నె బ్రిడ్జి వరకు నీటిలలో అది రెండురోజులుగా సంచరిం చడం చూస్తున్నామని స్థానికులు అంటున్నారు. ముఖ్యంగా ఇటీవల కొత్తగా ప్రారంభించిన నాగలదిన్నె వంతెనపై వెళ్ళుతున్నవారికి నది మధ్యలో మొసలి గత రెండు రోజులుగా ఈదు కుంటూ పోవడం తరుచుగా జరుగుతున్నదని వాహనదారులు అంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మొసలి కొట్టుకొనివచ్చి ఉంటుందని తుంగభద్ర నదిలో స్వల్పంగా నీరు ఉండటంతో దాని కదలికలు స్పష్టంగా కనపడుతున్నాయని పరివాహక ప్రాంతంలోని తెలంగాణ ఆంధ్రా రైతులు, పశువులకాపరులు అభిప్రాయపడు తున్నారు.

## పత్తి విత్తనాలకు కృత్రిమ కొరత కలిగిస్తున్న దళారులు

### సిఎస్ను కలిసి ఫిర్యాదు చేసిన బిజెపి,బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్,మే 29,ప్రభాతవార్త:** పత్తి విత్తనాలకు కృత్రిమ కొరత కలిగించి అధిక ధరలకు విక్రయించాలని దళారులు చేసే కుట్రలు భగ్నం చేయాలని బిజెపికి చెందిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్శంకర్, బిఆర్ఎస్కు చెందిన బోథ్ ఎమ్మెల్యే అనిల్జాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్లో అంబేద్కర్ సెక్రటేరి యట్లో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారని కలిసి ఆదిలాబాద్ జిల్లాలో రైతుల సమస్యలను పరిష్క రించాలని వినతి పత్రం అందజేశారు. ఆదిలా బాద్ జిల్లాలో పత్తి పంటను ఎక్కువగా సాగు చేస్తారని రైతులు కోరుకొనే అధిక దిగుబడి ఇచ్చే రాశి 659 విత్తనం వారికి మార్కెట్లో అందు బాటులో లేదని ఎమ్మెల్యేలు వివరించారు. యుద్ధప్రాతిపదికన ఉమ్మడిఆదిలాబాద్ జిల్లా చివరి గ్రామం వరకు రైతులు కోరుకునే పత్తివి త్తనాలు సమకూర్చాలని కోరారు. రాశి659 విత్తనంకు రైతుల నుంచి డిమాండ్ ఉండటంతో వాటికి కొరత సృష్టించారని వెంటనే 50లక్షల పత్తి విత్తన పాకెట్లు పంపిచాలని కోరారు. కల్తీ విత్తన వ్యాపారులను కూడా కట్టడి చేయానలి అన్నారు.

మహారాష్ట్రకు విత్తనం తరలించకుండా బ్లాక్ మార్కెట్ సృష్టించకుండాచర్యలు తీసుకో వాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పత్తివిత్తన సమస్యను పరిష్క రించేం దుకు దృష్టి సారిస్తుందని సిఎస్ శాంతి కుమారి ఎమ్మెల్యేకలు హామి ఇచ్చారు.

## అంగన్వాడీ సేవలపై సర్వే

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాల సేవలపై మహిళా, శిశు సంక్షేమ శాఖ నేతృత్వంలో రాష్ట్రంలో కుటుంబ సర్వేను ప్రారంభించింది. న్యూట్రిషీయన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్ (ఎన్హెచ్టీఎస్) ద్వారా అంగన్వాడీ టీచర్లు గ్రామల్లో ఇంటింటి సర్వే నిర్వహి స్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్లో ప్రారంభించిన ఈ సర్వే ప్రక్రియకు ఎన్నికల కారణంగా కొంత జాప్యం జరిగింది. ఎన్నికలు పూర్తి కావడంతో మళ్లీ కుటుంబ సర్వేను వేగవంతం చేశారు. జూన్ రెండో వారంలో సర్వే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు. కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు తదితర వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ సర్వే వివరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన రెండు రకాల యాప్లలో పొందు పరుస్తున్నారు. అంగన్వాడీ కేంద్రం ఆదారంగా ఇంటి నంబరు, వీధి పేరు, కుటుంబ యజమాని, చిన్నారులు, తల్లిదం డ్రులు, గర్భిణులు, బాలింతలు, వారి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ను ప్లాస్టిక్ రహిత జోన్గా మార్చాలి

## అటవీ, పంచాయతీరాజ్, పీసీబీ సమీక్షలో సీఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త :** జూలై నెలా ఖరులోగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జోన్గా మార్చేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశిం చారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్గా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం తెలంగాణ సచివాలయంలో అటవీ, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సీఎస్ సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలనీ అధికారులను ఆదేశించారు. కాగితపు సంచులు, గుడ్డ, జనపనార సంచులు, విస్తరాకులు మొద లైన పర్యావరణ అనుకూల ఉత్పత్తుల విని యోగంపై ప్రజలకు అవగాహ కల్పించడం ద్వారా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహిం చడానికి అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచా రంతో పాటు పంచాయతీలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. టైగర్ రిజర్వ్ ఏరియాలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం గురించి హైవే వెంట ఉన్న స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. అమ్రాబాద్ రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాసముంటున్న ప్రజలను తరలించే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలనీ, హరిత నిధి కింద ఉన్న నిధులను సంబంధిత వార్షిక సంవ త్సరంలోనే వినియోగించుకోవాలని సూచించారు. మహబూబ్నగర్ జిల్లాలోని మైసమ్మ దేవాల యంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలనీ, ఎండోమెంట్శాఖ అధికా రులను ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి సూచించారు.

ఈ సమావేశంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ డోబ్రియాల్, టీఎస్పీబీ సభ్య కార్యదర్శి బుద్ధప్రకాశ్, కమిషనర్ ఎండో మెంట్స్ హనుమంతరావు పాల్గొన్నారు.



## బలోపేతం దిశగా ఆగ్రోస్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆగ్రోస్ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. అంతేకా కుండా అవసరమైన చోట్ల కొత్తగా మరిన్ని కేం ద్రాలను ఏర్పాటు చేయనుంది. తద్వారా గ్రామీణ నేపథ్యంలో గల వ్యవసాయ డిగ్రీ చేసిన నిరు ద్యోగ యువతకు ఉపాధి చూపడంతో పాటు, చిన్న, సన్నకారు రైతులకు సేవలు అందించ డంపై దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆగ్రోస్ సేవా కేంద్రాల వివరా లను ఇప్పటికే ప్రభుత్వం సేకరించింది. ఉమ్మడి జిల్లాల వారీగా ఆగ్రస్ కేంద్రాల వివరాలను రెవెన్యూ, వ్యవసాయ శాఖలతో తెప్పించుకుంది. ఇప్పుడున్న వాటికి రెండు, మూడు రెట్ల స్థాయిలో కొత్త సెంటర్లకు లైసెన్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండాగతప్రభుత్వ హయం లో నిలిపి వేసిన వివిధ కార్యక్రమాలను మళ్లీ అమలు చేసేందుకు ఆలోచన చేస్తోంది. ఇం దులో భాగంగానే గతంలో మాదిరిగా ఈ ఆగ్రోస్ కేంద్రాలద్వారారైతులకు 20శాతంయూరియా అమ్మకాలతోపాటు, పంటవిత్తనాలు, క్రిమికీట కాల పిచికారీ మందులు తదితరవాటిని అందు బాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించాయి.

## రాష్ట్రంలో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే నెల మొదటి వారం నుండి ప్రారం భమయ్యే ఖరీఫ్లో పత్తి 60.53 లక్షల ఎకరాల్లో సాగుకానుంది. ఈ ఏడాది ముందస్తుగా నైరుతి రుతుపవనాలు ప్రవేసిస్తాయనే అంచనాలతో అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ పత్తి సాగుపై ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ సీజను లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటలూ కలిపి 1.34 లక్షల ఎకరాల్లో సాగవుతాయని లెక్క వేసింది. ఇందులో వరి తర్వాత పత్తి సాగుదే అగ్రస్థానం కానుంది. ఈ సీజనులో తెలంగాణలో హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టంపై ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తున్నారు. తద్వారా వాతావరణ మార్పుల నేపథ్యంలో చీడపీడలు, తెగుళ్ల బెడద తక్కువగా ఉండి నాణ్యమైన పత్తి దూది దిగుబడి వస్తుందని స్పష్టం చేస్తున్నారు. అదే సంప్రదాయ పద్ధతుల్లో సాగు చేస్తే సగటున ఎకరానికి 5 నుండి 6 క్వింటాళ్ల పత్తి దూది దిగుబడి రాగా అదే హై డెన్సిటీ కాటన్ సాగు చేస్తే 12 క్వింటాళ్ల వరకూ దిగుబడి వచ్చినట్లు తేలింది.

# వానాకాలానికి 12.28 టన్నుల ఎరువులు

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే వానాకాలం సీజనుకు సంబంధించి 12,28,457 టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో ఇందులో యూరియా 5,66,382 టన్నులు, కాంప్లెక్స్ 4,21,718 టన్నులు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పత్తి విత్తనాలకు ఎక్కడా ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే 51.40 లక్షల పత్తి ప్యాకెట్లు ఇప్పటికే అందుబాటులో ఉంచగా, 10.39 లక్షలు కొనుగోలు జరిగిందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఒక రకం పత్తి విత్తనాలకు డిమాండ్ ఉన్న దృష్ట్యా రైతులందరికీ సరిపెట్టడంలో భాగంగా క్యూ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 109.15 కోట్ల రూపాయల సబ్సిడీ విలువతో 1.95 లక్షల క్వింటాళ్ల పచ్చి రొట్ట విత్తనాన్ని సరఫరాకు ప్రతిపాదించగా, ఇంత వరకూ 79,261 క్వింటాళ్లు పంపిణీ చేయగా, అందులో 54,162 క్వింటాళ్లను రైతులు కొనుగోలు చేవారన్నారు. విత్తనాల సరఫరాకు ఎక్కడా ఆటంకాలు లేకుండా ముందుగానే విత్తనాలు వచ్చాయని, అయితే కొంత మంది ఇచ్చిన సమాచారం గందరగోళ పరిస్థితులకు తావిచ్చిందని, ఇకపై అటువంటి వాటిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## 2022లో ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులను తక్షణమే శిక్షణకు పంపాలి

### ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, మే 29,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం 2022 పోలీస్ కానిస్టేబుల్ అభ్య ర్థులను తక్షణమే ట్రైనింగ్కు పంపాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022లో పోలీస్ కానిస్టేబుల్గా ఎంపిక జరిగినా పలుకారణాలు చూపెడుతూ సుమారు 140మంది అభ్యర్థులను ట్రైనింగ్కు దూరంగా ఉంచారని ,ఇందులో కొంతమందిపై తెలంగాణ ఉద్యమ సమయంలో పెట్టిన కేసు లున్న అభ్యర్థులు ఉన్నారన్నారు. ఇదే విష యంపై కాంగ్రెస్ ఎంఎల్సి బల్మూరి వెంకట్ సిఎం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని కానీ అక్కడి నుంచి ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. కావున తమకు ఉద్యమాలు కొత్త కాదని ఎంపికైన వారి కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకుని వారిని ట్రైనింగ్ పూర్తిచేసి పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపికైన అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ ప్రతీకగా రాష్ట్ర అవతరణ,దశాబ్ది ఉత్సవాలు

### పెరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలించిన మేయర్, డిప్యూటీ మేయర్లు



బుధవారం పరేడ్ మైదానంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్ రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (బేగంపేట), మే 29,ప్రభాతవార్త:** తెలం గాణ ఆత్మగౌరవ ప్రతీకను నిలిపేలా రాష్ట్ర అవత రణ,దశాబ్ది ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రభు త్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు.బుధవారం సికిం ద్రాబాద్ పరేడ్ మైదానంలో జరుగుతున్న ఏర్పా ట్లను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి అధికారులతో కల్సి వెళ్లి మేయర్ జరుగుతున్న పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవి ర్భవించి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో జూన్ 2వతేదీన అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు మేయర్ వెల్లడిం చారు. ఈ సందర్భంగా వేడుకల ఏర్పాట్లను మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఖైరతా బాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డిలతో కల్సి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు వారు దిశా నిర్దేశం చేసారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేజీ ఏర్పాట్లు, బారికేడ్లు, తాగునీటి సరఫరా, ఎల్ఈడి స్క్రీన్లు, మైక్ సిస్టమ్ తదితర అంశాలపై అధికారులకు వారు సూచనలు చేసారు.

# ప్రత్యేక కులగణన కమిషన్ ఏర్పాటు చేయాలి

### స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలలు వాయిదా వేయాలి

### వివిధ బిసి కులసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్



బుధవారం జరిగిన రౌండ్టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

**హైదరాబాద్, మే 29,ప్రభాతవార్త:** ప్రభుత్వం కులగణన చేసి రిజర్వేషన్లు పెంచుతారనే విశ్వాసం రాష్ట్రంలోని బిసలందరికీ ఉందని కావున ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కులగణన కమిషన్ ఏర్పాటు చేసి రిజర్వేషన్లు పెంచి బిసిలవాటా బిసిలకు దక్కాకే స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్వహించాలని అందుకు మూడు నెలలు ఎన్నికలను వాయిదా వేయాలని వివిధ బిసికులసంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం బిసికులసంఘాల జేఏసీ చైర్మన్ గణేష్ చారి, కోచైర్మన్ చిన్నశ్రీశైలం యా దవ్ల ఆధ్వర్యంలో "స్థానిక సంస్థల ఎన్నికలు –బిసి రిజర్వేషన్లు –భవిష్యత్ కార్యాచరణ"పై రౌండ్టేబుల్ సమావేశంలో ఏర్పాటు చేశారు. దీనికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీని వాస్గౌడ్లు ముఖ్యఅతిధులుగా హాజరై ప్రసం గించారు. ఈసందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ శాస్త్రీయమైన కులగణన ద్వారానే భవిష్యత్లో ఎలాంటి న్యాయ పరమైన వివాదాలు రాకుండా బిసి రిజర్వేషన్లు పెంచుకనే అవకాశం ఉంటుందని కులగణన లేకుండా ఇతర మార్గాల ద్వారా బిసి రిజర్వేషన్లు పెంచడం సాధ్యం కాదన్నారు. బిహార్ తరహాలో తెలంగాణలో కూడా కులగణన చేసి బిసిలకు న్యాయం చేయాలని కోరారు. అందుకు పార్టీలకు అతీతంగా బిసి సంఘాలు, కులసంఘాలు జేఏసీగా ఏర్పడి పోరాడాలన్నారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వచ్చాక గతపదిసంవత్సరాల టిఆర్ఎస్పాలనలో బిసిల కులాలలెక్కలు తీయకుండా బిసి రిజర్వేషన్లు తగ్గించి కెసిఆర్ బిసిలను రాజకీయంగా గొంతు కోశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ బిసికులగణన నిర్వహించి బిసి రిజర్వేషన్లు పెంచుతామని తమ ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొనడమే కాకుండా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఎన్నికల బహిరంగసభలో హామీ ఇవ్వడంతో బిసిలు విశ్వసించి కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేశారని తెలిపారు. త్వరలో కులగణన ప్రక్రియ వేగవంతం చేయడానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరతూ 136 కులసంఘాల రాష్ట్ర అధ్యక్షులతో సిఎం రేవంత్రెడ్డి, బిసిసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లను కలవనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ప్రొఫెసర్లు గాలి వినోద్కుమార్, డాక్టర్ ఈ.వెంకటేష్, బాలగోని బాలరాజుగౌడ్, వేముల వెంకటేశం, బైరి రవికృష్ణ, కనకాల శ్యాం కురుమ, బూర మల్సూర్గౌడ్, గొడుగు మహేష్ యాదవ్, ఈడిగ శ్రీనివాస్గౌడ్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రభుత్వం ఉన్నట్టా? లేనట్టా?: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే29:** తెలంగాణలో ప్రభుత్వం ఉన్నట్టా? లేనట్టా? అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఎక్స్(ట్విట్టర్) వేదికగా ప్రశ్నించారు. విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో తిరగడం తప్ప... ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో లెక్కలేదా? అని ప్రశ్నించారు. నిన్న ధాన్యం అమ్ముకుందామంటే కొనేవాళ్లు లేరు. నేడు విత్తనాలు కొందామంటే అమ్మేవాళ్లు లేరు అని ఎద్దేవా చేశారు. పాలన పూర్తిగా పడకేసిందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలన్నారు.

సాగునీరు ఇవ్వడం చేతకాక పంటలు ఎండబెట్టారు. ఇప్పుడు విత్తనాలు అందించే విజన్ కూడా లేదా అని ప్రశ్నించారు. తెల్లవారు జామున 4 గంటలకు లైన్లో నిలబడితే... సాయంత్రం 4 గంటల వరకు విత్తనాలు ఇవ్వలేరా? దేశం కడుపునింపే స్థాయికి ఎదిగిన తెలంగాణలో అన్నదాతకే తిండితిప్పలు లేకుండా చేస్తారా? బిఆర్ఎస్ పాలనలో వ్యవసాయం పండుగలా సాగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఆగం చేశారు. ఇప్పటికైనా సరిపడా విత్తనాలు తెప్పించాలి. బ్లాక్ మార్కెట్కు తరలించకుండా కళ్లెం వేయాలి. లేదంటే రైతుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చవి చూడక తప్పదు' అని కెటిఆర్ హెచ్చరించారు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్రెడ్డి

## త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధన మూర్తి



బుధవారం సురవరం జయంతిసభలో మాట్లాడుతున్న కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు

**హైదరాబాద్, మే 29 ప్రభాతవార్త:** చీకటిలో దివ్వె అయిన తెలంగాణ చరిత్ర, సాహిత్యాలకు దీపదారి సురవరం ప్రతాప్రెడ్డి అని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అన్నారు. శతాబ్ది మహహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా బుధవారం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో ప్రఖ్యాత రచయిత, తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్రెడ్డి జయంతి కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సురవరం ప్రతాప్రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జనార్ధనమూర్తి మాట్లా డుతూ బిఎ, బిఎల్ చదివి న్యాయవాద వృత్తి చేపట్టాలనుకున్నా, మనసంతా చరిత్ర, పరిశో ధనలమీదనే ఉండేదన్నారు. రామాయణ విశేషా లు, హిందువులు పండుగలతో–రామాయణ విశే షాలు, హైందవ ధర్మవీరులు, మొగలయి కథలు, నాటకం, నవల రాశారన్నారు. ఆనాటి నిజామ్ పాలనలో తెలుగు భాషకు ఏమాత్రం ప్రాధాన్యత లేకపోవడం గమనించి తెలుగు ప్రజల వికాసానికి, తెలుగు భాషకు పట్టం కట్టడానికి గోల్కొండ పత్రికను ప్రారంభించి తానే సంపాదకుడిగా, ప్రూఫ్ రీడర్గా పనిచేశారన్నారు. 354 మంది కవుల పద్యాలతో గల గోల్కొండ కవులు సంచిక తీసుకువచ్చారన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం వంటి సంస్థలకు మూల స్తంభం సురవరం ప్రతాప్రెడ్డి అని అన్నారు. తెలంగాణ తెలుగు కోసం నిరం తరం కృషి చేసిన కర్మవీరుడన్నారు. సుజాత పత్రికను నిర్వహిస్తూ ఆంధ్రమహా సభలకు వెన్ను దన్నుగా ఉన్న వారు ప్రతాప్రెడ్డి అని అన్నారు. సురవరం గొప్ప భాషాభిమాని, తెలంగాణ ప్రజల భాషను, సంస్కృతిని తక్కువచేసి మాట్లాడితే వెంటనే ఘాటైన సమాధానం ఇచ్చేవారన్నారు. కార్యక్రమంలో వైజ్మెన్ ఇంటర్నేషనల్ గవర్నర్ వైఎస్ఆర్.మూర్తి, సాహితీవేత్త, కవి, విమర్శకులు పెద్దూరి వెంకటదాసు, అభినందన సంస్థ అధినేత్రి డాక్టర్ ఇ.భవానీ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమణి, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

### పర్యవేక్షణకు ఇద్దరు ప్రత్యేక అధికారుల నియామకం

### దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు సమీక్ష

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త :** కొండగట్టు హనుమాన్ దేవాలయంలో జూన్ 1న జరిగే హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఆ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దేవాలయంలో జరిగే ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను కూడా నియమించారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్లు రామకృష్ణ, వినోద్ రెడ్డిలను ఉత్సవాల ఏర్పాట్ల కోసం స్వయంగా పర్యవేక్షించేందుకు బాధ్యతలు అప్పగించారు. కొండగట్టు జాతరకు ప్రతీ సంవ త్సరం లక్షలాది హనుమాన్ భక్తులు హాజరవు తారు. ఈ నేపథ్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా టార్పాలిన్ కార్పెట్లు మహిళలకు వృద్ధులకు పిల్లలకు ప్రత్యేక క్యూలైన్లు, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, మొబైల్ టాయిలెట్లు, ప్రత్యేక మెడికల్ అంబులెన్సులు, ప్రసాదం కౌంటర్ల వద్ద తగు సిబ్బందిని నియమించడం, పోలీస్ భద్రతా, భక్తులకు పార్కింగ్ సదుపాయం తదితర ఏర్పాట్లపై సమీక్షించిన కమిషనర్ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోనే కాకుండా వివిధ ప్రాంతాలైన మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, ఏపీ రాష్ట్రాల నుంచి సైతం వేల సంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని తగిన సంఖ్యలో ఆర్టీసీ బస్సులను కూడా ఏర్పాటు చేయనున్నారు.

ఈ జాతరలో పాల్గొనే ముఖ్యులకు ప్రజాప్రతినిధులకు భద్రతా సౌకర్యం ఏర్పాటు చేయనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరుగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు కమిషనర్కు తెలిపారు.

## మానసిక దివ్యాంగురాలిపై అత్యాచారం చేసిన వృద్ధుడు..

**అంబాజీపేట, మే 29, ప్రభాతవార్త..**
మానసిక దివ్యాంగురాలిపై 55 ఏళ్ల వృద్ధుడు అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి బాధితురాలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిరతపూడి శివారు కట్టావారిపాలెంకు చెందిన 25 ఏళ్ల మానసిక దివ్యాంగురాలు ఈ నెల 26 రాత్రి అమ్మవారి జాతర సందర్భంగా ఆ ఇంటికి చుట్టుపక్కల ఇళ్లకు భోజనం తెచ్చుకునేందుకు వెళ్ళింది. తన ఇంటికి తిరిగి వచ్చే సమయంలో కటిక చీకటితో నిర్మానుషంగా ఉండడంతో ఇదే అదునుగా భావించిన అదే పాలానికి చెందిన 55 ఏళ్ల వృద్ధుడు కట్టా పాటియ్య మానసిక దివ్యాంగురాలును పక్కనే ఉన్న తోటలోకి తీసుకుని పోయి సభ్యసమాజం తలదించుకునేలా అత్యాచారానికి పాల్పడ్డాన్నారు. ఈ సంఘటనలో దివ్యాంగురాలు బిగ్గరగా కేకలు వేయడంతో అదే సమయంలో బహిర్భూమికి వెళుతున్న మహిళ గుర్తించి మానసిక దివ్యాంగురాలి కుటుంబ సభ్యులకు తెలిపిందన్నారు. ఈ విషయంపై దివ్యాంగురాలు తల్లి అంబాజీపేట పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. దీనిపై పి.గన్నవరం సిఐ డి.ప్రశాంత్ కుమార్, అంబాజీపేట ఎస్సై కె. చిరంజీవిలు వివరాలు సేకరిస్తున్నారు.

## అంత్యక్రియలకు హాజరైన వారిపై తేనెటీగల దాడి..

### తలావైపులా పరుగులు తీసిన యువకులు..

### ఎనిమిది మందికి గాయాలు.. పిహెచ్సీలో చికిత్స..

**అంబాజీపేట, మే 29, ప్రభాతవార్త..**
అంబాజీపేట హడ్కోకాలనీ శివారులో ఉన్న స్మశాన వాటికలో అంత్యక్రియలకు హాజరైన వారిపై తేనెటీగల దాడి చేసి ఎనిమిది మందిని తీవ్రంగా గాయపరిచాయి. కొర్లపాటివారిపాలెంకు చెందిన జన సైనికుడు కోటిపల్లి శ్రీనివాసరావు తల్లి సత్యవతి (84) మృతి చెందడంతో కుటుంబ సభ్యులు,బంధువులు, స్థానికులు దహన సంస్కరణ నిమిత్తం బుధవారం స్మశానానికి తీసుకువెళ్లారు. చితికి నిప్పు పెట్టినఅనంతరం సమీపంలోని రావి చెట్టుపై ఉన్న తేనెతుట్ట నుంచి తేనెటీగలు ఒక్కసారిగా చెలరేగి దహన సంస్కారం కోసం వచ్చిన వారిపై దాడి చేశాయి. ఈ క్రమంలో వచ్చిన వారంతా తువాళ్లతో ముఖాలపై విసురుకుంటూ తలో దిక్కుకు పరుగులు తీశారు. అయినప్పటికి తేనెటీగలు వెంటాడి ఆరుగురు యువకులతో పాటు ఇరువురు వృద్ధులను తీవ్రంగా గాయపరిచాయి. చాకచక్యంగా కొందరు యువకులు కొబ్బరి ఆకులతో మంటలు వేసి తేనెటీగల దాడిని అరికట్టారు. అయినప్పటికి మరి కొంతమందిని గాయపరిచాయి. తేనెటీగల దాడిలో గాయపడిన ఎనిమిది మందిని అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యాధికారి కె.ఎన్. శ్రీనివాస్, సిబ్బంది అత్యవసర వైద్యం అందిచారు.

## వెదురుపాకలో సూర్యదేవుని గ్రామోత్సవం



**గోకవరం మే బీ29 ప్రభాత వార్త**
గోకవరం మండలం వెదురుపాక గ్రామంలో సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో ఉషా పద్మినీ ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో దేవతామూర్తులను స్వహస్తాలతో మోసుకుంటూ అడుగడుగునా స్వామివారికి పసుపు నీళ్లను సమర్పించుకుంటూ గ్రామోత్సవాన్ని విజయవంతంచేశారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా ప్రధాన కార్యదర్శి దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ హిందూధర్మ పరిరక్షణలో భాగంగా హిందువులను సూర్యోపాసన వైపు నడిపిస్తున్నామని దానిలో భాగంగానే ప్రతి గ్రామాన సూర్యదేవుని గ్రామోత్సవాన్నినిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొరిపిల్లి అప్పలస్వామి,మేడపురెడ్డి అక్కినాయుడు,బత్తుల రాంప్రసాద్,పాపారావు,బొడ్డువెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు,వెలుగింటినాగేశ్వరరావు,కొరిపిల్లి శ్రీశైలం, జాగరపు రాఘవ,గొర్రెల దేవుడమ్మ, భూరెడ్డి శేషారత్నం,కర్రీ సీమకొండ తదితరులు పాల్గొన్నారు.

## సత్య దేవుని హుండీ ఆదాయం రూ.కోటీ 90 లక్షలు



**అన్నవరం శంఖవరం మే 29 ప్రభాతవార్త**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయం హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. దేవస్థానం ఆవరణలో ఏప్రిల్ 23 నుండి ఈరోజు వరకు హుండీలలో భక్తులు వేసిన ముడుపులను లెక్కించగా 1,90,41,964 రూపాయలు నగదు. 168 గ్రాముల బంగారం 1.075గ్రాముల వెండి. 83అమెరికన్ డాలర్లు. 20 డాలర్లు ఆస్ట్రేలియా 10 డాలర్లు వచ్చేయ్ అని తెలిపారు. మొత్తం 1,90,41, 964సమకూరింది,హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామచంద్ర మోహన్ పర్యవేక్షణలో నిర్వహించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలను చైతన్య పరచాలి ...

### యూనియన్ బ్యాంకు ఎల్ డి ఎం ప్రసాద్..



**ప్రత్తిపాడు మే 29 ప్రభాత వార్త:**
గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా చైతన్య పరచాలని కాకినాడ జిల్లా యూనియన్ బ్యాంక్ ఎల్డీఎం ప్రసాద్ తెలిపారు. ప్రత్తిపాడు లో గల ఆర్థిక అక్షరాస్య కేంద్రంను జిల్లా యూనియన్ బ్యాంక్ ఎల్డీఎం ప్రసాద్ బుధవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా బ్యాంకుల ద్వారా లభించే వివిధ రకాల సేవలను ప్రతి ఒకరికి తెలియజేసి వారిని చైతన్య పరచాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత సైబర్ నేరాలకు మోసపోకుండా బ్యాంకింగ్ రంగంపై అవగాహన కలిగి ఉండాలని , మీ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని అనగా ఓటిపి, పిన్ నెంబర్స్ ను మొదలైనవి ఇతరు ఏ వ్యక్తులతో తెలియపరచకుండా గోప్యత పాటించాలి అని, బ్యాంకులలో అందించే సేవింగ్ పథకాలను,రుణ పథకాలను, బీమా పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఎఫ్ ఎల్ సి సి పి ఏ రెడ్డి, సి ఎఫ్ ఎల్ వై వెంకట్రావు,సి హెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యానంలో పుదుచ్చేరి డిప్యూటీ సీఈఓ తిల్లైవేలు పర్యటన

## కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలన...



**యానం మే 29, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి డిప్యూటీ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ తిల్లైవేలు బుధవారం యానాంలో పర్యటించారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి పార్లమెంటరీ నియోజకవర్గంలో భాగమైన కేంద్రపాలితప్రాంతం యానాం నియోజకవర్గ ఓట్లు కౌటింగ్ ప్రక్రియ వచ్చేనెల 4న జరుగునున్న దృష్ట్యా ఆయన ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు వచ్చారు. స్థానిక ఎస్ ఆర్కె ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్రూమ్, కౌటింగ్ హాలును అక్కడ ఏర్పాటుచేసిన సౌకర్యాలు, చుట్టూ ఫెన్సింగ్, లెక్కింపుకు ఏర్పాటుచేసిన టేబుల్స్ తదితరమైన వాటిని పరిశీలించారు. అనంతరం పరిపాలన అధికారి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈవో తిల్లైవేలు మాట్లాడుతూ పుదుచ్చేరి, కారేకాల్, మాహే, యానం ప్రాంతాలలో కౌంటింగ్ ఏర్పాట్లు పర్యవేక్షణలో భాగంగా యానం పర్యటించారు. వివిప్యాట్లు లెక్కింపు విధానం గూర్చి వివరించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు పుదుచ్చేరిలో ప్రధాన ఎన్నికల కార్యాలయానికి సంబంధిత ఓట్ల వివరాలను తెలియజేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే కౌటింగ్ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ శిక్షణను పూర్తిచేశారన్నారు. కౌంటింగ్ సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. కౌటింగ్ సెంటర్లో ప్రవేశించేవారిని తనిఖీ చేయుటకు మూడు అంచల భద్రతను ఏర్పాటు చేశారు. లోకల్ పోలీస్ , ఇండియన్ రిజర్వ్ బెటాలియన్, సిఆర్పిఎఫ్ లు పూర్తిస్థాయిలో తనఖీచేసే లోపలకు పంపుతారన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపుకు పగడ్బాందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌటింగ్ ప్రక్రియ నేపధ్యంలో చేపట్టాల్సిన చర్యలు గూర్చి ఇప్పటికే అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి, ఎస్పీ రాజశేఖరన్, డిప్యూటీ తాసిల్దార్లు దండయపాణి, వెంకటేశ్వరరావు, తిరుకోటి అర్జున్ తదితరులు వివిధశాఖల అధికారులు పాల్గోన్నారు.

## శ్రీ బాల బాలాజీ స్వామివారి ఆదాయం రూ.32.78 లక్షలు



**మామిడికుదురు.మే29. ప్రభాతవార్త.**
డా.బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారి హుండీల ఆదాయాన్ని అమలాపురం జిల్లా దేవదాయ సహాయ కమిషనర్ దూనబోయిన నాగ మల్లీశ్వరరావు పర్యవేక్షణలో తెరచి లెక్కించగా 62 రోజులకు గాను రూ.31,46,808 లు,అన్నదానం హుండీ ద్వారా రూ.1,31,740 లు, వెరశి మొత్తం ఆదాయం రూ.32,78,548 లు వచ్చినట్టు దేవస్థానం కార్యనిర్వాహణాధికారిణి గ్రంధి మాధవి తెలిపారు. దీనితో పాటు బంగారం 32 గ్రాములు,వెండి 140 గ్రాములు సమకూరినట్టు ఏ.సి. పేర్కొన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది, సేవా సంఘం సభ్యులు, నాయిబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలతోనే ఆత్మసంతృప్తి

### జనసేన నేత శ్రీనివాస్



**శంకవరం మే 29 ప్రభాతవార్త**
సామాజిక సేవలతోనే ఆత్మసంతృప్తి లభిస్తుందని జనసేన నేత జ్యోతిల శ్రీనివాసరావు పేర్కొన్నారు రిఫరల్ హాస్పిటల్ సముహం నందు రోగులకు రొట్టెలు, పండ్లులు జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు పంపిణీ చేశారు సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు జన్మదినోత్సవ సందర్భంగా కత్తిపూడి రిఫరల్ హాస్పిటల్ సమూహం నందు వైద్యసేవలు పొందుతున్న 75 మంది రోగులకు డా,,వజ్రాణి,డా,,యస్ యస్ రాజీవ్ కుమార్,ఆర్ కేశవరావు, ఎన్ ప్రసాద్ సమక్షంలో రొట్టెలు,పండ్లులు పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ జన్మదినోత్సవం రోజు ఇటువంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉన్నాదని ప్రతి ఒక్కరు జన్మదినోత్సవం కార్యక్రమాలలో సామాజికసేవ కార్యక్రమాలు రూపొందించుకొని మన చుట్టు ఉన్నావారికి తగు సహాయసహకారాలు అందించే కార్యక్రమాలను చేయాలని అక్కడకి ఇచ్చేసిన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ఆర్ ప్రవీణ్ దాసు,కె తాతారావు,శంఖవరం మండల జనసేన నాయకులు మేకల కృష్ణ,కీర్తి కుమార్, మేడిబోయిన సత్యనారాయణ, మొగిలి శ్రీను,జ్యోతుల పెద్దశివ,బండి శివ,జ్యోతుల గోపి,కీర్తి చిన్నా,సఖినాల రాంబాబు,జీలకర్ర బాను,నేమాల కన్నయ్య,కొలా నాని,విప్పర్తి సమర్పణరావు, పెదపాటి అప్పలస్వామి,విప్పర్తి శ్రీను,పెదపాటి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిఎంపీలకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు



**జగ్గంపేట/గండేపల్లి మే 29 (ప్రభాతవార్త):**
కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) జగ్గంపేట,గండేపల్లి మండలాల ఆధ్వర్యంలో స్థానిక షాదీఖానా లో బుధవారం మండల అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ బాషా అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాజమండ్రి డెల్టా హాస్పిటల్ కు చెందిన ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ బీఎస్వీ రాఘవ హాజరై మాట్లాడుతూ గుండెకు సంబంధించిన రుగ్మతలను ఎలా గుర్తించాలో,ఏవిధమైన ప్రాధమిక వైద్యం అందించాలో తెలిపారు,ఎవరికైనా గుండెల్లో మంట నొప్పి వస్తే వెంటనే సంబందిత వైద్య నిపుణుల వద్దకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జగతా బాబ్జీ, కోశాధికారి ఏ రమణ,గౌరవ అధ్యక్షులు టీఎన్ మూర్తి,,రాఘవ,నాగరాజు,డీఆర్ఎస్ శ్రీనివాస్, పి కుమార్,దొడ్డి సుబ్బారావు లతో పాటు సభ్యులు హాజరయ్యారు. అనంతరం డాక్టర్ రాఘవను సభ్యులు ఘనంగా సత్కరించారు.

## కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ వేడుక



**శంఖవరం మే 29 ప్రభాతవార్త**
కలియుగ ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. శంకవరం గ్రామంలో వేంచేసి ఉన్న ఆలయ ఆవరణలో సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల ఉంచి పిఠాపురం కుంతి మాధవ స్వామి దేవస్థానం యజ్ఞకులు శ్రీ చక్రవర్తుల వెంకట మాధవ గోపాల కృష్ణమాచార్యులు పండిత బృందం కళ్యాణ వేడుక నిర్వహించారు . కళ్యాణ మహోత్సవంలో భాగంగా తెల్లవారుజామున స్వామివారికి పంచామృత అభిషేకం రజిత భరణ అలంకారం రజిత పుష్పాలతో అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. సాయంత్రం కళ్యాణ మహోత్సవం లో భాగంగా విగ్నేశ్వర పూజ పుణ్యా వచనం దీక్షాధారణ దజారోహణ. కన్యాదానం సుముహూర్తం తలంబ్రాలు వంటి కార్యక్రమాలను కేలంగి జనార్ధన్ సుజాత సుభద్ర యతిమాని కిషోర్ శ్రీ కన్య, దంపతుల చే పూజా కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. లోక శాంతి నిమిత్తం స్వామి అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రాల అర్థం పరమార్థం భక్తులు తెలియజేశారు. కళ్యాణం అనంతరం ప్రసాదం తలంబ్రాలను భక్తులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పర్వత వెంకటలక్ష్మి కృష్ణ, అశోక్, గంగ అధిక సంఖ్యలోభక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.


**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No.O.A. 246/2024**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

**Between:**
State Bank of India, Stressed Assets Recovery Branch , Administrative Unit, Siripuram, Visakhapatnam. Represented by its Chief Manager ...Applicant

**And:**
1. Smt. Puchhala Sandhya Rani, 2. Sri Puchhala Siva Soma Raju ... Defendants

**Address of Defendants:**
1. **Smt. Putchala Sandya Rani,** W/o. Siva Soma Raju, Door No.1-153/6, Devangula Street, Katheru, Rajahmundry, East Godavari District - 533105. Andhra Pradesh.
2. **Sri Putchala Siva Soma Raju,** S/o. Lakshmana Rao, Door No.1-153/6, Devangula Street, Katheru, Rajahmundry, East Godavari District - 533105. Andhra Pradesh.

**SUMMONS SERVECED BY WAY OF PAPER PUBLICATION BY THE APPLICANT BANK**

WHEREAS, **OA 246/2024** was listed before Honourable Presiding Officer/ Registrar on **04/06/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.52,02,910.94 Ps** (O.A. will be handed over to the Defendant at the time of appearance before the DRT).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are strained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appeal before Presiding Officer/Registrar on **04-06-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 28th May, 2024**
**Sd/- Signature of the Officer**
**Authorised to issue summons**


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# వేలమంది చిన్నారులను కాపాడుతూ..

**ఒంట్లో ఏదైనా ఇబ్బంది తలెత్తితే పెద్దవాళ్లైతే నోటితో చెబుతారు. మరి పసివాళ్లు? కనిపెట్టడం ఏమాత్రం ఆలస్యమైనా ఆ పసిప్రాణాలు గాల్లో కలిసిపోవాలిసనందే! తగినన్ని సదుపాయాల్లేని మారుమూల ప్రాంతాల్లో ఈ పరిస్థితి ప్రత్యూష పారెడ్డిని కదిలించింది. దానికి కనుక్కున్న పరిష్కారం వేలమంది చిన్నారులను కాపాడుతోంది. ఇంజినీరైన తనకి ఇదెలా సాధ్యమైందో తెలుసుకుందాం..**

మాది హైదరాబాద్. నాన్న శ్యామ్‌సుందర్‌రెడ్డి, అమ్మ అరుణ ఇద్దరూ వైద్యులే. నేను ప్రతిదీ సృజనాత్మకంగా ఆలోచిస్తా. అందుకే ఇంజినీరింగ్ అయ్యాక కాస్త భిన్నంగా ఉండాలని పిజిలో ఇండస్ట్రియల్ డిజైనింగ్ ఎంచుకున్నా. అప్పటివరకూ డిజైనింగ్ అంటే స్కెచింగ్, ఆర్ట్ వర్క్ అనుకున్నా. కానీ ఎన్ఐడి, అహ్మదాబాద్‌లో చేరాక మెరుగులు దిద్దడం కాదు, వినియోగదారుడి అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తిని రూపొందించడమని అర్థమైంది. అందుకే ప్రొడక్ట్ డిజైనింగ్‌లో యూజర్ రిసెర్చ్‌ని ఎంచుకున్నా. మా ప్రొఫెసర్ ఆరోగ్యశాఖపై పరిశోధన చేసేవారు. అమ్మానాన్నలు డాక్టర్లు అవ్వడం వల్లేమో నాకూ ఆసక్తి కలిగింది. అలా ఆయన ఆధ్వర్యంలో గర్భిణులకు అందించే సర్వీసులపై పరిశోధన చేశా. ప్రొడక్ట్ అంటే చేత్తో పట్టుకునేదే కాదు, సాఫ్ట్‌వేర్‌వీ వస్తాయి. గుజరాత్ ప్రభుత్వంతో కలిసి కొన్ని ప్రాజెక్టులూ చేశా. వైద్యరంగానికి మంచి ప్రొడక్ట్ అందిస్తే అది ఎంతమందిపై ప్రభావం చూపుతుందో అప్పుడే తెలిసొచ్చింది.

**సహాధ్యాయితో కలిసి..** చదవయ్యాక కార్పొరేట్ ఉద్యోగంలో చేరినా నా ఆలోచనలన్నీ వైద్యశాఖ చుట్టూనే తిరిగేవి. అందుకే ఐఐటి హైదరాబాద్ సెంటర్ ఫర్ హెల్త్‌కేర్ అంత్రప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్‌కి దరఖాస్తు చేసుకున్నా. ఒక ఆలోచన స్టార్టప్‌గా రూపుదిద్దుకోవడంలో సాయం చేస్తుందీ ప్రోగ్రామ్. ఇందులో భాగంగా 9 నెలలు ఆసుపత్రుల్లోనే గడిపాం. అప్పుడే గ్రామీణ ప్రాంతాల్లో నవజాత శిశువుల ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. మంచి వైద్యులున్నా అరకొర సౌకర్యాలు, సకాలంలో గమనించకపోవడం వల్ల లక్షల్లో చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరు దీర్ఘకాల అనారోగ్యాల బారిన పడుతున్నారు. దీనికి పరిష్కారంగా ఏదైనా ప్రయత్నిస్తే బాగుండనుకున్నా. నా సహాధ్యాయి మనోజ్ శంకర్‌దీ ఇదే ఆలోచన. తనూ ఇంజినీరే. ఇద్దరం పరిశోధన చేసి, 2017లో నీమోకేర్ ప్రారంభించాం. తక్కువ ఖర్చుతో, సులువుగా ఉపయోగించేలా.. పాపాయి ఎక్క దున్నా తన ఆరోగ్యపరిస్థితి తెలిసే వీలున్న పరికారాన్ని తయారు చేయాలనుకున్నాం. ఆలోచన కమిటీకి నచ్చింది 'గేట్స్ ఫౌండేషన్', మన ప్రభుత్వాల నుంచి గ్రాంట్లు కూడా అందాయి.

**40.. రకాలు...** వివిధ ఆసుపత్రులతో ఒప్పందం చేసుకొని 'రక్ష' పేరుతో పరికరాన్ని తయారుచేశాం. వైర్లు లేకుండా పాపాయి కాలికి తొడిగే సాక్సు లా ఉంటుందది. నర్సింగ్ స్టేషన్‌లో మానిటర్ ఉంచుతాం. చిన్నారికి ఏదైనా అయితే డివైజ్‌తోపాటు సెంట్రల్ స్టేషన్‌లోనూ శబ్దం రూపంలో అలర్ట్ వస్తుంది. వైద్యుల ఫోన్‌కీ సమాచారం అందుతుంది. దాంతో వాళ్లు అందుబాటులో లేకపోయినా ఏం చేయాలన్నది చెబుతారు. అది జాతీయంగానే కాదు అంతర్జాతీయ గుర్తింపునీ పొందింది. భారత్, యూఎస్‌ల నుంచీ పేటెంట్లూ తీసుకున్నాం. కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ కింద ఎన్నో సంస్థలు మా ఉత్పత్తులను గ్రామీణ ఆసుపత్రులకు అందించాయి. అయిదేళ్ల క్లినికల్ ట్రయల్స్ తర్వాత మార్కెట్‌లోకీ విడుదల చేస్తున్నాం. ఈ క్రమంలో ఎన్నో సవాళ్లు దాటుకొచ్చాం. ఆలోచన చెప్పినప్పుడు వైద్యులూ అసాధ్యమన్నారు. పెద్ద పరికరాల పనితనమంతా చిన్న డివైజ్‌తో అందిస్తామటే సందేహం మామూలే. అయినా పట్టుదలగా ప్రయత్నించాం. ఇందుకోసం 40 ప్రోటోటైప్స్ తయారు చేశాం. విజయవంత మయ్యాక 20వేల మంది చిన్నారులకు అందించాం కూడా. అసాధ్యమన్నవారే ఇప్పుడు శభాష్ అంటోంటే సాధించా మనిపిస్తోంది. అవార్డులూ వరించాయి. తాజాగా షార్క్‌ట్యాంక్ నుంచి రూ.కోటి పెట్టుబడి వచ్చింది. విదేశాలకూ అందించే ప్రయత్నాల్లో ఉన్నాం. నీమోకేర్‌కి నేను సిఇఒతోపాటు డిజైనింగ్ హెడ్‌ని కూడా. 25 మంది ఉద్యోగులున్నారు. సంస్థను విస్తరించే పనిలోనూ ఉన్నాం. మావారు డాక్టర్. రక్ష తయారీలో ఉన్నప్పుడు నేను గర్భిణిని. చాలామంది ఈ సమయంలో అవసరమా అన్నారు. కానీ నేను చేయగలనని నమ్మా. మిమల్ని మీరు నమ్మండి. ఇల్లైనా, ఆఫీసైనా అన్ని బాధ్యతలూ మీదేసుకోకుండా అవసరమైతే సాయం తీసుకోండి. అప్పుడు ఏదైనా సాధ్యమే!



# జీవన సూత్రాలు పాటిస్తే..



**యవ్వనంలోలా ఉండాలని ఏ మహిళకు ఉండదు** చెప్పండి. కానీ కొంతమంది ఏళ్లు గడిచినా చిన్న వాళ్లలా కనిపిస్తే.. కొందరినేమో త్వరగా వృద్ధాప్యం పలకరిస్తుంది. ఇది వారి వంశ పారంపర్యమేమో అనుకుంటాం. కానీ కొన్ని జీవన సూత్రాలు పాటిస్తే ఎవరైనా వయసును తగ్గించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేంటంటే..

**చన్నీటి స్నానం :** సీజన్ ఏదైనా చల్లటి నీళ్లతో స్నానం చేస్తే వచ్చే లాభాలు అనేకం. ఇది మెటబాలిజాన్ని పెంచటమే కాదు. రక్త ప్రసరణనూ వృద్ధి చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

**ఉపవాసం..** కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఉపవాసం ఉంటూనే ఉంటాం. వారంలో ఒక రోజు తప్పనిసరి చేసుకోండి. జీర్ణవ్యవస్థకు ఇలా అప్పుడప్పుడే విశ్రాంతినిస్తే.. చర్మంలో కొత్త కణాల వృద్ధి జరుగుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలూ త్వరగా ఏర్పడవు. అలానే మైండ్‌ఫుల్ ఈటింగ్.. అంటే తినే ప్రతి ముద్దనీ ఆస్వాదిస్తూ తినాలట.ఇదీ మనల్ని నిత్య యవ్వనంగా ఉంచుతుంది.

**కళలతో..** మీకు డ్యాన్స్ చేసే అలవాటు ఉందా లేదా సంగీత వాద్యాలేమైనా వాయించగలరా? లేదంటే నేర్చుకోండి. ఎందుకంటే క్రమం తప్పకుండా నాట్యం చేసేవాళ్లు శారీరకంగానే కాదు..మానసికంగానూ ఫిట్‌గా తయారవుతారు. ఇక సంగీతంలో ప్రవేశం ఉంటే.. కాగ్నిటివ్ సామర్థ్యం పెరిగి, కొత్త ఆలోచనలకీ ఆస్కారం ఉంటుంది.

**కృతజ్ఞతలు చెప్పండి..** ఈ తీరు ఆశావహ దృక్పథాన్ని ఏర్పరుస్తుంది. ఉత్సాహంగా ఉరకలు వేసే మనసు యవ్వనానికి ప్రతీకే కదా! పోనీ ఒత్తిడి లేకపోయినా ఆ ప్రభావం శరీరం మీద సానుకూల ప్రభావం చూపుతుంది. ఇదీ మేలు చేసేదే! అందుకే ఎప్పుడూ నవ్వుతూ ఉండండి. కొత్త పరిచయాలు ఏర్పరచుకోండి. నలుగురితోనూ మంచి బంధాలు వారి ఆయుష్షు పెరగటమే కాదు. వృద్ధాప్యమూ త్వరగా దరిచేరదట.








# హెయిర్ బ్యాండ్‌లా పాపిడి బిళ్ల..

పాపిడి ఈసారి మెట్‌గాలాలో మన వాళ్ల హవా ఎక్కువే ! సంప్రదాయ మాంగ్ టిక్కాకి కాస్త ఆధునిక టచ్ ఇచ్చి రూపొందించిందే ఈ హెయిర్ బ్యాండ్ అందుకే మన అమ్మాయిలకీ తెగ నచ్చేసింది. పూర్వం పెళ్లికూతురంటే పాపిడిబిళ్ల లేదా మాంగ్ టిక్కా తప్పనిసరి. ఇది నుదుటి మీది ఆజ్ఞా చక్రాన్ని కప్పుతూ.. భావోద్వేగాలను అదుపు చేయడంతోపాటు కొత్త జీవితంలో ముందుకు సాగిపోయే ధైర్యాన్ని అందిస్తుందని నమ్మేవారు. నవవధువు సౌభాగ్యానికి ఏ దిష్టీ తగలద్దననది మరో ఉద్దేశం. కానీ ఆ తరవాత వయసపుతో సంబంధం లేకుండా అందరమ్మాయిల తప్పనిసరి అలంకరణలో భాగమైంది. ఇంత చరినరత ఉనన‌న ఈ నగ అలాగే ఆగిపోలేదు. కాలానికి తగ్గట్టుగా మార్పులు చేసుకుంటూ వచ్చింది. అందులో భాగమే తాజా అమ్మాయిలు ముద్దుగా పిలుచుకునే ఈ హెయిర్ బ్యాండ్ మాంగ్ టిక్కీలు తల మీద నుంచి చెవుల వెనక్కి వచేనచలా పట్టీ..దాన్ని అంటిపెట్టుకుని ఉండే పాపిడిబిళ్ల. వీటిల్లోనూ 'బోరా', 'మార్సులా', 'శీష్‌పట్టీ' అంటూ రకాలున్నాయి. రాళ్లు, జెమ్స్, ముత్యాలు,కుందన్లను జోడించుకుని భిన్న వరుసల్లోనూ దొరుకుతున్నాయి. అయితే ఇవి సంప్రదాయ వేడుకలకే అనుకుంటే పొరపాటే. లాంగ్ ఫ్రాక్, స్టైలిష్ లెహెంగా, స్కర్ట్ వంటి ఆధునిక వస్త్రశ్రేణికీ వీటిని జత చేస్తున్నారు. మెస్సీ బ్రెయిడ్ పోనీ, హెయిర్ లీవ్.. హెయిర్ స్టైల్ ఏదైనా చక్కగా అమరిపోతుంది కూడా. అసలేఈ తరం వేగానికి పెట్టింది పేరు. నెమ్మదిగా చెయిన్లను అమర్చడం.. ఈలోగా జుట్టు చెదరకుండా చూసుకోవడమంటే ఎంత ఓపిక కావాలి? ఆ ఇబ్బందీ లేకుండా హెడ్ బ్యాండ్‌లకే వీటిని అమర్చేస్తున్నారు. అంటే హెయిర్ స్టైల్ చేసుకున్నాక చివర్లో దీన్ని అమర్చుకుని వెళ్లడమే! ఇన్ని వేరియేషన్లు ఉన్నాయి. కాబట్టే.. ప్రపంచ ఫ్యాషనిస్టులే కాదు మన అమ్మాయిలూ మనసు పారేసుకుంటున్నారు. ఆ జాబితాలో మీరూ ఉన్నారా మరి.









# అటుకుల కేక్



**కావల్సినవి :...** మైదా పిండి - 3 కప్పులు, అటుకులు-ఒకటిన్నర కప్పులు (నానబెట్టి గుజ్జులా చేసుకోవాలి. అరటిపండు - 2 (ముక్కలు చేసుకోవాలి), పంచదార - 2 కప్పులు పీనట్ బటర్, బటర్ - పావు కప్పు చొప్పున, బేకింగ్ సోడా-2 టీ స్పూన్లు, పాలు- 2 కప్పులు వెనిలా ఎసెన్స్ - అర టీ స్పూన్ .

**తయారీ విధాన మిలా...**

ముందుగా మిక్సీ బౌల్లో పంచదార వేసుకుని పొడి చేసుకుని, అందులో బటర్, పీనట్,అరటిపండు ముక్కలు వేసుకుని మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఒక బౌల్లోకి ఆ మిశ్రమాన్ని తీసుకుని.. అందులో బేకింగ్ సోడా, పాలు, మైదాపిండి, అటుకుల పేస్ట్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా కలపుకోవాలి. అనంతరం నచ్చిన షేప్‌లో కేక్ మేకర్ తీసుకుని.. అందులో ఈ మిశ్రమం వేసుకుని సుమారు 45 నిమిషాల పాటు ఓవెన్ బేక్ చేసుకోవాలి. ఆ కేక్‌ని కాస్త చల్లారనిచ్చి.. నచ్చిన విధంగా క్రీమ్, ఫ్రూట్స్‌తో డెకరేట్ చేసుకుని,కట్ చేసుకుని చేసుకుంటే సరిపోతుంది.

**బ్రేక్ ఫాస్ట్‌లో పండ్లు పచ్చి కూరగాయలు ఆహారంగా తీసుకోండి. ఇవి ఆకలి మితంగా వుండటానికి జ్ఞాపకశక్తికి చక్కని శరీరాకృతికి మంచి ఛాయ రావడానికి తోడ్పడుతుంది.**

## చెలి చిట్కా

# దొంగగా ముద్ర వేయకండి..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: మా అమ్మాయి 13 ఏళ్లకే అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నది. ఇంట్లో దొంగతనాలు చేయడం నేర్చుకున్నది. తప్పులు చేయడంలో ఉన్న తెలివితేటలను చదువులో ప్రదర్శించలేకపోతున్నది. ఒక కూతురని అల్లారు ముద్దుగా పెంచుతుంటే అక్కరకు రాకుండా పోతోంది.కొట్టి తిట్టి భయపెట్టినా దారికి రావడం లేదు. కుక్కతోక వంకర అన్నట్టు ఎన్ని విధాల చెప్పినా ఆమెను మార్చలేకపోతున్నాము. ఆమెను ఉన్నత స్థితికి తీసుకు రావాలన్న ఉద్దేశ్యంతో చాలా పేరున్న స్కూల్‌లో చదివిస్తున్నాము. ఇప్పుడు ఎనిమిది పాసై తొమ్మిదవ తరగతికి వెళుతున్నది. మా కుటుంబంలో ఎవరికీ లేని అలవాట్లు ఆమెకు ఎలా అబ్బాయో అర్థం కావడం లేదు. పేరున్న పాఠశాలలో చదివినా మంచి ప్రవర్తన అలవాటుకాలేదు. అప్పుడ ప్పుడు స్కూల్ ఎగ్గొట్టి దానికి తలనొప్పి, కడుపునొప్పి అంటూ సాకులు చెపుతుంది. ఇంట్లో అప్పుడప్పుడూ డబ్బు దొంగలించి స్నేహితులతో కలిసి ఐస్‌క్రీమ్, ఇతర తినుబండారాలు కొని తింటుంది. అడిగితే దేవుని మీద ప్రమాణం చేసి అబద్దాలు చెపుతున్నది. చిన్నతనంలోనే దొంగతనాలు చేస్తున్న ఆమె పెద్దయితే ఏమౌతుందో అన్న భయంకలుగుతోంది. ఆమెను సంస్కరించే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, చిత్తూరు**



జవాబు : అమ్మా బాల్యంలో తెలిసో తెలియకో పిల్లలు తప్పులు చేయడం సహజం అంతమాత్రాన వారిని దొంగలుగా ముద్ర వేయడం తగదు. శ్రీకృష్ణుడు చిన్నతనంలో వెన్నముద్దలు దొంగతనం చేశారు. ఆయన చెప్పిన భగవద్గీత తరతరాలుగా ఆలకించి ఆచరిస్తున్నారు. మహాత్మాగాంధీ కూడా బాల్యంలో చిన్నచిన్న దొంగతనాలు చేశారు. అలాగే కొందరు పిల్లలు బాగ్యంలో తన కోర్కెలు తీర్చుకోవడానికి లేదా స్నేహితులను సంతృప్తి పరచడానికి ఇంట్లో చిన్న చిన్న దొంగతనాలు చేస్తుంటారు. వారు కోరింది కాదన్నప్పుడు, అడిగింది ఇవ్వనప్పుడు ఇలాంటి పనులు చేస్తుం టారు. అవి బయటపడినప్పుడు ఆత్మరక్షణ కోసం అబద్దాలు చెపుతుంటారు. స్కూల్లో టీచర్లు చెప్పిన పాఠాలు చదవలేనప్పుడు లేదా ఇతర సమస్యలను ఎదుర్కోవలసి వచ్చినప్పుడు తలనొప్పి కడుపునొప్పి లాంటివి సాకుగా చూపుతుంటారు. కొందరికి నిజంగానే అలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి దీనిపై తీవ్రంగా స్పందించడం మాని సున్నితంగా మాట్లాడి, ప్రేమగా చెపితేమార్పు వస్తుంది. వీలైతే మానసిక నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ చేయించండి మార్పు వస్తుంది.

వ్యథ

# ఇంట్లోనే పిండిమర!



పాత తరం పిండిమరకి కొత్తతరం ఎలక్ట్రిక్ టచ్ ఇస్తే ఎలా ఉంటుందీ అనుకున్నారేమో తయారీదారులు ఇదిగో ఇక్కడున్న వుడ్ అండ్ గ్రానైట్ స్టోన్ ఎలక్ట్రిక్ గ్రైన్ మిల్‌ని తీసుకొచ్చారు. దీంతో పప్పులూ, ధాన్యాలూ ఇంట్లోనే పిండి పట్టుకోవచ్చు. మామూలు మిక్సర్, గ్రైండరు అయితే ధాన్యాలూ, పప్పులూ ఆడించి పిండి చేసుకోవడానికి వీలుగా ఉండవు. కానీ ఇంటి అవసరాల కోసమే తయారు చేసిన ఈ ఎలక్ట్రిక్ మిల్‌లో మాత్రం బయట మిల్లులో పట్టించినట్టే పిండి వస్తుంది. ఎన్నిరకాల మిక్సీలు వచ్చినా కొందరు సంప్రదాయ పద్ధతుల్లో పట్టిన పిండే రుచిగా ఉంటుందంటారు. అలాంటి వారికి ఈ హోమ్ మిల్ మెషీన్ మంచి చాయిస్.. బయటికి వెళ్లే పని లేకుండా ఇంట్లోనే పిండిని పట్టుకోవచ్చు.

# ద్వారకలో తిలక్ మహాశయుడు



ఆధ్యాత్మికం



**లోకమాన్యుడు** 'స్వాతంత్ర్యము నా జన్మ హక్కు' అని గర్జించాడు. గర్జించుటే కాదు, అనేక యోగులను కూడా ధరించాడు ఆ విషయంలో. తిలక్ వస్తున్నాడు అన్నారు సాయి ద్వారకామాయిలో కూర్చుని. అందరూ వామన్ మహారాజ్ తిలక్ అనబడే యోగి వస్తున్నాడని అనుకున్నారు. ఆ రోజు మే 19, 1917. బాలగంగాధర తిలక్ రావటాన్ని చూచి అందరు అవాక్కయ్యారు. ఈ విషయాన్ని శ్రీ సాయి చరిత్ర రచయిత గ్రంథస్తం చేయలేదు. గ్రంథస్తం చేసిన వారిఓ ఒకరు కపర్దే వివరాలు ఇలా ఉన్నాయి. మేము సంగమనేరులో పెద్ద లాయరైన పంత్‌గారి ఇంటినుండి షిరిడికా 10 గంటలకు చేరి దీక్షిత్ వాడాలో బస చేసాము. అప్పటికే అక్కడ బాపూ సాహెబ్ బూటీ, నారాయణ రావు పండిట్ ఉన్నారు. నా పాత స్నేహితులు మాధవరావ్ దేశ్‌పాండే, జోగ్, ఇతరులు కూడా కలిసారు. మేము మసీదుకు వెళ్లి సాయి మహరాజ్‌కు వందనములు తెలిపాము. ఆయన అంతగా ఆనందంగా ఉండటం ఇంతకు మునుపెన్నడూ మేము చూడలేదు. మామూలు ప్రకారం ఆయన దక్షిణ అడిగితే మేమంతా సమర్పించాం. సాయి తిలక్‌ను చూస్తూ మనుషులు చెడ్డవారు. నీ ఆలోచనలు గుప్తంగా ఉంచు అన్నారు. నేను నమస్కరించాను. ఆయన నా నుండి కొన్ని రూపాయలు తీసుకున్నారు. కేల్కర్, అక్కడ ఉన్న వారు కూడా దక్షిణ సమర్పించారు. మాధవరావు మేమంతా యావలా వెళ్లడానికి బాబాను అనుమతి వేడగా ఈ ఎండలో ఎందుకు వెళదామనుకుంటున్నారు? దోవలో చావటానికా? సాయంత్రం చల్లబడ్డ తరువాత వెళ్లండి శ్యామా! వీళ్లకు భోజనం పెట్టు అన్నారు సాయి. మాధవరావు ఇంట్లో భోజనం చేసి, కాసేపు విశ్రమించి మళ్లీ మసీదుకు వెళ్ళాం. సాయి మహారాజు నిద్రపోతున్నట్లు పడుకున్నారు. భక్తులు తిలక్‌కు చావడి దగ్గర తాంబూలం ఇచ్చారు. మళ్ళీ మేము మసీదుకు వెళ్ళాం. సాయి మహారాజు లేచి కూర్చొని మాకు ఊదీ ప్రసాదాన్ని ప్రసాదించి, మేము వెళ్ళటానికి అనుమతించారు. మేమందరము మోటారు వాహనంలో బయలుదేరి మా స్వస్థలాలకు వెళ్ళాం. సాయిబాబా ఆశీస్సులు సామాన్యులపైనా, కుటుంబాలపైనే కాదు దేశ నాయకుల మీదా వారి ఆశీస్సులుంటాయి.

**- యం.పి.సాయినాథ్**

# ఎంగేజింగ్‌గా 'భజే వాయు వేగం'

ప్రతిష్ఠాత్మక నిర్మాణసంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యువీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా 'భజే వాయు వేగం' ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. హ్యాపీడేస్ ఫేమ్‌రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్‌కుమార్ రాజు.పి.కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న 'భజే వాయువేగం' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది.



- దర్శకుడు ప్రశాంత్ రెడ్డి

రన్ రాజా రన్ సినిమాకు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్ వర్క్ చేశాను. ఆ తర్వాత సాహోకు కంటిన్యూ అయ్యాను. కోవిడ్‌కు ముందు ఈ సబ్జెక్ట్ ఓకే అయ్యింది. 'భజే వాయు వేగం' కథ ప్రకారం ఫస్టాఫ్‌కు ఒక ఫర్‌ఫార్మర్ కావాలి. సెంకడాఫ్‌లో హీరోయిజం ఎలివేట్ కావాలి. అలా చూస్తే కార్తికేయ నాకు బెస్ట్ ఆప్షన్ అనిపించాడు. అతను పర్‌ఫార్మెన్స్ చేస్తాడు. హీరోపర్సనాలిటీ ఉంటుంది. 'భజే వాయు వేగం' సినిమా కొంత డిలే కావడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల ఎడిటింగ్ చేసిన వెర్షన్ ఫుటేజ్ పోయింది. మళ్లీ ఎడిటింగ్ కోసం మూడు నెలల టైమ్ అదనంగా పట్టింది. ట్రైలర్‌లో ఫాదర్ సెంటిమెంట్ అనేది రివీల్ చేశాం. అయితే ఫాదర్ సెంటిమెంట్ అనే కాన్సెప్ట్ ఎప్పుడూ ఓల్డ్ కాదు ట్రైలర్ చివరలో మీ నాన్న కాదు మా నాన్న అని రాహుల్ కార్తికేయ చెప్పడంతో కూడా కథ తెలిసిపోయిందని కొందరు కామెంట్ చేశారు. కథలో హీరోకు బ్రదర్ క్యారెక్టర్ ఉంటుంది. ఇది చాలా కీ రోల్. హీరో తర్వాత హీరోలాంటి క్యారెక్టర్. ఈ పాత్ర ఎవర్ని తీసుకుందామా అని ఆలోచిస్తున్న టైమ్‌లోయూవీ వాళ్లు రాహుల్‌టైసన్ ను సజెస్ట్ చేశారు. ఊరి నుంచి పట్టణానికి మనమంతా ఏదో ఒకటి సాధించాలని వస్తాం. అలా వచ్చిన క్రమంలో ఇక్కడ కొన్ని పోగొట్టుకుంటాం. కొన్ని సంపాదిస్తాం. చివరకు మన గోల్ రీచ్ అయ్యామా లేదా అనేది చూసుకుంటాం. మాది మెదక్ జిల్లా. మా ఊరిలో రాజమౌళి సై షూటింగ్ జరిగింది. ఆ టైమ్ నుంచి నాకు ఇండస్ట్రీకి రావాలనే కోరిక. ఏర్పడింది.

సినిమా సెకండాఫ్‌లో ఛేజింగ్ లా స్క్రీన్ ప్లే ఉంటుంది. సెంకడాఫ్‌లో మీరు ఫోన్ వైపు చూడరనే నమ్మకం ఉంది. అంత గ్రిప్పింగ్‌గా ఉంటుంది. స్పీడ్ లాంటి టైటిల్ మా మూవీకి పెట్టచ్చు. అయితే ఇంగ్లీష్ టైటిల్ ఎందుకని భజేవాయువేగం అని పెట్టాం. డైరెక్టర్ సుజీత్‌కు ఎడిటింగ్ అంటే ఇష్టం. 'భజే వాయు వేగం' సినిమా చూసి నచ్చి మీ టీమ్‌తో ఇంటర్వ్యూ ఇచ్చాడు.

ఈ సినిమా బీజీఎం కోసం స్పెషల్ కేర్ తీసుకున్నా. దాదాపు మూడు నెలలు బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌కోసమే టైమ్ కేటాయించా. కపిల్ అని కొత్త అతను బీజేఎం ఇచ్చాడు. రాధన్ సాంగ్‌చేశాడు. ఆడియెన్స్ రీల్స్ చూసే ట్రెండ్‌లోకి వచ్చారు. ఒక్కక్షణం బోర్ కొట్టినా రీల్ మార్చేస్తారు. ఇలాంటి టైమ్‌లో సినిమా చిన్న గ్యాప్ ఇవ్వకుండా ఆడియెన్స్ ఎంగేజ్ చేయాలనేది ఆలోచన. భజేవాయు వేగం సినిమాకు అదే ఫాలో అయి రూపొందించాం.

# 'గ్యాంగ్ ఆఫ్ గోదావర్లిని ప్రేక్షకులు ఆదరిస్తారు..

-నందమూరి బాలకృష్ణ

మాస్‌కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహ నిర్మాతలు. కృష్ణచైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహాశెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. 'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ముందుగా నాకు జన్మనిచ్చి, మీ అందరి గుండెల్లో ఆయన ప్రతిరూపంగా నిలిపినందుకు, దైవాంశ సంభూతుడు, విశ్వానికే నటవిశ్వరూపం ఎలా ఉంటుందో చూపించిన కారణజన్ముడు, నా తండ్రి, నా గురువు, నా దైవం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, కళాప్రపూర్ణ శ్రీ నందమూరి తారక రామారావు. ఆయన 101వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాను. ఎన్ని సినిమాలు చేసినా కూడా ఇప్పటికీ ఒక సినిమాలో డైలాగ్ చెప్పాలంటే టెన్షన్ పడతాను. అదే కాపాడుతుంది అనుకుంటా. సినిమా అంటే అంత ఫ్యాషన్. ఈ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నిర్మాతలు నాగవంశీకి, సాయికి ఆల్‌దిబెస్ట్. నాన్నగారి 101వ జయంతి సందర్భంగా ఈ సినిమా వేడుక జరగడం సంతోషంగా ఉంది. మనకి సంక్రాంతి, ఉగాది ఎలాగో, ప్రతి సంవత్సరం మే 28న కులాలకు, మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ రామారావు జయంతి. అలాంటి రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. మాస్‌కా దాస్ విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, 'ముందుగా నందమూరి బాలకృష్ణకి ధన్యవాదాలు. మీ అందరికీ ఒక ఇన్సిడెంట్ చెబుతాను. నేను ఈ సినిమాకి ఫైట్ ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు లారీ మీద నుంచి కిందికి పడిపోయా, మోకాలికి దెబ్బ తగిలింది. ఆల్మోస్ట్ మోకాలుచిప్ప విరిగిపోయింది. రెండేళ్లు మంచానికి పరిమితం అవుతాను అనుకున్నాను. అయితే దేవుడి దయవల్ల ఏమీ జరగలేదు.



కథానాయిక అంజలి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బాలకృష్ణ చాలా రోజుల తర్వాత మిమ్మల్ని చూడడం చాలా సంతోషంగా ఉంది. ఈ వేడుకకు వచ్చినందుకు థ్యాంక్యూ సోమచ్ సార్. బాలకృష్ణతో డిక్టేటర్‌లో కలిసి చేస్తున్నప్పుడు నాకు ఆయనతో కలిసి పని చేయటమే టెన్షన్‌గా అనిపించింది. కానీ ఆయన ఎంతో స్వీట్ పర్సన్. అలాంటి పెద్ద స్టార్‌తో పనిచేస్తున్నప్పుడు నాకు కంఫర్ట్ అనిపించిందంటే. అది కేవలం ఆయనతో కలిసి పనిచేయడం వల్లే. నేను ఇప్పటికీ అది గుర్తుపెట్టుకుంటాను. కథానాయిక నేహాశెట్టి మాట్లా డుతూ, 'అందరికీ నమస్కారం. జై బాలయ్య. బాలకృష్ణ ఎప్పుడూ యువప్రతిభను ప్రోత్సహిస్తూ ఉంటారు. ఈ రోజు మా 'గాంగ్స్ ఆఫ్ గోదావరి' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి వచ్చినందుకు బాలకృష్ణకు కృతజ్ఞతలు. ఈవేడుకకు వచ్చిన రాధిక ఫ్యాన్స్‌కి, మాస్ కా దాస్ ఫ్యాన్స్‌కి, మరీ ముఖ్యంగా బాలకృష్ణ ఫ్యాన్స్‌కి ధన్యవాదాలు. సితార అనేది నా హోమ్‌ప్రొడక్షన్. నాకు మరో ఇల్లులాంటిది. నన్ను ఎంతో బాగా చూసుకున్నారు. నన్ను నమ్మి 'రాధిక, బుజ్జి లాంటి అద్భుతమైన పాత్రలలో నటించే అవకాశమిచ్చిన నాగవంశీకి ఎప్పటికీ రుణ పడి వుంటాను. దర్శకుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన నందమూరి బాలకృష్ణకి హృదయపూర్వక ధన్యవాదాలు. కారణ జన్ములు ఎప్పుడూ మన వెన్నంటి ఉండి నడిపిస్తారని పెద్దవారు చెబుతుం టారు. సరిగ్గా సంవత్సరం క్రితం మే 28న 'జోహార్ ఎన్టీర్' అనే ఫస్ట్ పోస్టర్‌తో 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మొదలైంది. ఈ వేడుక అభిమానులు ఆనందోత్సాహాల నడుమ ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది.


హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించనున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బుమంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరే భైరవకోన వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్‌దండా, బాలాజీగుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. హై-వోల్టేజ్ ఫైట్ స్వీక్వెన్స్‌సోని ఈ అద్భుతమైన ఫస్ట్‌లుక్ పోస్టర్, బచ్చులమల్లి ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అని సూచిస్తుంది. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన అమృతఅయ్యార్ కథానాయికగా నటిస్తోంది. రోహిణి, రావురమేష్, అచ్యుత్ కుమార్, బలగంజయరామ్, హరితేజ, ప్రవీణ్‌వైవాహర్ష ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతున్న బచ్చుల మల్లిలో టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సీతా రామం ఫేమ్ విశాల్‌చంద్రశేకర్ సంగీతం అందిస్తుండగా, మనాడు, రంగం, మట్టి కుస్తి చిత్రాలకు పని చేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మకడలి ప్రొడక్షన్ డిజైనర్. కథ, సంభాషణలు సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే విశ్వనేత్ర అందించారు. హీరో ఎమోషనల్ జర్నీ 1990 బ్యాక్ డ్రాప్ సాగే ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని ఆర్‌ఎఫ్‌సిలో జరుగుతోంది.

# 'బచ్చలమల్లి' ఫెరోషియస్ ఫస్ట్‌లుక్



ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. తారాగణం: అల్లరినరేష్, అమ్మత అయ్యర్, రోహిణి, రావురమేష్, అచ్యుత్ కుమార్, బలగంజయరామ్, హరితేజ, ప్రవీణ్, వైవాహర్ష తదితరులు.సాంకేతిక సిబ్బంది : కథ, మాటలు, దర్శకత్వం - సుబ్బుమంగదేవి, నిర్మాతలు- రాజేష్‌దండా, బాలజీగుత్తా, బ్యానర్ : హాస్య మూవీస్, స్క్రీన్ ప్లే : విప్పర్తిమధు, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే : విశ్వనేత్ర, సంగీతం- విశాల్ చంద్ర శేఖర్, డీవోపీ- రిచర్డ్‌ఎమ్.నాథన్, ఎడిటింగ్- చోటా కె. ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ - బ్రహ్మకడలి, పీఆర్వో - వంశీ - శేఖర్ తదితరులు.

# 'గం.. గం.. గణేశా యాక్షన్ కామెడీ మూవీ



- నిర్మాత వంశీ కారుమంచి

ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన 'గం..గం..గణేశా' సినిమాతో నిర్మాతగా టాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు నిర్మాత వంశీ కారుమంచి. హైలైఫ్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్ లో తన స్నేహితుడు కేదార్ సెలగం శెట్టితో కలిసి ఆయన ఈ సినిమాను నిర్మించారు. యాక్షన్ క్రైమ్ కామెడీ మూవీగా దర్శకుడు ఉదయ్ శెట్టి రూపొందించిన 'గం..గం..గణేశా' ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను, నిర్మాతగా తన అనుభవాలను ఇంటర్వ్యూలో తెలిపారు నిర్మాత వంశీ కారుమంచి. మాది గుంటూరు. యూఎస్ వెళ్లి జాబ్స్, బిజినెస్ చేశాం.లాక్ డౌన్‌టైమ్‌లో ఇండియాకు వచ్చాము. లాక్ డౌన్ వల్ల యూఎస్ వెళ్లలేకపోయా. చిన్నప్పటి నుంచి సినిమాలకు వెళ్లడం అలవాటు. బాలకృష్ణ అభిమానిని. అమెరికా వెళ్లాక కూడా అక్కడ మన తెలుగు సినిమాలన్నీ చూసేవాళ్లం. మేము పేపర్స్ విసిరేస్తూ థియేటర్స్‌లో సినిమాను ఎంజాయ్ చేయడం అక్కడి వాళ్లకు కొత్తగా అనిపించేది. యూఎస్‌లో ఇంకొన్నేళ్లు ఉండి ఇండియాకు వచ్చి సెటిల్ అవ్వాలని అనుకున్నాం. అప్పుడు సినిమాలు ప్రొడ్యూస్ చేయాలని ప్లాన్ ఉండేది. అయితే లాక్‌డౌన్‌లో ఇక్కడే ఆగిపోవడం వల్ల ఆనంద్‌తో సినిమా బిగిన్ చేశాం. ఆనంద్, విజయ్ నాకు మంచి మిత్రులు. దర్శకుడు ఉదయ్‌శెట్టి ఈ కథ చెప్పినప్పుడు ఆనంద్‌కు బాగుంటుంది అనిపించింది. అయితే ఆనంద్ ఇలాంటి కథ చేస్తాడా లేదా అనే సందేహం ఉండేది. కథ విన్నాక ఆనంద్ కూడా తనకే కొత్తగా ఉంటుందని భావించి మూవీకి ఓకే చెప్పాడు. ఆనంద్ ఈ సినిమాలో ఫంకీ క్యారెక్టర్‌లో కనిపిస్తాడు. కొంత ఆకతాయిగా, జులాయిగా ఉండే పాత్ర ఇది. గణేష్ విగ్రహం, డబ్బుతో ముడిపడిన యాక్షన్ కామెడీ సినిమా గం గం గణేశా. గం గం గణేశా సినిమా నైజాంలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్, ఏపీ కర్ణాటకలో ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా రిలీజ్ చేస్తున్నాం. 400కు పైగా థియేటర్స్ దొరికాయి. నెంబర్ పరంగా మంచి రిలీజ్ అని భావిస్తున్నాం. అమెజాన్ ప్రైమ్‌తో ఓటీటీ డీల్ చేసుకున్నాం. గం గం గణేశా సినిమా ఆనంద్‌కు కొత్తగా ఉంటుంది. ఆయన బేబీసినిమాతో దీన్ని పోల్చవద్దు. అది లవ్ ఎమోషనల్ మూవీ. ఇది క్రైమ్ కామెడీయాక్షన్ సినిమా. ముఖ్యంగా కామెడీ ఆకట్టుకుంటుంది. క్రైమ్ కామెడీ జానర్‌లో కథలు చెప్పినంత బాగా దర్శకులు తీయలేరు. కానీ గం గం గణేశాను కథ నేరేషన్ కంటే బాగా తెరకెక్కించారు ఉదయ్. కొంత బడ్జెట్ ఎక్కువైంది. అయితే సినిమాలో ఆ క్వాలిటీ తెలుస్తుంటుంది. మా సర్కిల్‌లో సినిమాచూసిన వాళ్లంతా బాగుందని చెప్పారు. ఇతర ఇండస్ట్రీస్‌తో పోల్చితే సినిమా ఇండస్ట్రీ క్లిష్టమైంది. చూసేందుకు చిన్న ఇండ్రస్ట్రీ అయినా లక్షల మంది దీని మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఐటీసెక్టార్‌లో కనీసం 15పర్సెంట్ వర్క్ సినిమాఇండస్ట్రీ నుంచే వస్తోంది. ఏ బిజినెస్ అయినా రిస్క్ చేయా ల్సిందే లైఫ్‌లో రిస్క్‌లేనిదే ఏదీ సాధించలేదు. సినిమా ప్రొడక్షన్‌లోనూ రిస్క్ ఉంది. ఇతర ఇండస్ట్రీస్‌తో పోల్చితే సినిమా ఇండస్ట్రీ క్లిష్టమైంది. చూసేందుకు చిన్న ఇండస్ట్రీ అయినా లక్షల మంది దీని మీద ఆధారపడి జీవిస్తున్నారు.

# మిషన్ సి 1000 మెలోడీ సాంగ్ రిలీజ్

ఎస్‌వి క్రియేషన్ పతాకంపై తేజేశ్వర్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన మిషన్ సి 1000 పాన్ ఇండియా 8 భాషలలో సినిమా మెలోడీ సాంగ్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్‌రాజు ఆవిష్కరించారు. తేజేశ్వర్, ప్రగ్యానయన్ హీరో హీరోయిన్లుగా నటించారు. శ్రీధర్‌ఆత్రేయ సంగీతం సమకూర్చారు, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ విన్ని, ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి త్వరలోనే విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అని దర్శకుడు తేజేశ్వర్ తెలిపారు. ఇతర పాత్రల్లో కబీర్ దుహన్ సింగ్, జయ ప్రకాష్, సుధ, అనిష్‌కురువిల్లా, కాలిచరణ్ మహారాజ్, సంజయ్ పాండే నటిస్తున్నారు. మసాదే లక్ష్మీనారాయణ, జేవిపి, విశ్వనాథ్ శ్రీనివాస్, ప్రసాద్‌సానా ఈ సినిమాకు పాటలు రాశారు. సింగర్ వైశాలిమహాదేవ్, సినిమాటోగ్రఫీ మహేందర్ ఏస్, కొరియోగ్రాఫి గణేష్ స్వామి, ఫైట్స్ స్టంట్ జాషువా, ఎడిటర్ మార్తాండ్, కె. వెంకటేష్ (అన్నపూర్ణస్టూడియో), విజువల్ ఎఫెక్ట్స్ అనంత ఇయ్యన్ని, 7.1 డాల్బీ అట్మోస్, రామానాయుడు స్టూడియోస్, డి1 సారథి స్టూడియోస్ ఈ సినిమాకు ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: డాక్టర్ ఈల సాగరం ప్రభాకర్, వి. రేవంత్, గండికోట శ్రీనివాస్, టి.మహీంద్రా, టి.శివ, ఎమ్.జగదీశ్వర్, ఆర్.సుశీల్, జెమధు.



# 'దచ్చన్న దారిలో త్యాగాల పాట్ల ఆవిష్కరణ

నేర్నాల క్రియేషన్స్ బ్యానర్‌లో తెలంగాణను సాధించుకుని పదేళ్లు కావొస్తున్న సందర్భంగా దచ్చన్న దారిలో త్యాగాల పాటల చిత్రీకరణ చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలిచ్చిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునేలా ఈ పాటను చిత్రీకరిం చారు. ఈ పాటకు కాన్సెప్ట్, రచన, గానం, దర్శకత్వం నేర్నాల కిషోర్ వహించారు. ఈపాటలో 200మందికి పైగా కళాకారులు నటించారు. ఈ పాట చిత్రీకరణ కరీంనగర్ జిల్లాలోని ప్రసిద్ధ కొత్తగట్టు, మొలంగూర్ గుట్టలపై చేశారు.తెలంగాణ స్వరాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల ఆశయాలను కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ పాట ప్రత్యేక పాత్రలో ప్రజా యుద్ధనౌక గద్దర్ వేషధారణలో ఏ.డీ.ఎం.ఎస్ శివాజీ ఆకట్టుకున్నారు. ఈ పాటను తెలంగాణ అమరుల కుటుంబాలకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పాటను ప్రతీ ఒక్కరూ అదరించాలని నేర్నాల కిషోర్ కోరారు. తెలంగాణ అమరుల కుటుంబాల చేతుల మీదుగా రిలీజ్ చేయించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, హైకోర్టు అడ్వకేట్ గోపాల్‌శర్మ, సినీ దర్శకులు ఎన్.శంకర్, హీరో సంజోష్, ప్రజా నాట్యమండలి విమలక్క, విమలగద్దర్ (వెన్నెల) పాల్గొన్నారు. ఈపాటకు కోరియోగ్రఫీ, డి.ఓ.పి శాంతిరాజ్‌చేశారు.



# సరిలేని దాసరి నారాయణరావు

తెలుగు, హిందీ, తమిళంలలో 140 ఫీచర్ ఫిల్మ్స్‌కు దర్శకత్వం వహించిన నారాయణరావు 1947మే 4వ తేదీ నాడు పాలకొల్లులో జన్మించారు. 2017 మే 30వ తేదీ నాడు హైదరాబాద్‌లో మరణించాడు. ఎన్.టి.రామారావు సీనియర్‌ను మినహాయిస్తే, మిగిలిన చలనచిత్ర దర్శకులు అందరి కన్నా ఎంతో మిన్నగా తెర మీద చూపించింది 'దర్శక రత్న' దాసరి నారాయణ రావుయే అంటాను. ఉదాహరణకు 'సర్దార్ పాపారాయుడు'లోని బుర్రకథ సన్నివేశంలో ప్రళయ భయంకర రూపం మాయమయ్యాక సింగపు నడకను పోలిన నడకతో కనిపించే ఎన్.టి.ఆర్‌ను గానీ, 'బొబ్బిలిపులి'లో మేజర్ చక్రధర్ చితిమీదకు చేరుకొన్న తన పెళ్లాం భౌతిక కాయానికి తల కొరివిని పెట్టేందుకు రుద్ర భూమిలో వెట్టివాడి వేషభూషలతో కొణకంచు చేత పట్టుకు వచ్చే ఎన్.టి.ఆర్‌ను గాని గుర్తుకు తెచ్చు కోండి. సగటు ప్రేక్షకుడికి ఒడలు పులకలెత్తే రీవి ఒలుకుతూ ఉంటుంది ఆ ప్రేములలో. చిన్న సినిమాలతో పెద్ద దర్శకుడు అయ్యారు దాసరి. 'బొబ్బిలిపులి' చలనచిత్రం అయితే హిందీ చిత్ర సీమలో 'శోలే' ఎలాగో తెలుగు చలనచిత్ర సీమలో అలాగ అని చెప్పాలి.



రి-రిలీజ్‌లో కూడాను 175రోజులుఆడింది మరి. దాసరి నారాయణరావు సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, మాటలుయే కాదు పాటలు కూడా రాశారు. అవి ఒకటిలేక అరాకాదు, కొన్ని పదుల పదాలు. సినిమా వాల్ పోస్టర్‌లలో దాసరి నారాయణరావు పేరు ఒక మేఘంలో రాసి ఉండేది. మేఘం అంత ఎత్తుకు ఎదిగినటువంటి మనిషన్న మాట మన దాసరి. వాల్ పోస్టర్ అంటే మరొక్క సంగతి గుర్తుకు వచ్చింది. అది దాసరి నారాయణ రావు పుట్టిన రోజున ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేస్తూ హైదరాబాద్‌లో వాల్‌పోస్టర్‌లు వెలిసేవి అనే విషయం. ఇది ఆయనకు ఒక్కరికి మాత్రమే దక్కింది. ఆంధ్రప్రదేశ్‌లో కాకుండా వేరే రాష్ట్రంలో దాసరి నారాయణ రావు పుట్టిఉండిఉంటే, మరిన్నికీర్తికిరీటాలు ఆయన శిరస్సును ఖాయంగా అలంకరించి ఉండేవేనని అనిపిస్తుంది. చింతామణి నాటకాన్ని శ్రీదేవితో సినిమాగా తీయాలి అని దాసరి నారాయణరావు అనుకున్నారు. 'ఉడుకునెత్తురు' అనే టైటిల్‌తో కూడా ఒక సినిమాను తీస్తాను అని ఆయన చెప్పారు. ఈ రెండూ కొలిక్కి రాలేదు. పంచమ వేదం అనే ఖ్యాతి గల శ్రీమన్మహాభారతాన్ని సినిమాగా తీయాలనుందన్న తన కోరిక కూడా తీరకుండానే తాను వెళ్లిపోయారు. దాసరి కనుమూసినప్పటికీ, అమరుడు, ఆయనమనతోనే ఉన్నారు. మనలో ఎంతోమందికి తాను స్ఫూర్తిని అందిస్తూనే ఉంటారు. -దిలీప్



జాహ్నవి కపూర్ న్యూ లుక్

# పదేళ్లలో మూడో బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, మే 20:** ప్రధాని మోడీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చే పదేళ్లలో భారత్ ప్రపంచవలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 2014 నుంచి 2024 మధ్య కాలంలో మోడీ దేశ ఆర్థికవ్యవస్థకు స్పష్టమైన మార్గాన్ని వేశారు. పాలసీ ద్రవ్యోల్బణం, బడ్జెట్ నష్టాలు, మౌలిక సదుపాయాల ఖర్చులు, పిఎస్‌యు బ్యాలెన్స్ షీట్లు, షేర్ మార్కెట్ పరిస్థితి మొదలగు వాటిని మేము మా పరిపాలన కాలంలో సరైన మార్గంలో ఉంచాము. మేము అధికారం చేపట్టక ముందు డీమ్యాట్ ఖాతాల సంఖ్య 2.20 కోట్లుగా ఉండగా, ఇప్పుడు అది 15కోట్లకు చేరుకుంది. భారత్‌ను తయారీ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం అనేక విధానాలను రూపొందించిందని షా అన్నారు. గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రికల్ వాహనాలు, ఇథనాల్ ఉత్పత్తి వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా మార్చడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. ఈ రంగాలు రాబోయే 25యేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తాయి. తద్వారా భారత దేశం అగ్రగామిగా నిలుస్తుంది. వాటి ప్రయోజనాలను 25 సంవత్సరాల పాటు పొందుతాము. సెమీకండక్టర్, రక్షణ ఉత్పత్తి, అంతరిక్ష సాంకేతికత, స్టార్టప్‌లకు గణనీయమైన ప్రోత్సహాలను అందించాం.

బిజెపి ప్రభుత్వం జిడిపికి హ్యూమన్ టచ్ ఇచ్చిందని హోంమంత్రి అన్నారు. 14 కోట్ల మరుగుదొడ్లు నిర్మిస్తే, 14 కోట్ల కుటుంబాలు గౌరవంగా జీవించాయి. 10 కోట్ల కుటుంబాలు వంట గ్యాస్ కనెక్షన్ పొందినప్పుడు, 50కోట్ల మంది ప్రజలు పొగ రహిత, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. మంచి నీటి సరఫరా ద్వారా ఫ్లోరైడ్ రహిత మంచినీటిని 14 కోట్ల కుటుంబాలు పొందుతున్నాయన్నారు. జిడిపి పెరిగితే ప్రజల ఆరోగ్యంకూడా మెరుగు పడుతుందని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వంలోనే ఐదు కిలోల ఉచిత బియ్యం రేషన్‌ప్రతి కుటుంబానికి అందుతున్నదన్నారు. ప్రతి కుటుంబం తమ హయాంలో విద్యుత్ కనెక్షన్ పొందగలిగిందని, నాలుగుకోట్ల పక్కాగృహాలు నిర్మించామని, మరో మూడు కోట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. భారత్‌ను ఉత్పత్తిరంగ హబ్‌గా తీర్చి దిద్దడంతోపాటు భారత్ మార్కెట్‌ను 60నుంచి 70 కోట్ల టర్నోవర్‌ను 130 కోట్లకు తీసుకెళ్ల గలిగామన్నారు. గతంలో ప్రజల్లో కొనుగోలుశక్తి మందగించిందని, వారి ప్రాథమిక అవసరాలు నెరవేర్చడంతోమోడీ ప్రభుత్వ హయాంలో వారిలో కొనుగోలుశక్తి పెరిగిందని అన్నారు. యుపిఎ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా ఉండగా, మాజీ ప్రధాని అటల్ జీ దానిని 11వ స్థానంలో ఉంచారు. మన్మోహన్ సింగ్ దానిని 11వ స్థానంలోనే ఉంచారు. ఇప్పుడు మోడీ 11నుంచి 5వస్థానానికి తీసుకెళ్లారు. మూడోసారి మోడీ ప్రభుత్వ హయాంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థ ఉన్న మూడోదేశంగా మారుతుందని అమిత్‌షా చెప్పారు.

# 'పోల్' పదనిసలు



హిమాచల్‌లోని మండీలో బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కంగనా రనౌత్

## క్షీణిస్తున్న పట్నాయక్ ఆరోగ్యంపై కమిటీ వేస్తాం!

### ఒడిశా ఎన్నికల ప్రచారంలో ప్రధానిమోడీ



**బారిపద,(ఒడిశా), మే 29:** ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆరోగ్యం ఆకస్మికంగా క్షీణించిన వైనంపై దర్యాప్తుచేయాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని బారిపదలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ 77 ఏళ్ల నవీన్‌పట్నాయక్ ఆరోగ్యం క్షీణించడం వెనుక ఏమైనా కుట్ర ఉందా? ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడుపుతున్న లాబీ ఇందుకు సమాధానం చెప్పాల్సి ఉందని ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెంటనే ఒక ప్రత్యేక కమిటీని వేసి ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆరోగ్యం క్షీణించడంపై విచారణజరిపిస్తామని సంచలన ప్రకటన చేసారు. ఇదే తీరులో హోంమంత్రి అమిత్‌షా, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మలు కూడా ఇదేవిధమైన ఆరోపణలు, విమర్శలు సంధించారు. తమిళనాడుకు చెందిన బిజెడి నేత వికెపాండ్యన్ ముఖ్యమంత్రికి కుడిభుజంగా చెపుతుంటారు. ఎన్నికల ప్రచారం ప్రసంగాల్లో తన బాస్ వణుకుతున్న చేతులను కవర్‌చేయడానికి ప్రయత్నించారని బిజెపినేతలు సైతం గుర్తించారు. ఒడిశాలో ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు పాండ్యన్‌కే ఉన్నాయని అమిత్‌షా ఇప్పటికే వ్యాఖ్యలుచేసారు.

అయితే ఒడిశాలో తమిళ్‌బాబుకు ఛాన్స్‌లు లేవని అమిత్‌షా ఎద్దేవాచేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలను పాండ్యన్‌కూడా కొట్టిపారేసారు. నవీన్‌బాబు తమిళ అధికారిని పాలకుడిగా తెస్తున్నారని, బిజెడిని గద్దెదించి ఒడియా మాట్లాడే ముఖ్యమంత్రిని ఎన్నుకోండి అంటూ ర్యాలీల్లో పిలుపునివ్వడం కూడా నవీన్ ఆరోగ్యం టార్గెట్‌గానే నడిచింది. బిజెపి అధికారంలోకి వస్తే ఈ గడ్డపై పుట్టిన భూమిపుత్రునికే పట్టం కడతామని అన్నారు. అయితే ఈ విమర్శలు, దాడులను పట్నాయక్ తీవ్రంగా తప్పికొట్టారు. అబద్దాలు ప్రచారంలో బిజెపి నేతలు ముందువరుసలో ఉన్నారన్నారు. అబద్దాలకు కూడా కొంత పరిమితి ఉంటుందని, ప్రస్తుతం తన ఆరోగ్యానికి వచ్చిన ప్రమాదం ఏమీ లేదన్నారు. మోడీ ప్రత్యేక టార్గెట్‌గా చేస్తున్న విమర్శల దాడులు ఈసారి రాష్ట్రంలోను, పార్లమెంటు స్థానాల్లోను బిజెపి మెజార్టీస్థానాలు గెలవాలన్న లక్ష్యంతోనే ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభపరంగా బిజెపి ముందున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ ఇండియా కూటమినుంచి గట్టిపోటీ ఉన్నప్పటికీ నెగ్గుకు రాగలమని భావిస్తోంది. 2019లో బిజెడి 21 స్థానాల్లో 12 లోక్‌సభ సీట్లు గెలిచింది. ఎనిమిది స్థానాలు బిజెపి గెలిచింది. కాషాయ పార్టీకి 16.9శాం ఓటుబ్యాంకు లభించింది. ఈసారి మరింతగా ఓటుబ్యాంకు వస్తుందని అంచనా. అంతేకాకుండా రాష్ట్రంలో ఇప్పటివరకూ బిజెపి ప్రభుత్వం ఏర్పడలేదు. ఈసారి ఖచ్చితంగా బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేయాలన్న లక్ష్యంతోనే మోడీ, అమిత్‌షా బిజెపి హైకమాండ్ అతిరథ మహారథులు రాష్ట్రంపై ఫోకస్‌పెంచారు. చివరి విడత ఎన్నికల్లో ఉన్న అన్ని స్థానాలు గెలుచుకునే లక్ష్యంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు.

## చివరి విడతలో పోటీపడుతున్న కోటీశ్వరులు

### అగ్రస్థానంలో కేంద్రమాజీ మంత్రి హార్‌సిమ్రత్‌కౌర్ బాదల్



**న్యూఢిల్లీ, మే 29:** సార్వత్రిక ఎన్నికల్లో చిట్టచివరిదశ ఎన్నికలకోసం అధికార విపక్ష నేతలు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. ఏడో విడత పోటీచేస్తున్న అభ్యర్థుల్లో బిలియనీర్లు కూడా ఉన్నారు. మొత్తం 57 పార్లమెంటు నియోజకవర్గాల్లో 904 మంది అభ్యర్థులుపోటీచేస్తున్నారు. ఎనిమిది రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో ఈ స్థానాలు ఏడో విడత పోలింగ్‌లోకి వచ్చాయి. శనివారం అంటే జూన్ ఒకటవ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు యధావిధిగా నాలుగోతేదీనే జరుగుతుంది. పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో మూడో వంతు అభ్యర్థులు కోటి రూపాయలకు పైగానే తమకు ఆస్తులున్నట్లు తెలిపారు. మొత్తం 904 మందిలో 299 మంది తమ ఆస్తులు కోటికిపైగా ఉన్నాయని ప్రకటించారు. 111 మంది అభ్యర్థులు తమ ఆస్తులు ఐదు కోట్లకుపైగా ఉన్నాయని, 84 మంది అభ్యర్థులు రెండుకోట్లనుంచి ఐదు కోట్లకుపైబడి ఉన్నాయని వెల్లడించారు. 257 మంది అభ్యర్థులు తమ ఆస్తులు పదినుంచి 50 లక్షలమధ్యలోనే ఉన్నాయని, 2289 మంది అభ్యర్థులు తమ ఆస్తులు పదిలక్షలలోపే ఉన్నట్లు తమతమ అఫిడవిట్లలో వెల్లడించారు. పంజాబ్‌నుంచి ఎక్కువ మంది ఉన్నారు. 328 మందిపోటీలో ఉంటే వారిలో 102 మంది కోటీశ్వరులే. ఉత్తరప్రదేశ్‌లోని 144 మంది అభ్యర్థుల్లో 55 మంది ఉన్నారు. బీహార్‌లో 134 మంది అభ్యర్థుల్లో 50 మంది కోటీశ్వరులుంటే పశ్చిమబెంగాల్‌లో 124 మందిలో 31 మంది కరోడ్‌పతిలున్నారు. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లో 37 మందిపోటీచేస్తే 23 మంది కోటీశ్వరులున్నట్లు తేలింది. ఛండీఘర్, జార్ఖండ్, ఒడిశాల్లో తొమ్మిది మందిచొప్పున రెండురాష్ట్రాల్లోను, 20 మంది అభ్యర్థులు ఒడిశాలోను కోటీశ్వరులున్నారు. బిజెపిలో ఎక్కువ మంది ఉన్నారు. 51 మంది పోటీ చేస్తే 44 మంది ఉన్నారు. కాంగ్రెస్‌లోకూడా 31మందిలో 30మంది అభ్యర్థులు కోటికిపైగా ఆస్తులున్నవారున్నారు. బహుజన్ సమాజ్‌పార్టీ 22 మంది ఉన్నారు. శిరోమణి అకాలిదళ్, ఆమ్ ఆద్మీపార్టీల్లో 13మందిచొప్పున కోటీశ్వరులుంటే స్వతంత్ర అభ్యర్థుల్లోకూడా మొత్తం 375 మందిలో 80మంది కోటీశ్వరులున్నారు. ఇక అభ్యర్థులపరంగాచూస్తే పంజాబ్‌నుంచి హర్‌సిమ్రత్‌కౌర్ బాదల్‌కు ఎక్కువ ఆస్తులున్నాయి. ఆమెకు 198 కోట్లవరకూ ఉన్నట్లుతెలిపారు. బిజెపికి చెందిన బైజయంత్ పాండా 148 కోట్లతో రెండోస్థానంలో ఉన్నారు. కేంద్రపారనుంచి పోటీచేస్తున్నారు. ఛండీఘర్‌నుంచి పోటీలో ఉన్న సంజయ్‌టాండన్ 111 కోట్లు, హిమాచల్‌లోని కాంగ్రెస్‌నుంచి పోటీచేస్తున్న విక్రమాదిత్యసింగ్ 100 కోట్లు ఆస్తులున్నట్లు తెలిపారు. ఇక బాలివుడ్‌నటి కంగనారనౌత్ 91 కోట్ల ఆస్తులున్నట్లు అఫిడవిట్ ఇచ్చారు. ఇక ఏడోదశలో అందరికంటే తక్కువ ఆస్తులున్నవారు ఒడిశాలోని జగత్‌సింగ్‌పూర్ ఎస్సీ అభ్యర్థి భానుమతిదాస్ తన ఆస్తులు కేవలం 1500 మాత్రమే ఉన్నట్లు తెలిపారు. జనసేవా డ్రైవర్‌పార్టీ లూథియాన అభ్యర్థి రాజీవ్‌కుమార్ మెహ్రా కూడా తన ఆస్తులు మొత్తంగాచూసినా 2500 రూపాయలు దాటిలేవన్నారు. జాదవ్‌పూర్ మలరామ్ మండల్, కోల్‌కత్తా ఉత్తరస్థానంలో ఉన్న స్వపన్‌దాస్, లూథియానానుంచి పోటీచేస్తున్న కనియలాల్‌లు 2500 నుంచి 3100 రూపాయలు మాత్రమే తమ ఆస్తులని వెల్లడించారు.



పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్‌లో ఎన్నికల బహిరంగసభలో ప్రధాని మోడీ

## పాక్‌లో లోయలో పడిన బస్సు

### 28 మంది మృతి!

**ఇస్లామాబాద్, మే 29:** పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకొంది. బస్సులోయలో పడిపోవడంతో 28 మంది ప్రాణాలు కోల్పోయారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడమే అందుకు కారణమని తెలుస్తోంది. బలూచిస్థాన్ రాజధాని క్వెట్టా సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మీడియా కథనాల ప్రకారం .. టర్బాన్ నుంచి క్వెట్టాకు బస్సు బయలుదేరింది. కనుమ మార్గంలో ప్రయాణిస్తుండగా అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 28 మంది అక్కడికక్కడే మృతి చెందగా .. 22 మందికి తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతంలో భీతావహ వాతావరణం నెలకొంది. డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగానే వాహనం అదుపు తప్పి ఆ లోయలో పడినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకున్న రెస్క్యూ బృందం సహాయక చర్యలు చేపట్టింది. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇటీవల బాల్టిస్థాన్‌లోనూ ఈ తరహా ఘటనే చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు బస్సులోయలో పడిపోవడంతో 20 మంది ప్రయాణికులు మృతి చెందారు.



## రాధికా సేన్‌కు ఐక్యరాజ్యసమితి అవార్డు

**న్యూయార్క్, మే 29:** డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ స్టెబిలైజేషన్ మిషన్‌లో పనిచేసిన భారతీయురాలైన మహిళా శాంతి పరిరక్షకురాలు మేజర్ రాధికా సేన్‌ను ఐక్యరాజ్యసమితి మిలిటరీ జెండర్ అడ్వొకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతో సత్కరించనుంది. మే 30న ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శాంతి పరిరక్షకుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమెకు ఈ అవార్డు అందించనున్నారు. 2019లో మొదటిసారిగా ఈ అవార్డును మేజర్ సుమన్ గవానీ అందుకోగా, రెండోసారి మేజర్ రాధికాసేన్ అందుకోనున్నారు. విధి నిర్వహణలో బలిదానం చేసిన శాంతి రక్షకులకు అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి శాంతి రక్షకుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 30న డ్యాగ్ హామర్ షోల్డ్ పతకాలను ప్రదానం చేయనున్నట్లు సమితి ప్రకటించింది.

## నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా

### ఢిల్లీ సర్కార్ నిర్ణయం!

**న్యూఢిల్లీ, మే 29:** నీటి కొరత వేధిస్తుండటంతో ఢిల్లీ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. నీటి వృధాను అరికట్టేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశ రాజధాని నగరంలో ఎండ తీవ్రత, పలుచోట్ల తాగునీటి కొరత వంటి పరిస్థితుల్ని అధిగమించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఎవరైనా నీటిని వృధా చేస్తే రూ.2000 జరిమానా విధించనున్నట్లు మంత్రి అతిశీ తెలిపారు. నీటి పైపులతో కార్లను కడగడం, వాటర్ ట్యాంకర్లు ఓవర్‌ఫ్లో కావడం, వాడుక నీటి నిర్మాణ, వాణిజ్యపరమైన అవసరాలకోసం వినియోగించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని అధికారుల్ని ఆదేశించారు. ఇందుకోసం ఢిల్లీ వ్యాప్తంగా 200 బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. మే 30 ఉదయం 8గం.ల నుంచి ఈ బృందాన్ని రంగంలోకి దించేలా చర్యలు చేపట్టాలని ఢిల్లీ జల్‌బోర్డు సిఇఒకు రాసిన లేఖలో అతిశీ పేర్కొన్నారు. నిర్మాణ స్థలాలు, వాణిజ్య సంస్థల్లో ఏవైనా అక్రమ నీటి కనెక్షన్లు ఉంటే తొలగించాలని అధికారుల్ని ఆదేశించారు.

## టిపిఒ, ఫైర్‌ఆఫీసర్లను అదుపులోకి తీసుకున్న సిట్

### రాజ్‌కోట్ గేమింగ్‌జోన్ ప్రమాదంపై దర్యాప్తు ముమ్మరం



**రాజ్‌కోట, మే 29:** రాజ్‌కోట్ గేమింగ్‌జోన్ ప్రమాదంలో పట్టణప్రణాళికాధికారి ఎండి సగాతియా, అగ్నిమాపక అధికారి బిజె థేబా ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణచేస్తున్నారు. రాజ్‌కోట్ క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు బుధవారం వీరిని అదుపులోకి తీసుకుని తమ కార్యాలయాలకు తరలించారు. టిఆర్‌పి గేమింగ్‌జోన్‌కు వినోదరంగ లైసెన్సు ఉందా, ఎన్‌ఒసి ఉందా అన్న ప్రశ్నలతోపాటు లేఔట్‌కు ఆమోదం ఉందా, ఫైర్‌క్లియరెన్సులు ఇచ్చారా, బిల్డింగ్ వినియోగానికి సంబంధించి లైసెన్సులు ఉన్నాయా అన్న అంశంపై ఎక్కువ ప్రశ్నలు వేసారు.

సంస్థకు సంబంధించి నలుగురు యజమానులున్నారు. యువరాజ్ సింగ్ సోలంకి, రాహుల్ రాథోడ్, ధావల్ థక్కర్; కిరిట్‌సింహ్ జడేజాలు యజమానులుగా ఉన్నారు. అరెస్టుచేసిన ఐదుగురిలో వీరుకూడా ఉన్నారు. ఐదో వ్యక్తి ప్రకాష్ హిరన్‌గా ఉన్నారు. మేనేజర్ నితిన్‌జైన్ కూడా పోలీస్ కస్టడీలోనే ఉన్నాడు. వీరందరిపైనా ఐపిసి 304, 308, 337, 338, 114 సెక్షన్లను నమోదుచేసారు. సిట్ చీఫ్‌కు సీనియర్ ఐఎఎస్,ఐపిఎస్ అధికా రులనైనా ప్రశ్నించే అధికారాలనిచ్చారు.

సిట్ ఛీఫ్ సుభాష్ త్రివేది మాట్లాడుతూ రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన అధికారులు, పోలీస్, విద్యుత్ అధికారులను సైతం విచారించే అధికారాలిచ్చారన్నారు. హోంశాఖ సహాయ మంత్రి సంఘవితమకు స్పష్టమైన ఆదేశాలిచ్చారని, సీనియర్ ప్రభుత్వ ఉద్యోగులనయినా సరే ప్రశ్నించాల్సి వేస్తే పిలవచ్చని స్వేచ్ఛ ఇచ్చారన్నారు. ఏడు ప్రభుత్వశాఖల్లోని ఉద్యోగులందరినీ కూడా విచారణకు పిలుస్తామని, వీరిలో ఇద్దరు పోలీసు అధికారులున్నారని తెలిపారు. ఈ ఇద్దరినీ ఇప్పటికే సస్పెండ్‌చేసినట్లు తెలిపారు. రాజ్‌కోట్ పోలీసులు ఈకేసును మళ్లీ వేరుగా విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. గుజరాత్ హైకోర్టు ఇప్పటికే రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌పై ఆగ్రహం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. రాజ్‌కోట్ మున్సిపల్‌కమిషనర్ ఆనంద్ పటేల్, పోలీస్ కమిషనర్ రాజుభార్గవలను ఇప్పటికే అక్కడినుంచి బదలీచేసారు.

## చైనాలో లంచం తీసుకున్న బ్యాంకు అధికారికి మరణశిక్ష!

**బీజింగ్, మే 29 :** లంచం తీసుకున్న కేసులో ఓ బ్యాంకు మాజీ అధికారికి మరణశిక్ష విధిస్తూ తూర్పు చైనాలోని ఓ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అవినీతికి పాల్పడే అధికారులపై చైనా ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలో భారీ స్థాయిలో లంచాలు తీసుకున్న కేసులో ఓ బ్యాంకు మాజీఅధికారి దోషిగాతేలాడు. అభియోగాలు రుజువు కావడంతో అతడికి మరణశిక్ష విధిస్తూ తూర్పు చైనాలోని ఓ న్యాయస్థానం తీర్పును వెలువరించింది. అదే బ్యాంకుకు చెందిన ఉన్నతాధికారికి మూడేళ్లక్రితం అదే కోర్టు మరణశిక్ష విధించడం గమనార్హం. చైనా మువారోంగ్ ఇంటర్నేషనల్ హోల్టింగ్ అనేది చైనా హువారోంగ్ అసెట్ మేనేజిమెంట్ ఆఫ్‌షోర్ కంపెనీ. ఇందులో బెయ్ తియాన్‌హుయ్ అనే వ్యక్తి గతంలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించారు. ఆ సమయంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక ప్రాజెక్టులకు అక్రమంగా అనుమతులు ఇచ్చారు. ఇందులో భారీ స్థాయిలో నగదు చేతులు మారాయని వెల్లడైంది. మొత్తంగా 1.1 బిలియన్ యువాన్ (రూ.1264 కోట్లు)లను లంచం రూపంలో ఆయన తీసుకున్నట్లు తేలింది. విచారించిన స్థానిక న్యాయస్థానం మరణశిక్షను విధిస్తూ తీర్పు వెలువరించింది. అయితే, దీనిపై అప్పీలుకు వెళ్తాడా? లేదా అనే విషయంపై స్పష్టత లేనప్పటికీ .. మరణశిక్ష నుంచి బయటపడటం కష్టమనే చెబుతున్నారు. దశాబ్ద క్రితం చైనా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్.. దేశంలో అవినీతి వ్యతిరేక చర్యలను ముమ్మరం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక మంది అవినీతి అధికారులు పట్టుబడ్డారు. ఇలాంటి వారికి మరణ శిక్ష విధించడం అత్యంత అరుదనే చెప్పవచ్చు. అయితే, సీహెచ్ఐ హెచ్‌లో అవినీతికి పాల్పడి మరణశిక్ష పొందిన రెండో వ్యక్తిగా బెయ్ నిలిచారు. జనవరి 2021 బెయ్ మాజీ బాస్ అయిన లాయ్ షయోమిన్ ఇదే కోర్టు మరణశిక్ష విధించింది. మరుసటి నెల అతడికి ఉరిశిక్ష అమలు చేశారు

## రతన్ టాటాకు హ్యాట్సాఫ్

### తాజ్‌మహల్ హోటల్లోకి వీధికుక్కలకూ అనుమతి!



**ముంబయి, మే 29:** తాజ్ మహల్ హోటల్ ఈ పేరు వింటే గుర్తుకొచ్చేది సంపదే. దేశంలోనే పేరున్న వ్యాపార దిగ్గజాలు, అంతర్జాతీయ సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, సంపన్నులు ముంబయిలో సేదదీరడానికి వచ్చే ప్రదేశం. అడుగడుగునా రాజరికం ఉట్టిపడుతుంటుంది. ఇందులో ఓ మానవీయ కోణం కూడా ఉంది. రతన్ టాటా మూగజీవాలపై చూపే ప్రేమకు ఈ హోటల్ ఓ నిదర్శనంగా నిలిచింది. ఈ విషయాన్ని ప్రముఖ హెచ్‌ఆర్ నిపుణురాలు రుబీఖాన్ తన లింక్డిన్ పోస్టులో వెల్లడించారు. తాను ఆ హోటల్‌కు వెళ్లినప్పుడు ఓ వీధి శునకం ప్రవేశద్వారం పక్కనే నిద్రపోవడాన్ని గమనించినట్లు రూబీ పేర్కొన్నారు. చాలా విలాసవంతమైన ఆ ప్రదేశంలో అది ఎందుకు ఉందా అనే సందేహం రావడంతో అక్కడే ఉన్న సిబ్బందిని దాని గురించి ప్రశ్నించినట్లు వెల్లడించారు. వారు చెప్పిన సమాధానం విని రతన్ టాటాపై గౌరవం మరింత పెరిగినట్లు పేర్కొన్నారు. ఆ శునకం పుట్టినప్పటి నుంచి అక్కడేపెరిగింది. హోటల్‌లో ఓ భాగమైపోయింది. అక్కడికి వచ్చే ఏ మూగజీవాన్నైనా జాగ్రత్తగా చూసుకోవాలని రతన్‌టాటా నుంచి విస్పష్టమైన ఆదేశాలున్నాయి అని సిబ్బంది వెల్లడించినట్లు రాసుకొచ్చారు.

నిత్యం విఐపిలు వచ్చే ప్రతిష్టాత్మక సంస్థ వద్ద ఆ శునకం ప్రశాంతంగా నిద్రపోవడం తన మనసును తాకిందని రూబీ పేర్కొన్నారు. చాలా మంది అతిథులు అసలు దానిని గమనించి ఉండరన్నారు. ఇంత గందరగోళం మధ్య కూడా ఆ ప్రదేశాన్ని అది సొంతదిగా భావించిందని ముచ్చటపడ్డారు. మనం తరచూ చెప్పే కలుపుగోలుతనం, సైకలాజికల్ సేఫ్టీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ వంటివి ఇక్కడ కార్యాచరణలో కనిపించాయన్నారు.

## పుణె కారు ప్రమాదం కేసు:

# జువైనల్ బోర్డు సభ్యులపై విచారణ

**ముంబయి, మే 29:** పుణె రోడ్డుప్రమాదం కేసులో జువైనల్ జస్టిస్ బోర్డు వ్యవహారశైలి వివాదాస్పదంగా మారడంతో రాష్ట్ర ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టింది. మహిళా, శిశు అభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ నేతృత్వంలో అయిదుగురు సభ్యుల కమిటీని నియమించింది. మద్యం తాగి రోడ్డు ప్రమాదానికి కారణమైన బాలుడికి అతి తేలిగ్గా బెయిల్ ఇవ్వడంపై విచారణ జరపనున్నారు. ఈ విషయంలో నిర్ణయం తీసుకున్న జువైనల్ బోర్డు అధిపతి డాక్టర్ ఎల్ఎన్ దన్వాడే పాత్రపై దర్యాప్తు చేయనున్నారు. ఈ ప్రమాదం కేసు జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుటకు రాగానే 300 పదాలతో వ్యాసరచన చేయమడనం, 15 గంటలు ట్రాఫిక్ పోలీసులకు సాయం తదితర నిబంధనలతో తక్షణమే బెయిల్ ఇచ్చేసింది. ఈ నిర్ణయంతో



దేశవ్యాప్తంగా విమర్శలు మొదలయ్యాయి. దీంతో తిరిగి నిందితుడిని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు, డాక్టర్లు నిందితుడికి సాయం చేసినట్లు తేలడంతో ఇప్పుడు జువైనల్ బోర్డుపై ప్రభుత్వం దృష్టి పడింది. దీంతో అయిదుగురు సభ్యుల కమిటీని నియమించింది. ఇది విచారణ జరిపి వచ్చే వారం మహిళా శిశు అభివృద్ధి శాఖకు నివేదికను సమర్పించనుంది. పోర్ష్ కారు ప్రమాదం జరిగిన సమయంలో బాలుడు మద్యం తాగి ఉన్నట్లు తాజాగా అతడి మిత్రులు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. వారిని దర్యాప్తు అధికారులు ఆరుగంటలపాటు విచారించారు. ప్రమాద సమయంలో నిందితుడు కారు డ్రైవ్ చేయనట్లు చూపించాలని అతడి కుటుంబ సభ్యులు తీవ్రంగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు వైద్యులు డబ్బుకు కక్కుర్తిపడి నిందితుడి రక్తనమూనాలను మార్చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. దీంతో వారిని అరెస్టు చేశారు. ఇద్దరు పోలీసు అధికారులు ఇప్పటికే సస్పెండ్ అయ్యారు.



## నార్వే చెస్ ఓపెన్ టోర్నీలో హంపీ శుభారంభం

**ఢిల్లీ:** నార్వే చెస్ మహిళల ఓపెన్ టోర్నీలో భారత్ చెస్ స్టార్, ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి కోనే హంపి శుభారంభం చేసింది. నార్వేలోని స్టావెంజర్‌లో జరిగిన ఈ టోర్నీలో స్వీడన్‌కు చెందిన పియా క్రామ్లింగ్‌తో జరిగి తొలి రౌండ్‌లో ప్రపంచ ఐదో ర్యాంకర్ హంపి అర్మగెడాన్ గేమ్‌లో గెలిచింది. ఈ టోర్నీ నిబంధనల ప్రకారం ముందుగా క్లాసికల్ ఫార్మాట్‌లో గేమ జరుగుతుంది. ఒక వేళ గేమ్ డ్రా అయితే ఫలితం తేలడానికి అర్మగెడాన్ గేమ్‌ను నిర్వహిస్తారు. అర్మగెడాన్ గేమల్‌లో తెల్ల పావులతో ఆ డే వారకిఇ 10 నిముషాలు, నల్ల పావులతో ఆడే వారికి 7 నిముషాలు కేటాయిస్తారు. అర్మగెడాన్ గేమ్‌లో తెల్ల పావులతో ఆడే ప్లేయర్ నెగ్గని పక్షంలో నల్ల పావులతో ఆడిన ప్లేయర్ గేమ్‌ను డ్రా చేసుకుంటే దానిని విజయంగా పరిగణిస్తారు.
హంపి, పియా క్రామ్లింగ్ క్లాసికల్ గేమ్ 37 ఎత్తుల్లో డ్రా కాగా, ఫలితం తేలడానికి అర్మగెడాన్ గేమ్ నిర్వహించారు. ఇందులో నల్ల పావులతో ఆడిన హంపి 51 ఎత్తుల్లో గేమ్‌ను గ్రా చేసుకోవడంతో ఆమెను విజేతగా ప్రకటించారు. భారత్‌కే చెందిన వైశాలి తొలి రౌండ్ క్లాసికల్ గేమ్‌లో 43 ఎత్తుల్లో చైనాకు చెందిన వెన్‌జున్ జు చేతిలో ఓడిపోయింది. ఇదే టోర్నీ పురుషుల విభాగంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద అర్మగెడాన్ గేమ్‌లో తెల్ల పావులతో ఆడుతూ 38 ఎత్తుల్లో ఫ్రాన్స్‌కు చెందిన ఫిరూజాపై గెలిచాడు. వీరిద్దరి మధ్య క్లాసికల్ గేమ్ 44 ఎత్తుల్లో డ్రా అయింది.

# టీమిండియాకు బిగ్ షాక్

## కోహ్లీకి స్వల్ప గాయం!

### టి 20 వరల్డ్ కప్ బంగ్లాతో వార్మప్‌కు డుమ్మా?



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ కోసం టీమిండియా తొలి బ్యాచ్ అమెరికాలో ఇప్పటికే ల్యాండ్ అయింది. తొలి బ్యాచ్‌లో రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, జస్ప్రిత్ బుమ్రా, రిషబ్ పంత్, సూర్యకుమార్ యాదవ్ తదితర ఆటగాళ్లు న్యూయార్క్‌లో అడుగు పెట్టారు. రెండో బ్యాచ్‌లో కూడా విరాట్ కోహ్లీ వెళ్లక పోవడం అభిమానులను కలవరానికి గురి చేస్తోంది. ఈ రెండు బ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లీ మాత్రం అమెరికాకు వెళ్లకపోవడంపై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. దీంతో బంగ్లాదేశ్‌తో జరిగే వార్మప్ మ్యాచ్‌లో కోహ్లీ అందుబాటులో ఉండకపోవచ్చని తెలుస్తోంది. 2024 టీ 20 ప్రపంచ కప్‌కు ముందు జూన్ 1న టీమిండియా ఏకైక వార్మప్ మ్యాచ్ ఆడనుంది. అయితే అతడు ఈ నెల 30న న్యూయార్క్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. అందుకే వార్మప్ మ్యాచ్‌లో కోహ్లీ ఆడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. కానీ జూన్ 5వ తేదీన ఐర్లాండ్‌తో జరుగుతున్న వరల్డ్ కప్ మ్యాచ్‌లో పాల్గొనున్నాడు. వాస్తవానికి కోహ్లీ తొలి బ్యాచ్‌లో అమెరికాకు వెళ్లాల్సి ఉంది. అయితే కాస్త ఆలస్యంగా జట్టులోకి వస్తున్నట్లు సమాచారం. ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 2024 ఎలిమినేటర్ మ్యాచ్ నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు నిష్క్రమించిన తర్వాత కోహ్లీ చిన్న గాయంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే తన విరామ సమయాన్ని పొడిగించాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డును అతడు కోరాడు. క్రికెట్ బోర్డు కూడా అందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. వీలైనంత త్వరగా కోహ్లీ టీమిండియాలో కలవనున్నాడు. ఇందులో భాగంగానే అతి వీసా అపాయింట్‌మెంట్ తేదీని కూడా పొడిగించారని బోర్డు తెలిపింది. ఈ నెల 30వ తేదీ తర్వాత అతడు న్యూయార్క్ బయలుదేరే అవకాశాలు ఉన్నాయి. ఈ లెక్కన బంగ్లాదేశ్‌తో జరిగే వార్మప్ మ్యాచ్‌లో కోహ్లీ అందుబాటులో ఉండకపోవచ్చని తెలుస్తోంది. అయితే జూన్ 5న ఐర్లాండ్‌తో జరుగుతున్న టీ 20 వరల్డ్ కప్‌కు సంబంధించి భారత్ తన తొలి మ్యాచ్ ఐర్లాండ్‌తో ఆడనుంది. దీంతో ఈ మ్యాచ్‌లో కోహ్లీ పాల్గొంటాడని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అధికారవర్గాలు చెబుతున్నాయి.

# వరల్డ్ కప్ వార్మప్ మ్యాచ్‌లో లంక ఔట్

## నెదర్లాండ్స్ చేతిలో పరాభవం

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌కు ముందు శ్రీలంక క్రికెట్ జట్టుకు భారీ షాక్ తగిలింది. ఈ వర్డ్ కప్-2024 వార్మప్ మ్యాచ్‌లో పసికూన నెదర్లాండ్స్ చేతిలో చిత్తుగా ఓటమి పాలైంది. ఫ్లోరిడాలో జరిగిన ఈ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 20 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ మైఖేల్ లెవిట్ 28 బంతుల్లో 55 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. లెవిట్‌తో పాటు, తేజ నిడమనూరు 27 పరుగులు, కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ 12 బంతుల్లో 27 పరుగులతో నాట్‌గా నిలిచి సత్తా చాటారు. శ్రీలంక బౌలర్లలో దిల్షన్ మధుషంక (4-0-39-2)తో రాణించగా, నువాన్ తుషార, దునిత్ వెల్లలగే, ఏంజెలో మాథ్యూస్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 182 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన లంక ఆదిలోనే తడబడింది. ఆ జట్టు పవర్ ప్లేలో 4 వికెట్లు కోల్పోయి కేవలం 30 పరుగులు మాత్రమే చేసింది. ఆ తర్వాత కూడా లంక బ్యాటర్లు లయను అందుకోలేకపోయారు. ఏ దశలో గెలుపు దిశగా సాగలేకపోయారు. 18.5 ఓవర్లలో 161 పరుగుల వద్ద లంక ఇన్నింగ్స్ ముగించింది. ఫలితంగా నెదర్లాండ్స్ సంచన విజయం నమోదు చేసింది. లంక ఇన్నింగ్స్ చివర్లో కెప్టెన్ హసరంగ బ్యాట్ ఝుళిపించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. హసరంగ 15 బంతుల్లో 43 పరుగులు, 5 వరుస సిక్సులు సాధించాడు. లంక ఇన్నింగ్స్‌లో హసరంగతో పాటు, ధనుంజయ డిసిల్వ 31 పరుగులు, ధసున్ షనక 35 తో నాటౌట్‌గా ఓ మోస్తరు స్కోర్లు చేశారు. ఆర్యన్ దత్ 3 వికెట్లు తీసి లంకను దెబ్బకొట్టగా,



కైల్ క్లెయిన్ 2, లోగాన్ వాన్ బీక్ ఓ వికెట్ పడగొట్టారు. కాగా నెదర్లాండ్స్ తమ రెండో వార్మప్ మ్యాచ్‌ను ఈ నెల 31న ఆడనుంది. ఫ్లోరిడాలో జరిగే ఈ మ్యాచ్‌లో లంకేయులు ఐర్లాండ్‌తో తలపడనున్నారు. ప్రంచ కప్‌లో శ్రీలంక, నెదర్లాండ్స్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ రెండు జట్లు గ్రూప్ డిలో పోటీపడతాయి.




## ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నీస్‌లో సబలెంకా బోణీ

**ఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్, ప్రపంచ రెండో ర్యాంకర్ సబలెంకా గెలుపు బోణీ కొట్టింది. పారిస్‌లో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో రెండో సీడ్ బెలారస్‌కు చెందిన సబలెంకా 6-1, 6-2తో రష్యాకు చెందిన ఇరీకా ఆంద్రీవాపై అలవోకగా విజయం సాధించింది. 68 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సబలెంకా ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసింది. 27 విన్నర్స్ కొట్టిన సబలెంకా నెట్ వద్ద 11 పాయింట్లు సాధించింది. ఏడోసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడుతున్న ఈ బెలారస్ స్టార్ గత ఏడాది తొలిసారి సెమీఫైనల్‌కు చేరింది. మరోవైపు ప్రపంచ ఏడో ర్యాంకర్, ఆరో సీడ్ గ్రీస్‌కు చెందిన మరియా సాకరి వరుసగా రెండో ఏడాది ఈ టోర్నీలో తొలి రౌండ్ అడ్డంకిని దాటలేకపోయింది. సాకరి 6-3, 4-6, 3-6తో ఫ్రాన్స్‌కు చెందిన వర్వారా గ్రెచెవా చేతిలో ఓడిపోయింది.



## పాకిస్థాన్, ఇంగ్లండ్ టి 20 మ్యాచ్ రద్దు

**ఢిల్లీ:** వర్షం కారణంగా పాకిస్థాన్, ఇంగ్లండ్ మధ్య జరగాల్సిన టీ 20 మ్యాచ్ పూర్తిగా రద్దయింది. కార్డిఫ్ వేదికగా జరగాల్సిన ఈ మ్యాచ్ ఎడతెరిపి లేని వర్షం కారణంగా టాస్ కూడా సాధ్యపడ లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైరులన ప్రకటించారు. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగానే పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. నాలుగో టీ 20 ఓవల్ వేదికగా ఈ నెల 30న జరగనుంది. ఈ సిరీస్‌లో జరిగిన రెండో టీ 20 ఏకైక మ్యాచ్ లో ఇంగ్లండ్ 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జోస్ బట్లర్ 84 పరుగులతో రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. షాహీన్ ఆఫ్రిఇ 3, ఇమాద్ వసీం, హరీస్ రౌఫ్ తలో వికెట్ పడగొట్టారు. 184 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాక్ ఇంగ్లండ్ బౌలర్లు మూకుమ్మడిగా రాణించడంతో 19.2 ఓర్లలో 160 పరుగలకు చాప చుట్టేసింది. రీస్ టాప్లే 3 పరుగులు, మోయిన్ అలీ, జోఫ్రా అర్చర్ చెరో 2 వికెట్లు, క్రిస్, జోర్డన్, అదిల్ రషీద్, లివింగ్ స్టోన్ తలో వికెట్ పగొట్టారు. ఈ సిరీస్ ముగిసిన వెంటనే పాకిస్థాన్, ఇంగ్లండ్ జట్లు టీ 20 వరల్డ్ కప్-2024 ఆడేందుకు బయల్దేరతాయి. ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్ తమ తొలి మ్యాచ్‌ను జూన్ 4న స్కాట్లాండ్‌తోను, పాకిస్థాన్ తమ తొలి మ్యాచ్‌ను అనే నెల 6న యూఎస్‌తో ఆడనున్నాయి.

# వాణిజ్యం


# రష్యా కంపెనీతో రిలయన్స్ ఒప్పందం..

**ముంబై, మే 29:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆయిల్ రిఫైనింగ్ కాంప్లెక్స్ ఆపరేటర్‌గా ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రష్యాకు చెందిన రోస్‌నెఫ్ట్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. నెలకు కనీసం 3 మిలియన్ బ్యారెళ్ల చమురును రష్యా కరెన్సీ రుబెళ్లలో కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ డీల్ ఒక యేడాది పాటు కొనసాగుతుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. రోస్‌నెఫ్ట్‌తో కుదిరిన ఈ డీల్ వల్ల రిలయన్స్ రాయితీ ధరలకే చమురు పొందనుంది.
చమురు ఉత్పత్తిదారుల ఒపెక్ ప్లస్ కూటమి జూన్ తర్వాత స్వచ్ఛందంగా క్రూడాయిల్ సరఫరాలో కోతలు విధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెట్రోలియం ఎగుమతి చేసే దేశాల సంస్థ (ఒపెక్), రష్యాతో సహా మిత్రదేశాలతో కూడిన ఒపెక్ ప్లస్ కూటమి జూన్ 2న జరిగే ఆన్‌లైన్ సమావేశంలో చమురు కోతలపై చర్చించనుంది. ఈ నేపథ్యంలో రిలయన్స్ ఈ డీల్ కుదుర్చుకోవడం పట్ల మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య అనిశ్చితులు తీవ్రరూపం దాల్చిన సమయంలో వెస్ట్రన్ దేశాలు, అమెరికా రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధించింది. దాంతో రష్యా తక్కువ ధరకే భారత్ వంటి దేశాలకు చమురు అమ్మడం ప్రారంభించింది. అందులో భాగంగానే రిలయన్స్ వంటి భారత ప్రైవేట్ చమురు కంపెనీలు ఆ దేశం నుంచి క్రూడాయిల్ కొనుగోలు చేస్తున్నాయి. ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారుగా ఉంది.



## నష్టాలను వీడని స్టాక్ సూచీలు..


**ముంబై, మే 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగడం వంటి కారణాలతో సూచీలు వరుసగా నాలుగో రోజూ నష్టపోయాయి. హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలను ఒత్తిడికి గురిచేశాయి. సెన్సెక్స్ ఉదయం 74,828.94 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 74,454.55-74,986.22 పాయింట్ల మధ్య చలించిన సూచీ, చివరికి 667.55 పాయింట్లునష్టపోయి 74,502.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 184.20 పాయింట్ల నష్టంతో 22,703.95 పాయింట్ల వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే



ఇండియా, సన్‌ఫార్మా, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 84.94 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 2,368 వద్ద కొనసాగింది.


## పాక్ జిడిపి కంటే ఎల్ఐసి టర్నోవర్ ఎక్కువే!

**న్యూఢిల్లీ, మే 29:** బీమా అనగానే గుర్తొచ్చేది ప్రభుత్వ రంగానికి చెందిన ఎల్ఐసినే. జీవిత బీమా రంగంలో తనదైన ముద్ర వేసుకుని అతిపెద్ద బీమా సంస్థగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. అలాంటి ఈ కంపెనీ తాజాగా ఓ మైలు రాయిని అందుకుంది. సంస్థ పరిధిలోని ఆస్తుల విలువ ఊ.50 లక్షల కోట్లు దాటింది. ఈ మొత్తం పొరుగున ఉన్న పాకిస్థాన్ జిడిపి కంటే ఇది రెండు రెట్లు అధికం. మార్చితో ముగిసిన త్రైమాసికానికి వెల్లడించిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. గతేడాది సంస్థ ఎయుఎం రూ.43,97,205 కోట్లుగా ఉండగా, యేడాదిలో ఈ మొత్తం 16.48 శాతం పెరిగి రూ.51,21,8867 కోట్లకు చేరింది. డాలర్లలో చెప్పాలంటే 616 బిలియన్ డాలర్లు. అదే సమయంలో పాక్ జిడిపి విలువ కేవలం 338.24 బిలియన్ డాలర్లు మాత్రమే. అంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కంటే మన ఎల్ఐసి నిర్వహణలోని ఆస్తుల విలువే దాదాపు రెండింతలు ఉందన్నమాట. దేశంలో రాజకీయ అనిశ్చిత పరిస్థితుల కారణంగా పాక్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుదేలైంది. ఓ వైపు ప్రపంచ ఆర్థికంలో భారత్ తన సత్తా చాటుతుంటే, పాక్ మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి రోజులు నెట్టుకొస్తోంది. రుణాల తిరిగిత చెల్లించే విషయంలో ఆ దేశ పరిస్థితి అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ తాజాగా ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశ అవసరాలు తీరాలంటే రాబోయే ఐదేళ్లకు సుమారు 123 బిలియన్ డాలర్లు కావాలని ఐఎంఎఫ్ అంచనా కట్టింది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి రూ.40,676 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ప్రీమియం వసూళ్ల ద్వారా వచ్చే ఆదాయం రూ.4,75,070 కోట్లుగా ఉంది. గడచిన యేడాదిలో పాలసీ హోల్డర్లందరికీ 52,955.87 కోట్ల బోనస్ ఇచ్చింది. జీవిత బీమారంగంలో 59 శాతం వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఎల్ఐసి. అటు ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టాలని చూస్తోంది. దేశీయ స్టాక్ మార్కెట్లో మార్కెట్ విలువ పరంగా ఏడో అతిపెద్ద స్టాక్‌గా ఉంది. దీని విలువ రూ.6.64లక్షల కోట్లుగా ఉంది. బుధవారం ఎల్ఐసి షేరు స్వల్ప నష్టంతో 1006 వద్ద ట్రేడయింది.




## ఓపెన్‌ఏఐ సిఇఒ సంపద సగానికిపైగా దాతృత్వానికే..

**వాషింగ్టన్, మే 29:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఓపెన్‌ఏఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ గొప్ప మనసును చాటుకున్నారు. తాజాగా బిలియనీర్ల ర్యాంకు జాబితాలో చేరిన ఆయన, తన సంపదలో పెద్ద మొత్తాన్ని సమాజానికి తిరిగి ఇస్తానని ప్రకటించారు. తన భాగస్వామి ఆలివర్ మల్హెరిన్‌ను కలిగి 'ది గివింగ్ ప్లెడ్జ్' దాతృత్వ కార్యక్రమంపై సంతకం చేశారు. 'నవీన సమాజ నిర్మాణానికి ఎంతో మంది కృషి చేశారు. ఈ ప్రపంచాన్ని మెరుగుపరచడానికి వారు చేసిన కృషి మేధస్సు, దాతృత్వం, అంకితభావం లేకుంటే మేం ఈ స్థాయిలో ఉండేవాళ్లం కాదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని ఆల్ట్‌మన్ తెలిపారు. తమ ప్రయాణంలో తోడుగా నిలిచిన ప్రతీ వ్యక్తికి ఆల్ట్‌మాన్, ముల్హెరిన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే, సమాజ పురోగతికి అవసరమయ్యే సాంకేతికతకు మద్దతిస్తూ తమ దాతృత్వాన్ని కొనసాగించడంపై దృష్టి కేంద్రీకరిస్తామని ఈ జంట తెలిపింది. ఓపెన్ ఏఐకు నాయకత్వం వహిస్తున్నప్పటికీ, కంపెనీలో తనకు ఎలాంటి వాటా లేదని ఆల్ట్‌మన్ బహిరంగంగానే ప్రకటించారు.




## పేటిఎంలో అదానీ వాటాల కొనుగోలు..షేర్ల ర్యాలీ

**ముంబై, మే 29:** ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న ఫిన్‌టెక్ కంపెనీ పేటిఎం షేరు విలువ బుధవారం అనూహ్యంగా పుంజుకుంది. ఆరంభంలోనే ఐదు శాతం పెరిగి రూ.359.45 దగ్గర అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. పేటిఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్‌లో దేశీయ బడా వ్యాపార సంస్థ అదానీ గ్రూప్ వాటాలు కొనుగోలు చేయనుందన్న సమాచారమే స్టాక్ ర్యాలీకి కారణం. పేటిఎం సిఇఒ విజయ్ శేఖర్ శర్మ శుక్రవారం అహ్మదాబాద్‌లోని గౌతమ్ అదానీని ఆయన కార్యాలయంలో కలిసినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. ఒప్పందానికి సంబంధించిన తుది నిబంధనలను ఖరారు చేసే క్రమంలో వీరిద్దరూ సమావేశమైనట్లు తెలిపింది. విజయ్ శేఖర్ మాత్రం ఆయన వాటాలను వదులుకోబోరని తెలిసింది. అయితే వార్తలను రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేటిఎం సహా అదానీ గ్రూప్ కూడా కొట్టిపారేసింది. ఈ వార్తలు నిజమే అయితే, నౌకాశ్రయాల నుంచి విమానాశ్రయాల వరకు వివిధ రంగాల్లోకి విస్తరించిన అదానీ గ్రూప్ ఫిన్‌టెక్ రంగంలోకీ ప్రవేశించినట్లవుతుంది. గూగుల్ పే, ఫోన్ పే, జియో ఫైనాన్షియల్ వంటి సంస్థలతో పోటీ పడుతుంది. వన్97 కమ్యూనికేషన్స్‌లో విజయ్ శేఖర్‌కు 19శాతం వాటాలున్నాయి. దీంట్లో ఆయన నేరుగా 9శాతం, రెసిలియెంట్ అసెట్ మేనేజ్‌మెంట్ ద్వారా 10శాతం పెట్టుబడులు పెట్టారు. ప్రైవేట్ ఈక్విటీ సంస్థ సైఫ్ పార్ట్‌నర్స్‌కు 15శాతం, 'జాన్ మా'కు చెందిన యాంట్‌ఫిన్ నెదర్లాండ్స్‌కు 10శాతం, కంపెనీ డైరెక్టర్లకు 9శాతం వాటాలున్నాయి.




## స్కామ్ కాల్స్‌కు 10 అంకెల పరిష్కారం

**న్యూఢిల్లీ, మే 29:** స్కామ్ కాల్స్ పెరుగుతున్న నేపథ్యంలో భారత టెలికం విభాగం (డాట్) కొత్త పరిష్కారంతో ముందుకొచ్చింది. నకిలీ కాల్స్‌ను గుర్తించేలా కొత్త వ్యవస్థను రూపొందించింది. 160తో ప్రారంభమయ్యే 10 అంకెల నంబర్ సిరీస్‌ను తీసుకొచ్చింది. ఇకపై ప్రభుత్వ, నియంత్రణ, ఆర్థిక సంస్థల నుంచి వచ్చే కాల్స్‌కు ముందు ఈ నంబర్ ఉండనుంది. పది అంకెల నంబర్ 160 ప్రిఫిక్స్‌తో పాటు 1600ఎబిసి ఎక్స్‌ఎక్స్‌ఎక్స్ ఫార్మాట్‌లో ఉంటుంది. ప్రభుత్వ ఆర్థిక సంస్థలతో పాటు టెలికం నియంత్రణా సంస్థల నుంచి వచ్చే కాల్స్‌కు ఇది వర్తిస్తుంది. ఈ ఫార్మాట్‌లో 'ఎబి) స్థానంలో టెలికం సర్కిల్ కోడ్ ఉదాహరణకు ఢిల్లీ అయితే 11, ముంబైకి 22 ఉంటుంది. 'సి' స్థానంలోని అంకె టెలికం ఆపరేటర్ కోడ్‌ను సూచిస్తుంది. ఎక్స్‌ఎక్స్‌ఎక్స్ ప్లేస్‌లో 000-999మధ్య నంబర్లు ఉంటాయి. ఆర్‌బిఐ, సెబి, పిఎఫ్‌ఆర్‌డిఎ, ఐఆర్‌డిఎ వంటి నియంత్రణా సంస్థల పరిధిలో ఉండే కంపెనీల నుంచి 1601ఎబిఎక్స్ ఎక్స్‌ఎక్స్ ఫార్మాట్‌తో గల పది అంకెల సంఖ్య నుంచి ఫోన్ కాల్స్ వస్తాయి. ఈ కొత్త విధానం వల్ల యూజర్లకు కాల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయో ముందే పసిగట్టే అవకాశం ఉంటుంది. 160 సిరీస్‌తో కూడిన నంబర్లను జారీ చేసే ముందు 'టెలికం సర్వీస్ ప్రొవైడర్లు' ఆయా సంస్థలను క్షుణ్ణంగా పరిశీలన చేసి ధ్రువీకరించుకోవాలని డివొటి సూచించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.